ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. 3757 ★★★ Telephone : 1343.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

12 000

చందారేట్లు

	ఏజంటు ద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ప్రెసెస్ బ్లాకులు
ఆఫ్‌టోన్ లైన్ బ్లాకులు సకాలంలో చేసిఇవ్వగలము
వివరాలకు వ్రాయండి : ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 2 : : సంచిక 184 | విజయవాడ, జనవరి 6, 1962 శనివారం | 6 పేజీలు · 7 నయా పైసలు

'దేశంలో సంఘ విద్రోహ శక్తులను సమూలంగా పెరికివేయాలి'

భారత జాతీయ కాంగ్రెసు 67 వ మహాసభ అధ్యక్ష పీఠంనుంచి ప్రసంగిస్తూ శ్రీ నీలం సంజీవరెడ్డి ఉద్ఘాటన

గోవాపై చర్య మన సరిహద్దుల రక్షణపట్ల కృతనిశ్చయాన్ని నిరూపిస్తున్నదని వివరణ

స్వతంత్రపార్టీ బూజుపట్టిన పాత విధానాలను పట్టుకొని వ్రేలాడుతున్నదని నిశిత విమర్శ

పట్టణ ఆదాయాలకు గరిష్ఠ పరిమితి నిర్ణయించాలని ప్రతిపాదన

రైతుల సంక్షేమానికి పంటల భీమాపథకం ప్రవేశపెట్టవలెనని కూడా సూచన



శ్రీ కృష్ణపురి, జనవరి 5—

దేశంలో ఇటీవల సంభవించిన మత, భాషా వివాదాలకు కారణభూతమైన సంఘ విద్రోహ, జాతి ప్రతికూల శక్తులను సమూలంగా నాశనం చేయాలని శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ఇక్కడ భారత జాతీయ కాంగ్రెసు 67 వ మహాసభ అధ్యక్ష పీఠంనుంచి గంభీరోపన్యాసంచేస్తూ ఉద్ఘాటించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు సరిహద్దు రక్షణ సమస్యను గురించి ప్రస్తావిస్తూ, గోవాలో సమయోచితంగా శక్తిమంతమైన చర్యను తీసికొనడంవల్ల మన సరిహద్దుల రక్షణావసరంపట్ల మన ప్రధాని అత్యంత జాకరూకులై వున్నారన్న విషయం విస్పష్టంగా ప్రపంచానికి విరూపితమైందని, మనదేశపు ఇతర సరిహద్దులపై జరిగిన దురాక్రమణకు స్వస్తిచెప్పడంలో కూడా అదే వృథవైఖరిని, కృతనిశ్చయాన్ని ప్రభుత్వ నాయకులు ప్రదర్శిస్తారని మనము సంపూర్ణంగా విశ్వసించవచ్చునని పేర్కొన్నారు.

రానున్న జనరల్ ఎన్నికల గురించి పేర్కొంటూ, స్వతంత్ర పార్టీ బూజుపట్టిన పాత విధానాలను ఆచరించ గోరుతున్నదని శ్రీ సంజీవ రెడ్డి నిశితంగా విమర్శించారు. ఆ పార్టీవారు ప్రణాళిక బద్ధమైన పురోగతికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న స్వేచ్ఛా వాణిజ్యం, స్వేచ్ఛాసద్ధతిపై పరిశ్రమల అభివృద్ధి సాధన విధానాలను ఆమోదిస్తే దేశం సర్వనాశన మౌతుందని ఆయన హెచ్చరించారు.

తన పార్టీ సభ్యులకు శ్రీ రెడ్డి హెచ్చరిక చేస్తూ, మతవాద పక్షంనుంచో, అభివృద్ధి నిరోధక పక్షంనుంచో కాంగ్రెసు తీవ్రమైన సవాలును ఎదుర్కొనబోదని, ఏదైనా చిక్కును ఎదుర్కొనవలసి వస్తే, అది కాంగ్రెసు వాదుల పరస్పర విభేదాలవల్లనే కలుగగలదని ఉద్బోధించారు.

మత, భాషా విభేదాలను విశాల దృక్పథంతో పరిష్కరించుకోవాలని, దాదాపు సలభైయేళ్ళ క్రితమే భాషాప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటు చేయాలని కాంగ్రెసు కోరిందని, కాని, ఆ భాషాప్రయుక్త రాష్ట్రాలు జాతీయ శ్రేయస్సుకు ప్రోదిచేయకుండా ప్రజలలో విద్వేషాలను, దురభిమానాలను రెచ్చగొట్టి, జాతీయ ప్రతికూల శక్తులు ప్రవ్యాపింపజేసేందుకు దోహదమిస్తే, వాటిని అరికట్టాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి అభిప్రాయపడ్డారు.

పెక్కు రాష్ట్రాలలో భూసంస్కరణలను ప్రవేశపెట్టడంతో పట్టణ ఆదాయాలకు గరిష్ఠ పరిమితి నిర్ణయ సమస్య ఉత్పన్నమైందనీ, దానికి పరిష్కార మార్గాన్ని అన్వేషించడం అవసరమనీ, కొద్దిమంది చేతులలో సంపద కేంద్రీకృతం కాకుండ చూడ్డానికి ఈ చర్య వాంఛనీయమని శ్రీ రెడ్డి స్పష్టంచేశారు.

జాతీయ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ ప్రాధాన్యాన్ని విపులీకరిస్తూ, రైతుకు పంట చేతికి రాగలదన్న అభయమివ్వడానికి పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని కూడా ఆయన సూచించారు.

ప్రసంగం పూర్తిపాఠం

"మిత్రులారా, సోదరులారా!

"మీకు నేను ప్రసంగం చేయడం ఇది మూడవసారియం. భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షునిగా నేను ఈ మహా సంస్థకు సారథ్యం వహించిన రెండేళ్ళు ఇండియా చరిత్రలోనే కాక ప్రపంచ చరిత్రలోనే అత్యంత ప్రధానమైనవి అంతర్జాతీయ రంగంలో గొప్ప మార్పులు వేగంగా వస్తున్నాయి. ప్రపంచంలో బలవత్తరమైన అవసానదశ ప్రారంభం కావడం మనము ఇటీవలనే పరికించాము. ఈ రెండేళ్ళలో నేను అమిత కార్యోత్సాహంతో పవిత్ర ఆదర్శాల కోసం పాటుపడే అవకాశం నాకు కలిగింది అంతే కాదు. ఈ రెండేళ్ళలో నే నెంతో విజ్ఞానాన్ని, అనుభవాన్ని గడించ గలిగాను. కాపున పదవీ విరమణ చేస్తున్న అధ్యక్షునిగా నేను ఎంతో ఆవేదనతో ఈ తుది ప్రసంగం చేస్తున్నాను. నా కార్యభారాన్ని వహించడంలో నన్ను ప్రోత్సహించి, నా పవిత్ర ధర్మాలను నిర్వర్తించడంలో నాకు హృదయపూర్వక సహకార మిచ్చిన నా సోదరులకు, సహచరులకు, సహకార్యకర్తలకు ఇవే నా హృదయపూర్వక ధన్యవాదాలు.

తృతీయ ప్రణాళిక ప్రారంభం

"మన కిందటి సమావేశం జరిగిన తర్వాత ద్వితీయ పంచవర్ష ప్రణాళికను విజయవంతంగా పరిపూర్తి కావించి, అత్యంత సాహసోపేతమైన తృతీయ పంచవర్ష ప్రణాళికకు మనము ఉపక్రమించాము. మన సాంఘిక, ఆర్థిక పురోగమనానికి పునాదులు వేయడానికి మొదటి రెండు ప్రణాళికలు తోడ్పడ్డాయి. ఉక్కు, కర్మాగారాలు, భారీ విద్యుత్ ప్రాజెక్టులు, యంత్ర నిర్మాణంవంటి కీలకమైన భారీ పరిశ్రమలలో కొన్నింటిని నెలకొల్పాము. మరి కొన్నింటిని త్వరలోనే పూర్తి చేయనున్నాము తృతీయ ప్రణాళిక కాలంలో సత్వర పారిశ్రామికీకరణకు, ఆర్థిక పురోగతికి ఇవే పునాదులవంటివి.

"1956 నాటి మన పారిశ్రామిక విధాన తీర్మానంలో దేశ పారిశ్రామికీకరణ సాధనకై మనం అవలంబించవలసిన విధానాన్ని నిర్దుష్టంగా ప్రకటించాము. ఇండియావంటి వెనుకబడిన దేశం స్వయంపోషకమైన, స్వయం సమృద్ధమైనఆర్థికవ్యవస్థదేశగావురో గమించవలెనంటే ఇది పబ్లిక్ రంగం, అది ప్రయివేట్ రంగం, లేదా మరొక రంగం అనే కృత్రిమ తారతమ్యం కూడదు. దేశ సౌభాగ్యాన్ని పెంపొందించడానికి జరుగుతున్న మహత్తర జాతీయ కృషిలో పబ్లిక్, ప్రయివేట్ సహకార రంగాలు అన్నీ అంతర్భాగాలు. ఇవి పరస్పర సహకారంతో సమన్వయ పద్ధతిలో ప్రజల జీవన ప్రమాణాన్ని అభివృద్ధి పరచడానికి లక్షించిన సమగ్రమైన జాతీయ ప్రణాళికకు అనుగుణంగా పనిచేయాలి.

"అనిదంగా జరగని పక్షంలో దేశంలోని కొన్ని ప్రాంతాలు మాత్రమే అభివృద్ధి చెంది ఇతర ప్రాంతాలు వెనుకబడివుంటాయి. దేశం కొన్ని రంగాలలో మాత్రమే పురోభివృద్ధిచెంది, ఇతర విషయాలలో వెనుకబడిన స్థితిలోనే వుంటుంది ఇలాకాక దేశ మంతా పురోభివృద్ధి పొందవలెనంటే, ప్రజా జీవనంలోని అన్ని రంగాలలోను ప్రగతిని సాధించవలెనంటే ఆర్థిక పురోగమనానికి మనము

(మిగతా 8 వ పేజీలో)

నిరాయుధీకరణ

జెనీవాలో మార్చి 14 న 18 రాజ్యాల చర్చల ప్రారంభానికి అమెరికా, రష్యాల సమ్మతి

న్యూయార్క్, జనవరి 4—

మార్చి 14 వ తేదీన జెనీవాలో 18 రాజ్యాల సాధారణ నిరాయుధీకరణ చర్చలను ప్రారంభించాలని అమెరికా, సోవియెట్ యూనియన్‌లు తాత్కాలికంగా అంగీకరించినవని "న్యూయార్క్ టైమ్సు" నేడు ప్రకటించింది.

ప్రభుత్వాధికారులు ఈ విషయాన్ని తెలియజేసినట్టు వాషింగ్టన్ నుంచి చేరిన వార్తను ఈ పత్రిక వెల్లడించింది.

నిరాయుధీకరణ సంప్రతింపుల కమిటీలో సభ్యత్వంకల రాజ్యాలలో ఇంకా ఎనిమిది ఈ తేదీకి తమ ఆమోదాన్ని తెలియజేయవలసి వున్నదని, ఈ ఎనిమిది రాజ్యాలు ఉత్తర అట్లాంటిక్, వార్సా రక్షణ సంఘాలకు సంబంధం లేనివని, అయితే వాటి ఆమోదాన్ని పొందడం కేవలం లాంఛనం మాత్రమని భావిస్తున్నారని ఈ వార్తలు తెల్పుతున్నవి.

న్యూయార్క్‌లో శ్రీ స్టీవెన్‌సన్ నాయకత్వం వహించిన అమెరికా ప్రతినిధి వర్గానికి, సోవియెట్ ఉపవిదేశాంగమంత్రి శ్రీ వాలెరియన్ జోరిన్ నాయకత్వం వహించిన సోవియెట్ బృందానికి మధ్య చర్చలు జరిగిన విమ్మట మార్చి 14 వ తేదీన నిరాయుధీకరణ చర్చలను ప్రారంభించాలని నిర్ణయించారట.

ఈ చర్చలలో పాల్గొననున్న అమెరికా ప్రతినిధివర్గం నాయకుని ఇంతవరకు ప్రెసిడెంట్ కెనడీ నియమించలేదని, బహుశా ఆర్థర్ డీన్‌ను అమెరికా ప్రతినిధివర్గం

(మిగతా 8 వ కాలంలో)

"గోవాలో చర్య అనంతరం ఇండియా అలీన విధానంలో ఏమాత్రం మార్పు రాలేదు"

భారత జాతీయ కాంగ్రెసు మహాసభ విషయనిర్ణయ సంఘ సమావేశంలో ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

శ్రీకృష్ణపురి, జనవరి 5—

ఇండియా శాంతి విధానాన్నే అనుసరిస్తుందని, ఐక్యరాజ్య సమితి ప్రణాళికకు బద్ధమై వుంటుందని ప్రభుత్వం చేసిన ప్రకటనలకు కాంగ్రెసు నేడు రెండు అధికార తీర్మానాలలో హర్షం తెలియజేసింది.

పాకిస్తాన్, చైనాల దురాక్రమణకు స్వస్తి చెప్పాలన్న ప్రభుత్వ అభిప్రాయాన్ని కూడా కాంగ్రెసు ఆమోదించింది.

గోవా విమోచనానంతరం ఇండియా శాంతి విధానంలో కాని, అలీనవిధానంలో కాని ఈ షణ్మాసకం కూడా మార్పు లేదని ప్రధాని నెహ్రూ ఉద్ఘాటించారు.

విషయ నిర్ణాయక సభలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ, బ్రిటన్‌లో కొన్ని వర్గాలు చేస్తున్న విమర్శవల్ల ఆశ్చర్యం ప్రకటించారు.

గోవాపై చర్య తీసుకొనడంవల్ల ఐక్యరాజ్యసమితి విచ్ఛిన్నమౌతుందని పశ్చిమ రాజ్యాలలో కొన్ని వర్గాలు చెప్పడం ఆశ్చర్యకరమైన విషయమని ఆయన విమర్శించారు.

"ఇన్ని సంవత్సరాల నుంచి ఐక్యరాజ్యసమితికి మనం సేవచేస్తుండగా ఈ విధమైన మాటలను వినడం కొంచెం బాధాకరంగానే వుంటుంది. ఐక్యరాజ్యసమితి సిద్ధాంతాలకు వేటికీ నేను విముఖత కలిగించలేదు" అని శ్రీ నెహ్రూ స్పష్టీకరించారు.

గోవాపై ఇక తీర్మానాన్ని, అంతర్జాతీయ వ్యవహారాలపై మరొక తీర్మానాన్ని 67 వ కాంగ్రెసు మహాసభ విషయనిర్ణాయక సంఘం నేడు ఆమోదించింది

గోవాను సాధ్యమైనంత తక్కువ బలప్రయోగంద్వారా విముక్తి చేసినందుకు ప్రభుత్వాన్ని ప్రశంసిస్తూ ఒక తీర్మానాన్ని ఈ సంఘం అంగీకరించింది.

శాంతి విధానాన్ని కొనసాగిస్తామని ప్రపంచ సంస్థ ప్రణాళికకు కట్టుబడివుంటామని ఇటీవల ప్రభుత్వం చేసిన ప్రకటనలకు కాంగ్రెసు హర్షం తెలిపింది.

గోవా వ్యక్తిత్వంలో మార్పు వుండబోదని సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షింపబడతాయని ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనకు కూడా కాంగ్రెసు హర్షం తెలియచేసింది.

"ఇండియా వివిధ రాజ్యాల సార్వభౌమాధికారాన్ని గౌరవిస్తుంది; దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షిస్తుంది. అలీనవిధానాన్ని అనుసరిస్తుంది. బలవిధానాన్ని నిర్మూలించాలని, అంతర్జాతీయ తగాదాలను శాంతిపూర్వకంగా పరిష్కరించాలని కోరుతున్నది." అని ఈ విదేశాంగ విధాన తీర్మానం పునరుద్ఘాటించింది.

శాంతి స్థాపన నేడు ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అని ఈ తీర్మానం పేర్కొన్నది. నిరాయుధీకరణ చర్చలలో ప్రతిష్టభన తొలగించినందుకు కాంగ్రెసు ఈ తీర్మానంలో హర్షం ప్రకటించింది.

బలవత్ప్రాంతాలకు స్వాతంత్ర్యమివ్వాలన్న ప్రపంచ అభిప్రాయాన్ని హర్షిస్తూ, ఈ విషయంలో ఐక్యరాజ్యసమితి చేసిన నిర్ణయాలు అమలు జరుగుతాయన్న విశ్వాసాన్ని కాంగ్రెసు ప్రకటించింది.

ఆఫ్రికా త్వరలో స్వాతంత్ర్యం పొందుతుందని కాంగ్రెసు ఆశాభావాన్ని వ్యక్తపరిచింది.

కాంగో విషయంలో ఇండియా ప్రభుత్వ విధానాన్ని కాంగ్రెసు సమర్థిస్తూ ఐక్యరాజ్యసమితి కార్యకలాపాలకు కొన్ని రాజ్యాలు అంతరాయం కల్పించడం శోచనీయమని విమర్శించింది

కాంగ్రెసు విషయ నిర్ణాయక సంఘం నేడు విదేశ వ్యవహారాలపై తీర్మానాన్ని కూడా అంగీకరించింది. ఈ తీర్మానానికి ప్రతిపాదించిన సవరణలు ఉపసంహరించబడ్డాయి.

బీహార్ ముఖ్యమంత్రి పండిట్ వినోదానంద ఝా ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ "అలీన విధానం, శాంతియుత సహజీవనం విధానంవల్ల దేశానికి చాలా లాభం కలిగింది. మన విదేశాంగ విధానం ప్రపంచరాజ్యాల ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి ప్రశంసకు పాత్రమైంది. గోవాపై ఇండియా చర్యవల్ల కొన్ని రాజ్యాలకు ఇటీవల కొన్ని సందేహాలు కలిగాయి. కొన్ని రాజ్యాలు ఇండియా యుద్ధం ప్రకటించిందని ఆరోపించాయి. గోవా విమోచనకు గత్యంతరం లేకనే బలప్రయోగం చేయవలసి వచ్చింది" అని తెలిపారు.

వలసవాదం అంతమొందించడానికి ఆఫ్రికాప్రజలు సాగిస్తున్న పోరాటం విజయం పొందాలని శ్రీ ఝా కోరారు.

ఇండియా భద్రతకు ముప్పు కలిగించే విధంగా గోవా విదేశ స్థావరంగా మారే అవకాశ మున్నది కనుక భారత భూభాగంలో వలసావశేషాలను నిర్మూలించే హక్కు మన ప్రభుత్వానికి వున్నదని ప్రధాని నెహ్రూ స్పష్టీకరించారు.

"గోవా పోర్చుగల్‌లో రాష్ట్రమనే వాదాన్ని అమెరికా మాజీ విదేశాంగ మంత్రి జాన్ ఫాస్టర్ డల్లెస్ అంగీకరించడంపై ఈ సమస్య ఎంత ప్రమాదభరితమైనదో తెలుస్తున్నది. అయితే ప్రస్తుతం అమెరికా ప్రభుత్వ వైఖరిలో మార్పువచ్చింది. గోవాను పోర్చుగల్ రాష్ట్రంగా అమెరికా పరిగణించడంలేదు." అని ఆయన వివరించారు.

"గోవాపై ఇండియా తీసుకొన్న చర్యకు కోపోద్రిక్త మౌతున్న కొన్ని పశ్చిమ రాజ్యాలు ఇంతవరకు విదరపోయాయి ఈ సమస్య పరిష్కారానికి ఆ రాజ్యాలు ఏమాత్రం తోడ్పడలేదు. అంతేకాక భయమేమీ లేదని పోర్చుగల్‌ను ఆ రాజ్యాలు వెన్ను చరుస్తున్నాయి" అని ఆయన విమర్శించారు.

విదేశ వ్యవహారాలపై చర్చ వివరాలు

ఎన్నికల ప్రణాళికపై తీర్మానాన్ని ఆమోదించిన తరువాత విషయ నిర్ణాయక సభ అంతర్జాతీయ వ్యవహారాలపై తీర్మానాన్ని చర్చించింది

తీర్మానాన్ని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ వినోదానంద ఝా ప్రతిపాదించారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ కైలాస్ నాథ్ కట్జూ తీర్మానాన్ని బలపరుస్తూ అంతర్జాతీయ పరిస్థితి ప్రస్తుతం అంత ఎక్కువ ఉద్రిక్తంగాలేదని అన్నారు.

అయినా ఒక ప్రక్క యుద్ధసన్నాహాలు కొనసాగుతుండగా, మరొకప్రక్క ప్రచ్ఛన్న యుద్ధం తీవ్రమౌతున్నదని, ఇటువంటి పరిస్థితిలో ప్రపంచం సర్వనాశనం కాకుండా కాపాడే సరైన విధానం ఇండియా అనుసరిస్తున్న విధానమేనని ఆయన ఉద్ఘాటించారు.

గోవా విషయంలో ఇండియా అమలరిచిన విధానాన్ని ఆయన సమర్థించారు.

కాంగో విషయంలో కొన్ని దేశాలు అనుసరిస్తున్న విధానాన్ని ఆయన విమర్శించారు.

కాంగోలో సమితి కార్యకలాపాలను బలపరాజ్యాలు ఇంకా వ్యతిరేకిస్తూనే వుంటే కాంగో విచ్ఛిన్నం కాగలదని డాక్టర్ కట్జూ హెచ్చరించారు.

తన భూభాగంపై చైనా, పాకిస్తాన్‌ల దురాక్రమణను ఇండియా ఇంక ఎంతమాత్రం సహించదని ఆయన ప్రకటించారు

శాంతి, స్నేహ సంబంధాలు చెడిపోకుండా ఆ రెండు దేశాలు తాము ఆక్రమించుకొన్న భూభాగంనుంచి మర్యాదగా వైదొలగగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

శ్రీ రాధానందన్ ఝా సవరణ

పాకిస్తాన్, చైనాలు మన భూభాగంపైన జరిపిన దురాక్రమణను మూడు మాసాల లోపుగా తొలగించడానికి అవసరమైన చర్యలు తీసుకొనవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాలంటూ శ్రీ రాధానందన్ ఝా ఒక సవరణను ప్రతిపాదించారు.

ఈ దురాక్రమణవల్ల మనం అవమానించబడ్డామని, ప్రజల దృఢనిశ్చయాన్ని ప్రకటించవలసి వున్నదని, అందుచేత మూడు నెలల కాలపరిమితిని నిర్ణయించాలని ఆయన అనగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

ఇంక ఎంతమాత్రం జాప్యం చేయకుండా దురాక్రమణను అంతం చేయాలన్న విధంగా ఆ దిశను సంబంధించి తీర్మాన భాగాన్ని సవరించాలని శ్రీ డి. ఎన్. యాదవ్ కోరారు.

గోవా విమోచన వలన ఇండియా విదేశ దురాక్రమణదారులను సహించదన్న విషయం స్పష్టమైందని, ఎవరైనా మనపై దురాక్రమణ జరపాలని ప్రయత్నిస్తే వారిని మన శక్తిసంతనూ వినియోగించి ప్రతిఘటించాలని ఆయన అన్నారు.

బలవిధానం ఏ రూపంలో వున్నా వెంటనే అంతమొందించాలని కోరుతూ శ్రీ ఎమ్ ఏ మిర్జా ఒక సవరణ ప్రతిపాదించారు.

(మిగతా 4 వ పేజీలో)

పాకిస్తాన్‌లోని ఇండొనీసియా రాయబారి

జకర్తా రావలసిందిగా ప్రెసిడెంట్ సుకర్నో ఆదేశం

కరాచీ, జనవరి 5—పశ్చిమ న్యూగినీ సమస్యపై సంప్రదింపులు జరపడానికి వెంటనే జకర్తా రావలసిందిగా ప్రెసిడెంట్ సుకర్నో ఇక్కడ వున్న ఇండొనీసియా రాయబారికి ఆదేశాలు పంపారు.

ఆయన ఇంతకుముందు తూర్పు ఇండొనీసియాకు సైనిక అధికారిగా పనిచేశారు.

పాకిస్తాన్ కొత్త రాజ్యాంగం

అయూబ్ ఖాన్ ప్రకటన

కరాచీ, జనవరి 4—ఏ మూలనుంచైనా దురాక్రమణ జరిగితే దానిని ఎదుర్కొనడానికి పాకిస్తాన్ సర్వసన్నద్ధంగా ఉన్నదని, ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిన్న దహవర్ పూరీ సభలో చెప్పారు

ఏ ఇతర రాజ్యం సహాయం అవసరం లేకుండా తన స్వప్రయోజన రక్షణకు పోరాడడానికి దేశం సర్వసమాయత్తమవ్వాలని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకుని ప్రజలందరూ విభేదాలను మరచి ఏకమవ్వాలని ఆయన ఉద్బోధించారు.

కొత్త రాజ్యాంగం ముసాయిదా తయారైనదని, రాజ్యాంగ సంఘం నివేదికతో పాటు దానిని త్వరలోనే ప్రకటించగలమని ఆయన చెప్పారు.

కలకత్తా టెస్ట్‌లో ఇండియా గెలుపుకు శ్రీమాలి అభినందన

న్యూఢిల్లీ, జనవరి 4 — కలకత్తాలో జరిగిన నాల్గవ క్రికెట్ టెస్టు పోటీలో ఇంగ్లండ్‌పై ఘనవిజయం సాధించినందుకు అభినందిస్తూ ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షునికి, ఇండియాజట్టు కెప్టెన్‌కు కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి ఒక తంతిని పంపారు.

అఖిలభారత క్రీడాసంస్థ కార్యదర్శికూడా ఇటువంటి అభినందన తంతి సందేశాలను పంపారు.

ప్రధాని నెహ్రూ సంతసం

శ్రీకృష్ణపురి, జనవరి 4—కలకత్తా టెస్ట్‌లో ఇంగ్లండ్‌పై ఇండియా విజయం సాధించిన వార్తను ప్రధాని నెహ్రూ దృష్టికి తేగా, "వారు విజయం సాధించినందుకు, నా తెంతో సంతోషంగా వుంది"ని ఆయన అన్నారు.

రానున్న ఎన్నికలలో మద్రాసు రాష్ట్రంలో ప్రజాసోషలిస్టుపార్టీ నాలుగు పార్లమెంటు, 25 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తుందని కోయంబత్తూరు వార్త.

(7 వ కాలం తరువాయి)

నాయకునిగా ఎన్నుకొన వచ్చునని ప్రభుత్వాధికారులు తెలియజేశారు.

పశ్చిమరాజ్యాల వర్గానికి చెందిన బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా; సోవియెట్ యూనియన్ వర్గానికిచెందిన తూర్పుయూరోపియన్ మిత్రరాజ్యాలు మార్చి 14వ తేదీన నిరాయుధీకరణ చర్చలు ప్రారంభించే ప్రతిపాదనను అంగీకరించినట్టు అమెరికన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

పశ్చిమ రాజ్యాలపై రష్యా ఆరోపణలు

అణ్వస్త్రాల అభివృద్ధిలో పోటీ చేయవలసిన పరిస్థితిని ప్రపంచంపై రుద్దడానికి పశ్చిమ రాజ్యాలు తీవ్ర ప్రయత్నిస్తున్నట్టు సోవియెట్ యూనియన్ నేడు ఆరోపించింది.

ఐక్యరాజ్య సమితి నిరాయుధీకరణ సంఘానికి పంపిన ఒక ప్రకటనలో ప్రెసిడెంట్ కెనెడీ, శ్రీ మాక్మిలన్‌ల మధ్య కిందటి నెలలో జరిగిన బెర్ముడా సమావేశ ఫలితమే ఇది అని రష్యా తెలియజేసింది.

లోకంతీరు

"ఈ మధ్య థర్డు క్లాసులో కూడా పరుపు లేస్తున్నారే!"

"లేదు బాబూ! నా తొడ మీద కూచున్నాడ్!"

1962 జనవరి 6 శనివారం
శ్రీ ప్లవనామ సంవత్సర
మార్గశిర బహుళ అమావాస్య
అమావాస్య: రా॥ 5-5
పూర్వాషాఢ: రా॥ 1-6
వర్జ్యం: ప॥ 11-53 నుంచి 1-19 వరకు

* * *

1962 జనవరి 7 ఆదివారం
శ్రీ ప్లవనామ సంవత్సర
పుష్య శుద్ధ పాడ్యమి
పాడ్యమి: సా॥ 3-14
ఉత్తరాషాఢ: రా॥ 10-25
వర్జ్యం: ఉ॥ 8-12 నుంచి 9-39 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతి ర్గమయ"

అధ్యక్ష ప్రసంగం

నేటి జాతీయ, అంతర్జాతీయ సమస్యల సమగ్ర సమీక్షగా విన్న శ్రీ కృష్ణపురిలో ప్రారంభమైన అఖిలభారత కాంగ్రెసు సంస్థ 67 వ మహాసభకు అధ్యక్షులుగా శ్రీ సంజీవరెడ్డిగారు చేసిన ప్రసంగాన్ని పేర్కొనవచ్చు. ఇది ఆ మహాసంస్థ 67 వ సమావేశం. దాదాపు ప్రతి సమావేశంలో ప్రతి కాంగ్రెసు అధ్యక్షుడు ఇదే విధంగా దేశం దృష్టిని నాటి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై కేంద్రీకరింపజేయడానికి ప్రయత్నించడం భారత జాతీయ జీవితంలో కాంగ్రెసుకు గల ప్రధాన స్థానం దృష్ట్యా ఎంతైనా సముచితం.

కాంగ్రెసు అఖిల భారత సంస్థగా అవతరించిన నాటి నుంచి, ఈ నాటి వరకు దాని చరిత్రే దేశ చరిత్ర; దాని విజయాలే జాతి విజయాలు; దాని పురోభివృద్ధే ప్రజల పురోభివృద్ధి. ఈ మధ్యకాలంలో ఎవరు ఎన్ని రాజకీయ పక్షాలను ప్రారంభించినా, అవి కాంగ్రెసు స్థాయికి సభ్యత్వంలో నేమి, ప్రజలతో ఆత్మీయతలో నేమి రాలేదు.

కాంగ్రెసులో పూర్వపు లక్ష్య శుద్ధి లేదని, అది లోపభూయిష్ఠంగా పరిణమించిందని, స్వార్థపరులు దానిలో పీఠం పెట్టినారని ప్రతిపక్షాలవారు విమర్శలు చేయవచ్చు. కాని, రాజ్యాధికారస్వీకారానికి పూర్వం వలె, ఆటుపిమ్మట కూడా ఏ దేశంలోనైనా సరే, ఏ కాలంలోనైనా సరే, ఏ రాజకీయ పక్షమైనా మిగల గలదని భావించడం మానవ స్వభావాన్ని సరిగా అర్థం చేసుకొనకపోవడమే! కోరినవా రందరికి నాతి కఠిన నిబంధనలతో సభ్యత్వ మిచ్చే విస్తృత రాజకీయ సంస్థల మాట అటుబడగ, వ్యక్తులలో సయితం రాజ్యాధికార స్వీకారం తర్వాత ఏవో కొన్ని మార్పులు కావరావడం సహజం. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్న పక్షంలో ఈ నాటి కాంగ్రెసు స్వాతంత్ర్య సమరాలనాటి కాంగ్రెసు కాదని అంగీకరించడానికి కాంగ్రెసువాదులైనా సంకోచించ పక్కరలేదు.

అయితే, దీని తాత్పర్యం—ప్రతిపక్షాలవారు ఆరోపిస్తున్నట్టు—కాంగ్రెసు అధోగతికి వచ్చిందని కాదు. ఈ నాటికి కూడా అదే భారత ప్రజానీకంలో అత్యధిక సంఖ్యాకులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ; ఈ నాటికి కూడా అదే భారత ప్రజానీకం పవిత్రాశయాలన్నింటిని మూర్తీభవింప జేసుకొన్న సంస్థ; ఈనాటికి కూడా అదే అసంపూర్ణంగా మిగిలిన మన జాతీయ విప్లవాన్ని జయప్రదంగా పూర్తిచేయగల శక్తి సామర్థ్యాలున్న సంస్థ.

అట్టి మహా సంస్థ అధ్యక్ష పీఠంనుంచి ప్రసంగిస్తున్న కారణాన్నే శ్రీ సంజీవరెడ్డిగారు సంప్రదాయానుసారం జాతీయ, అంతర్జాతీయ సమస్యలన్నింటిని సమగ్రంగా సమీక్షించారు. ఆయన ఉపన్యాసం పూర్తి పాఠాన్ని నేటి సంచికలో మేము పూర్తిగా ప్రచురిస్తున్నందున, దానిలో గల వివిధ విషయాలపై మేము వివరంగా వ్యాఖ్యానించ పక్కర లేదు. ఆయన చెప్పిన విషయాలు దాదాపు అన్నింటితో మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాము; వాటిని పూర్తిగా సమర్థిస్తున్నాము.

అయితే, తమ ప్రసంగంలో శ్రీ సంజీవరెడ్డిగారు స్వతంత్రపార్టీకి లేవి పోవి ప్రాధాన్య మిచ్చినారని చెప్పక తప్పదు. ఆ పార్టీని గురించి ప్రజలు అంతగా పట్టించుకొనడంలేదు. అయినప్పుడు దానిని, దాని లక్ష్యాలను విమర్శించడానికి కాంగ్రెసు అధ్యక్షుడు తన ఉపన్యాసంలో అంత ఎక్కువ భాగాన్ని వినియోగించవలసింది కాదేమో!

ఇదివరలో భాషారాష్ట్రాల వాదం ఎంత సమర్థనీయమైనా, ఇప్పుడు బహుశా కాదని శ్రీ సంజీవరెడ్డిగారు ధ్వనించడం సయితం మాకు అంతగా మనస్కరించడం లేదు. భాషా వివాదాలు, భాషా విద్వేషాలు అత్యంత శోచనీయమైనవే. అవి ఎక్కడ తలయెత్తినా వాటిని నిర్దాక్షిణ్యంగా అంతవేయవలసిందే కాని, అణచి మాత్రంచేత భాషారాష్ట్రాల నిర్మాణం పొరపాటుగా పరిణమించినదని ధ్వనించడాన్ని సయితం మేము హర్షించలేము. తమకు తెలిసిన భాషలో, తమంతట తాముగా, తమ ప్రభుత్వాన్ని నడుపుకొనడానికి ప్రజలకు అవకాశం కల్పించడం—ఇదే భాషారాష్ట్రాల నిర్మాణానికి ప్రాతిపదిక. ఈ ప్రాతిపదికను గౌరవించనినాడు మనది ప్రజాస్వామ్యమని చెప్పుకొనడానికైనా మనకు హక్కు లేదు.

శ్రీ సంజీవరెడ్డిగారు పేర్కొన్నట్టు, సంపత్తి, దారిద్ర్యాల మధ్య ఈనాడు మన సంఘంలో కానవస్తున్న అంతరాన్ని తగ్గించాలంటే, పట్టణవాసుల ఆదాయానికి కూడా ఒక గరిష్ఠ పరిమితిని నిర్ణయించడం అవసరమే. అయితే, మన పన్నుల విధానంలోనే ఇట్టి పరిమితికి తోడ్పడగల కట్టుబాట్లు కొన్ని లేకపోలేదు. ఆదాయం పన్ను, సంపత్తి పన్ను, మరణ సుంకాలు మొదలైనవన్నీ ఇందుకు తోడ్పడేవే. వాటి పూర్తి ఫలితాలు కానరావడానికి మరి కొంతకాలం పడుతుంది. అంతే కాక, మరింత జాగ్రత్తగా, మరింత విష్కర్షగా ఈ పన్నులను రాబట్టడం జరగాలి. ఆ మీదట కూడా సత్ఫలితాలు కానరాకపోతే, అప్పుడు శ్రీ సంజీవరెడ్డిగారు సూచిస్తున్న చర్య అవసరం కాగలదు.

పోతే, నేటికి చివరిమాటగా మేము చెప్పగోరుతున్న దిది: శ్రీ సంజీవరెడ్డిగారు హెచ్చరించినట్టు, కాంగ్రెసుకు ప్రస్తుతం ఏదైనా పెద్ద ప్రమాదం కలదంటే, అది కాంగ్రెసువాదుల మధ్య పొడసూపుతున్న కలతలే, కలహాలే. ఇవి త్వరగా సమసిపోకపోతే, కాంగ్రెసు సంస్థ దుర్బలమై పోగలదు. సంస్థకంటె వ్యక్తులకు, ఆశయాలకంటె ఆశలకు కొందరు ప్రాధాన్యమివ్వడమే ఇప్పటి కలతలకు, కలహాలకు మూలం ఈ దుష్పరిణామాన్ని అరికట్టకపోతే నష్టపడేది కాంగ్రెసు మాత్రమే కాదు; మొత్తం దేశమే!

ఏలూరు తాలూకా గ్రామోద్యోగుల సహాయ నిరాకరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, జనవరి 5—ఏలూరు తాలూకాలోని 144 గ్రామాల్లో పనిచేస్తున్న దాదాపు 700 మంది గ్రామోద్యోగులు, గ్రామనౌకర్లు జనవరి ఒకటవ తేదీ నుంచి తమ కోర్కెల సాధనకై సహాయ నిరాకరణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలుస్తున్నది.

తాలూకా గ్రామోద్యోగల సంఘ కార్యదర్శి శ్రీ భోగరాజు రామమోహన్‌రావు తాలూకాలోని అన్ని గ్రామాలు పర్యటించి ఏలూరు చేరుకొని, "ఆంధ్రజ్యోతి" విలేకరితో మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో గ్రామోద్యోగులు రాష్ట్ర సంఘ ఆదేశం మేరకు నూటికి నూరుపాళ్ళు ఈ సహాయ నిరాకరణ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు.

డిసెంబర్ నెలకు తీసుకొనవలసివున్న జీతభత్యాలు ఎవ్వరూ తీసుకొనబోవడం లేదని, భూమి శిస్తు వసూలు విలువుదల చేసినట్లు, చివరకు కోర్టు వకాల్తా పత్రాలపై మామూలుగా పర్చిపైచేసే సంతకాలను, కమ్యూనిటి సర్టిఫికెట్లు లాంటి వాటిపై సంతకాలు చేయడం కూడా గ్రామోద్యోగులు ఎవ్వరూ చేయడం లేదని తెలిపారు.

ప్రభుత్వం ఇటీవల పెంచుదల జేసిన జీతాలు ఎవ్వరినీ సంతృప్తిపరచడం లేదని, ముఖ్యంగా వంశపారంపర్య హక్కుగ్రామాల గ్రూపింగ్ పద్ధతి మొదలైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సివుందని, రాష్ట్ర సంఘ ఆదేశం మేరకు ఎలాంటి కాల నిర్ణయం లేకుండా సహాయ నిరాకరణ కార్యక్రమం అమలుజరపడం జరుగుతుందని తెలిపారు.

శ్రీకాకుళం హోమియోపతి సంఘ కార్యవర్గం

శ్రీకాకుళం, జనవరి 5— శ్రీ పి. ఎస్. నారాయణ (ఎం. ఎల్. ఎ) అధ్యక్షతన శ్రీకాకుళం జిల్లా హోమియోపతి వైద్యుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ క్రింది వారిని 1962 సంవత్సరానికి కార్యనిర్వాహకవర్గంగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ ఎల్. సూర్యలింగం, కార్యదర్శి: శ్రీ పి. దేవ్, కోశాధికారి: శ్రీ లంకా రామకృష్ణరావు, మరికొందరు సభ్యులు.

హోమియోపతి వైద్య ప్రాశస్త్యము, నూతన విధానాలు, ఇంజక్షన్స్ గురించి పలువురు ప్రసంగించారు.

అనంతపురం విద్యార్థుల సమ్మె

గుంతకల్ పాసింజర్ రైలు అటకాయింపు

అనంతపురం, జనవరి 5—స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల సమ్మె ఇంకా కొనసాగుతూనే ఉన్నదని తెలియవచ్చింది. ఇక్కడనుంచి గుంతకల్ వెళుతున్న పాసింజరు రైలును విద్యార్థులు మూడవ తారీకున రైల్వేస్టేషనుకు ఒక మైలుదూరంలోనే ఆపివేశారు. యూనివర్సిటీ అధికారులకు నివరనగా ఈ చర్య గైకొన్నారని భావిస్తున్నారు.

డివిజనల్ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్, పోలీసు సూపరింటెండెంటు రిజర్వు పోలీసు దళంతో విద్యార్థులు రైలు ఆపివేసిన చోటుకు వెళ్ళి రైలు ప్రయాణాన్ని సుగమం చేశారు.

ఆ పాసింజరు రెండు గంటలు ఆలస్యంగా గుంతకల్ చేరింది.

ఏలేశ్వరంలో టెలిఫోన్ ఎక్స్ఛేంజి

ఏలేశ్వరం, జనవరి 5—ఏలేశ్వరం గ్రామంలో గత నెల 30 వ తేదీన నూతనంగా నెలకొల్పబడిన టెలిఫోన్ ఎక్స్ఛేంజికి శ్రీ వరపుల అప్పలరాజు ప్రారంభోత్సవం చేశారు. డివిజనల్ ఇంజనీరు, టెలిగ్రాఫ్ ఆఫీసరు శ్రీ ఎ. వి. రాయుడు, కాంగ్రెసు వాది శ్రీ చర్ధక అప్పారావు గార్లు టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఆవశ్యకతను ప్రజలకే జరిగే వుపయోగాలు, వాని ప్రాముఖ్యం గురించి మాట్లాడుతూ ఈ విషయంలో కృషి చేసిన ఏలేశ్వరం పోస్టుమాస్టరు శ్రీ రామమోహనరావుగారి నభినందించారు.

టెలిఫోను నూపర్ వైజర్ శ్రీ ఆగాలర్ వందన సమర్పణ చేశారు.

అల్పాహారవిందు జరిగింది.

బాపూజి విగ్రహ ప్రతిష్ఠ

విజయవాడ, జనవరి 5— గొల్లపూడి హరిజనవాడలో ఈ నెల 11, 12 తేదీలలో బాపూజి విగ్రహ ప్రతిష్ఠ జరుపడానికి సన్నాహాలు చురుకుగా జరుగుతున్నవి.

ఆర్థిక శాఖామంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆవిష్కరణోత్సవం చేస్తారు. పట్లిక్ వర్క్స్ శాఖామాత్యులు శ్రీ ఆల్లూరి సత్యనారాయణరాజు, శాసన సభాపతి శ్రీ అయ్యదేవరకాళేశ్వరరావు పంతులు, శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. యస్, రాజగార్లు పాల్గొంటారు.

పశ్చిమ ఇరియన్ భవిష్యత్తుపై చర్చలు

దానిని జకర్తాకు స్వాధీనపరచడానికి హేగ్ అంగీకరించినప్పుడే సాధ్యమని ప్రకటన

జకర్తా, జనవరి 5—

పశ్చిమ ఇరియన్ భూభాగాన్ని ఇండొనీసియాకు అప్పగించడానికి అంగీకరిస్తేనే, డచ్చి ప్రభుత్వంతో చర్చలకు సమ్మతిస్తామని ప్రెసిడెంట్ సుకర్ణో నిన్న ప్రకటించారు.

దేవుడు మేలుచేస్తే పశ్చిమ ఇరియన్ ఈ సంవత్సరంలో ఇండొనీసియా స్వాధీనమౌతుందని ఆయన చెప్పారు.

పశ్చిమ ఇరియన్‌లో ప్రవేశించడానికి తూర్పు ఇండొనీసియాలో 2,50,000 మంది సైనికులు సర్వ సన్నద్ధంగా వున్నారని జకర్తా రేడియో నిన్న ప్రకటించింది.

పశ్చిమ ఇరియన్‌పై వాస్తవ పరిపాలనను కొనసాగిస్తూ దానిపై తాత్కాలికంగా సార్వభౌమాధికారాన్ని ఇండొనీసియా విడిచిపెడుతుందని, ఇంత కంటె తాము రాజీకి వచ్చేది లేదని ప్రభుత్వవర్గాలవారు పత్రికా ప్రతినిధులకు తెలిపివేశారు.

దక్షిణ పెసిఫిక్‌లో డాక్టర్ సుకర్ణో ఒక బహిరంగసభలో మాట్లాడుతూ, "పశ్చిమ ఇరియన్‌పై ఇప్పటికైనా ఇండొనీసియా ప్రజల హక్కును డచ్చి ప్రభుత్వం గుర్తించకపోతే దానిపై దాడి జరపక తప్పదు" అని హెచ్చరించారు.

"ఇండొనీసియా సంప్రదింపులు కావాలని కోరదు. పశ్చిమ ఇరియన్ పరిపాలనా బాధ్యతను మనకు అప్పగించడానికి అంగీకరిస్తేనే ప్రభుత్వం చర్చలకు దిగుతుంది" అని ఆయన వివరించారు.

ఇదిలా వుండగా పశ్చిమ ఇరియన్ విముక్తికి ఇండొనీసియా తీసుకొనే చర్యలలో పాల్గొనడానికి వెళ్ళే వాలంటీర్లపై తమ ప్రభుత్వం ఎట్టి నిర్బంధాలు విధించబోదని సింగపూర్ ప్రకటించింది.

పశ్చిమ ఇరియన్ విముక్తి పోరాటంలో సైనికులుగా పనిచేయడానికి ముగ్గురు యువతులు, ఒక శ్రీలోవహ 70 మంది సింగపూర్ వాసులు సిద్ధంగా వున్నారని సింగపూర్‌లోని ఇండొనీసియా కాన్సులేట్‌కు పేరులు అందజేశారు.

ఎన్నికల సర్దుబాట్లపై కమ్యూనిస్టుల సూచన

శ్రీ ధానుపిళ్ళై తిరస్కృతి

తిరువనంతపురం, జనవరి 5—కేరళలో రానున్న ఎన్నికలలో మత తత్వ పార్టీలను ఓడించే నిమిత్తం సంయుక్తచర్య గైకొనడానికి రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ప్రజాసోషలిస్టులను కోరగా, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ పట్టంథానుపిళ్ళై వారి అభ్యర్థనను తిరస్కరించారు. సై విషయాన్ని శ్రీ థానుపిళ్ళై ఒక లేఖద్వారా శ్రీ నంబూద్రిపాద్‌కు తెలియజేశారు.

కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రసమితి ఒక సమావేశంలో ముస్లింలీగు, జనసంఘంవంటి మత తత్వ పార్టీలను ఓడించడానికి తాము కాంగ్రెసు, పి. ఎస్. పి.లతో సహకరించగలమని ప్రకటించింది.

అనంతపురం విద్యార్థుల సమ్మె

గుంతకల్ పాసింజర్ రైలు అటకాయింపు

అనంతపురం, జనవరి 5—స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల సమ్మె ఇంకా కొనసాగుతూనే ఉన్నదని తెలియవచ్చింది. ఇక్కడనుంచి గుంతకల్ వెళుతున్న పాసింజరు రైలును విద్యార్థులు మూడవ తారీకున రైల్వేస్టేషనుకు ఒక మైలుదూరంలోనే ఆపివేశారు. యూనివర్సిటీ అధికారులకు నివరనగా ఈ చర్య గైకొన్నారని భావిస్తున్నారు.

డివిజనల్ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్, పోలీసు సూపరింటెండెంటు రిజర్వు పోలీసు దళంతో విద్యార్థులు రైలు ఆపివేసిన చోటుకు వెళ్ళి రైలు ప్రయాణాన్ని సుగమం చేశారు.

ఆ పాసింజరు రెండు గంటలు ఆలస్యంగా గుంతకల్ చేరింది.

"కటాంగాకు మా సహాయం లేదు"

సమితి పరిశీలకుల ఏర్పాటు ప్రతిపాదనను తిరస్కరిస్తూ వెలెన్‌స్కీ బహిరంగ

కాలిఫోర్నియా, జనవరి 5—

కటాంగాలోకి ఆయుధాల రాకను, కిరాయి సైనికుల ప్రవేశాన్ని నిరోధించడానికి రొడీషియాలో తమ పరిశీలకులను నియమించాలని సమితి చేసిన సూచనను రొడీషియా ప్రభుత్వం తిరస్కరించింది.

కటాంగా-ఉత్తర రొడీషియా సరిహద్దులలో పరిస్థితులను పరిశీలించి "సమితి అపోహలను" తొలగించుకొనడానికి రొడీషియా రావలసిందిగా ఆ ప్రభుత్వం సమితి తాత్కాలిక ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను ఆహ్వానించింది.

కటాంగాలో ఇటీవల జరిగిన పోరాటంలో షోంబే మూలాకు సహాయంగా కటాంగాలోని సమితి కిరాయి సైనికులు, ఆయుధాల ప్రవేశాన్ని తమ ప్రభుత్వం అనుమతించినదని సమితి చేసిన ఆరోపణలను రొడీషియా ప్రభుత్వం నిన్న రాత్రి విడుదల చేసిన అధికార ప్రకటనలో ఖండించింది.

కటాంగాకు రొడీషియా సైనిక సహాయం చేసిందని ఉథాంట్, ఆయన సహాదాడులు విశ్వసిస్తున్నట్టు తెలుస్తున్నదని, అయితే కటాంగాలో సమితి సైన్యాలు ఉథాంట్‌కు తెలియకుండా, ఆయన అనుమతి లేకుండా వ్యవహరించిన విషయం సమితికి తెలియదని రొడీషియా ప్రభుత్వం తన ప్రకటనలో తెలియచేసింది.

తన నిర్ణయాన్ని సమితికి తెలియచేయవలసిందిగా రొడీషియా ప్రధాని బ్రిటన్‌ను కోరినట్టు లండన్ అధికారవర్గాలద్వారా తెలిసింది.

బ్రిటిష్ ప్రభుత్వం, సర్ రాయ్ వెలెన్‌స్కీల మధ్య ఉన్నతస్థాయి సంప్రదింపులు జరిగిన తర్వాత రొడీషియా ప్రధాని పై నిర్ణయం చేశారు.

ఉథాంట్ ప్రతిపాదనలపట్ల బ్రిటిష్ ప్రభుత్వం సుముఖంగా ఉందని లండన్‌లోని పరిశీలకవర్గాలు భావిస్తున్నాయి.

రొడీషియా సమాఖ్య ప్రధాని వెలువిచ్చిన అభిప్రాయాలను గురించి ఉథాంట్ బ్రిటన్ లాంఛనంగా తెలియజేస్తుంది.

సమితి తాత్కాలిక ప్రధాన కార్యదర్శి ఉథాంట్ త్వరలో రొడీషియా వెళ్ళవచ్చునని లండన్ పరిశీలకులు భావిస్తున్నాయి.

కటాంగా అసెంబ్లీలో షోంబే ప్రసంగం

కటాంగా అసెంబ్లీలో నిన్న షోంబే మాట్లాడుతూ కాంగోలో కటాంగా విలీనం కావాలని అన్నాడు. అయితే కటాంగాకు సముచిత స్వాతంత్ర్యం వుండాలని ఆయన అన్నాడు.

గడచిన డిసెంబర్ నెలలో షోంబే, ఆదౌలాలమధ్య కిటోనాలో జరిగిన ఒడంబడికపై అసెంబ్లీ నిన్న చర్చ ప్రారంభించింది.

పంజిమ్‌కు బ్రెజిల్ దౌత్యప్రతినిధి రాక

పంజిమ్, జనవరి 5—ఢిల్లీలోని బ్రెజిల్ రాయబార కార్యాలయ కార్యదర్శి డాక్టర్ జె. ఫెరిరా నిన్న ఇక్కడికి వచ్చారు.

ఈయన గోవాలో పోర్చుగీసు పౌరులు విడిచిపెట్టివెళ్ళిన ఆస్తిపాస్తుల విషయమై స్థానిక భారత ప్రభుత్వ అధికారులతో చర్చలు జరుపుతారు.

డాక్టర్ ఫెరిరా పోర్చుగీసు ఖైదీలను బందించిన శిబిరాలను సందర్శించారు.

1955 సంవత్సరంలో భారత పోర్చుగల్ దేశాలు దౌత్య సంబంధాలను విరమించుకున్నప్పటినుంచి మనదేశంలో పోర్చుగీసు వ్యవహారాలను బ్రెజిల్ రాయబార కార్యాలయం చూస్తున్నది

బ్రిటన్‌కు వ్యతిరేకంగా పోర్చుగల్‌లో ప్రచారం

లిస్బన్, జనవరి 5— పోర్చుగల్‌లో బ్రిటిష్ కంపెనీలను స్వాధీనపరచుకోవాలని, బ్రిటిష్ పరుకులను బహిష్కరించాలని అనే నినాదాలు వ్రాసివున్న కరపత్రాలు ఇక్కడ గోడలపై కనపించాయి.

"బ్రిటన్ విరికితనంతో మనల్ని మోసం చేసింది" అని ఒక కరపత్రం పేర్కొంటున్నది.

"జిబ్రాల్టర్ నుంచి బ్రిటిష్‌వాళ్ళను తరిమివేయడానికి స్పెయిన్‌కు మేము తోడ్పడుతాము. వాళ్ళను అక్కడ నుంచి పారద్రోలండి" అని మరొక కరపత్రం హెచ్చరించింది.

గత నాలుగేళ్లలో రష్యా - అమెరికా సంబంధాలు

న్యూయార్క్, జనవరి 5— నాలుగు సంవత్సరాలు అమెరికాలో రష్యా రాయబారిగావుండి శ్రీ వెస్లికోవ్ తిరిగి స్వదేశానికి వెళ్లేముందు ఇక్కడ మాట్లాడుతూ, తన పదవీకాలంలో మాస్కో- వాషింగ్టన్‌ల మధ్య సంబంధాలు మెరుగైనవని చెప్పారు.

ఇంకొంతగానో ఉభయదేశ సంబంధాలు వృద్ధి చెందాలని ఆయన చెప్పారు.

వాతావరణం

మద్రాసు, డిసెంబర్ 5—రాబోయే 24 గంటలలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలలోనూ వాతావరణం పొడిగా వుంటుంది.

గూడూరు స్టేషన్‌లో డాక్టరు రాధాకృష్ణన్‌కు స్వాగతం

గూడూరు, జనవరి 5 — భారత ఉపరాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ ప్రత్యేక రైలులో నిన్న భద్రాచలం వెడుతూ గూడూరు స్టేషన్‌లో కొద్ది నిమిషాలు ఆగారు.

రైల్వేస్టేషన్‌వద్ద జిల్లా కలెక్టరు, పోలీసు సూపరింటెండెంటు తదితర అధికార అనధికారులు ఆయనకు స్వాగత మిచ్చారు.

శ్రీ రాధాకృష్ణన్ స్థానిక పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తిరుపతికివెళ్లే యాత్రికులకు గూడూరు రైల్వే జంక్షన్‌లో కలుగజేయబడిన సౌకర్యాలను గురించి తెలుసుకొని, భవిష్యత్తులో ఈ సౌకర్యాలు అభివృద్ధి కాగలవని తా నాశిస్తున్నా నన్నారు.

శ్రీ రాధాకృష్ణన్‌ను చూడడానికి వందలాది ప్రజలు స్టేషన్‌కు వచ్చారు.

కృశ్చెవ్ అస్వస్థత

మాస్కో, జనవరి 5—రష్యా ప్రధాని కృశ్చెవ్‌కు ఇన్‌ఫ్లుయెంజా సోకిందని, లైలో రష్యా పర్యటన కార్యక్రమం వాయిదా పడిందని నిశ్చయనీయవర్గాలద్వారా గత రాత్రి ఇక్కడ తెలియవచ్చింది.

కాంగ్రెసు అధ్యక్షుని అస్సాం ఎన్నికల పర్యటన

గౌహతి, జనవరి 5—కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి జనవరి రెండవ తేదీ నుంచి అస్సాంలో రెండు రోజుల పాటు ఎన్నికల పర్యటన జరుపుతారని తెలుస్తున్నది.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటివారు నిర్ణయించిన తాత్కాలిక కార్యక్రమాన్నిబట్టి శ్రీ రెడ్డి కామరూప్ జిల్లాలోని కెట్రి, నౌగాంగ్, తేజ్‌పూరులలో జరిగే బహిరంగ సభలలో ప్రసంగిస్తారు.

కళాశాల విద్యార్థుల పారశ్శిక్షణ తరగతులు

రాజమండ్రి, జనవరి 5— ప్రభుత్వ బోధనాభ్యసన కళాశాల విద్యార్థుల పారశిక్షణ తరగతులు గతనెల 30 వ తేదీన వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ దేవత రామమోహనరావు ప్రారంభోత్సవం చేశారు. సభకు ప్రాతిపదిక విద్యా ఉపన్యాసకుడు శ్రీ పి. సూర్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు.

పదిరోజులపాటు జరిగే ఈ శిక్షణ తరగతులకు ప్రధాన నాయకుడుగా శ్రీ మేదపాటి సత్యనారాయణరెడ్డి, స్పీకర్ గా శ్రీ యస్. వి. సుబ్బారావు గార్లను ఎన్నుకొన్నారు. శ్రీ పి. సూర్యనారాయణమూర్తి క్యాంపు అధికారిగా వ్యవహరిస్తారు.

రాజకీయ పార్టీలకు ప్రవర్తన నియమావళి

మద్రాసు ప్రభుత్వం ప్రకటన

మద్రాసు, జనవరి 5—ఎన్నికల ప్రచారం, పోలింగ్, ఎన్నికలు సక్రమంగా, శాంతియుతంగా జరగడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రవర్తన నియమావళిని కాంగ్రెస్, కమ్యూనిస్టు, పి. ఎస్. పి స్వతంత్ర, ద్రవిడ మున్నేట్ర కజగం, జనసంఘ పార్టీలు ఇంకా రాష్ట్రంలోని తదితరపార్టీలు ఆమోదించాయని రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఒక ప్రకటనచేసింది. ప్రవర్తన నియమావళిలోని కొన్ని విషయాలను ఈ క్రిందనిస్తున్నాము:

వివిన్నకులాలు, వర్గాలు, జాతులు, మతాలవారిమధ్య విభేదాలను వైషమ్యాలను కానిచెచ్చే ఏ కార్యకలాపంలో ఏ పార్టీ జోక్యం కలిగించుకో కూడదు. ఇతర రాజకీయ పార్టీలను విమర్శించే సమయంలో వారి వారి విధానాలు, కార్యక్రమాలు గత చరిత్ర మొదలయిన వాటిని గురించే విమర్శలు చేయాలి కాని వైయక్తిక వ్యక్తులను గురించి చేయకూడదు

పోలీసులను విమర్శించడంకాని, వారి వేతనాల గురించి ఉద్యోగ విషయాల ప్రకటనలు చేయడం కాని చేయకూడదు. ఏ ఎన్నికల ప్రచారానికి తమ పదవిని వినియోగించుకోబోమని అధికారంలో ఉన్న పార్టీ హామీ ఇవ్వాలి. ఓట్లను పొందడానికి కుల, మత ప్రాతిపదికపై విజ్ఞప్తులు చేయకూడదు. ఎన్నికల అధికారులతో అన్ని పార్టీలు సహకరించాలి.

నాన్-గజిటెడ్ ఉద్యోగుల సంఘ వార్షికోత్సవం

జనవరి 7 వ తేదీ ఏలూరులో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, జనవరి 5—పశ్చిమగోదావరి జిల్లా నాన్-గజిటెడ్ ఉద్యోగుల సంఘ వార్షికోత్సవం ఏలూరులో "కళాక్షేత్రం" హాలులో జరపడానికి సన్నాహాలు జరుగుతున్నవి.

సభకు జిల్లా పెన్షను జడ్జి శ్రీ యం. రామమూర్తి అధ్యక్షత వహిస్తారని, జాయింట్ కలెక్టర్ శ్రీ కె. రంగరావు సభను ప్రారంభిస్తారని, సభలో పాల్గొనడానికి అన్ని తాలూకా కేంద్రాలనుంచి సంఘ ప్రతినిధులు రానున్నారని జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ కళా వెంకటరమణ తెలియపరస్తున్నారు.

రేపల్లె మునిసిపల్ కౌన్సిల్ బడ్జెటు

రేపల్లె, జనవరి 5—

రేపల్లె మునిసిపల్ కౌన్సిల్ తాలూకు 1962-63 సంవత్సరం బడ్జెటు, 1961-62 సవరణ బడ్జెట్లు డిసెంబరు 30 వ తారీకు జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆమోదింపబడినవి.

1962-63 సంవత్సరం ఆదాయం 3,37,820 లు, 1961-62 రివైజ్డు బడ్జెటు తాలూకు ఆదాయం 2,60 800 గాను రేటింది. దీనికిగాను 1962-63 సంవత్సరం ఖర్చులలో రోడ్ల మరమత్తు క్రింద 35,000.00 నెరవేరనీ విద్య క్రింద 46,610 00 లున్నూ, వైద్య సహాయంక్రింద 28 060 00 యున్నూ, పట్టణ పారిశుధ్యం ఖర్చుక్రింద 3,74,560.00 రూపాయలు ఆమోదింపబడింది.

వెల్‌కం క్రికెట్ పోటీలు

విజయవాడ, జనవరి 5—విజయవాడ స్టేడియం గ్రౌండ్స్‌లో ఈ నెల 31 వ తేదీన జరిగిన వెల్‌కం క్రికెట్‌పోటీ సెమిఫైనల్స్‌లో శ్రీరామా క్రికెట్ క్లబ్ ఏలూరు జట్టుపై మెట్రో క్రికెట్ క్లబ్ విశాఖపట్నం జట్టు 63 పరుగుల తేడాతో గెలుపొందింది.

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, జనవరి 4—సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రారు శ్రీ రఫత్ అస్‌ఫాక్‌ను శలవు పూర్తిచేసి తిరిగిరాగా హైదరాబాద్‌లో సహకార సంఘాల రిజిస్ట్రారు కార్యాలయంలో డిప్యూటి రిజిస్ట్రారుగా నియమించారు.

సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రారు శ్రీ ఎమ్. ఎస్. హనుమంతరావును, హైదరాబాద్‌లో ప్రాంతీయ సహకార సంఘాల ఆడిట్ అధికారిగా నియమించారు.

శ్రీ బి. యానాదయ్యను హైదరాబాద్‌లోని కేంద్ర సహకార సంఘాల శిక్షణ సంస్థలో అధ్యాపకుడిగా నియమించారు.

శ్రీ కె. ఎమ్. సిరాజుద్దీన్ సిద్దిక్వినీ నరసరావుపేటలో సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రారుగా నియమించారు.

ప్రస్తుతం శలవులో నున్న డిప్యూటి పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎస్. నరసింహమూర్తికి గత డిసెంబరు 18 వ తేదీ నుంచి ఎదిహారురోజులు జీతంపై శలవు మంజూరు చేశారు.

శ్రీ ఎమ్. ఎ. ఖాన్ శ[illegible]చి తిరిగి[illegible]రాగా నెల్లూరులో వ్యవసాయశాఖ డిప్యూటి డైరక్టరుగా నియమించారు.

డాక్టరు బి. రామచంద్రన్‌ను హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో ఆరోగ్యశాఖాధికారిగా నియమించారు.

అనంతపురం మునిసిపల్ ఆరోగ్యశాఖాధికారి డాక్టరు ఎ. వెంకటాచలంకు గత డిసెంబరు 5 వ తేదీనుంచి 30 రోజులు శలవు మంజూరుచేశారు.

డాక్టరు శకుంతల ఓబులరెడ్డిని నాంపల్లి (హైదరాబాద్) ప్రభుత్వ ఆసు

"కాంగ్రెసుకు దెబ్బతగిలితే, కాంగ్రెసువారిలోని విభేదాలవల్లనే"

ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయంలో ఏవో కొన్ని పొరపాట్లు నిజంగా జరిగినా, మనస్సులో పెట్టుకొనవలదని విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

ముందు వెనుకలు నిర్ణయించాలి. ఇందుకు ప్లానింగ్ మన కొక ఉత్తమ సాధనం. దేశంలోని అన్ని రంగాలు విజయవంతంగా కృషి చేయగలిగి వస్తుడే జాతి సామ్రాజ్యిక అభ్యున్నతిని మనము సాధించగలుగుతాము.

ఇండియా, దాని ప్రత్యేక సమస్యలు

"ఇండియాలో మనం దేశ సంపదను పెంపొందించుకోవాలన్న విషయం నిజమే కాని అదే మన ప్రధాన సమస్య కాదు. మన మొక వినూత్న సాంఘిక, ఆర్థిక వ్యవస్థను కూడా నిర్మించుకోవాలి. దేశ సంపద పెరిగినప్పుడు ప్రజలలోని అన్ని వర్గాల వారు భావిలో పాలుపంచుకోగలగాలి. ఆర్థిక అసమానతలు, వ్యత్యాసాలు సాంఘిక వ్యవస్థకు ఎప్పుడూ అనర్థములే. అవి నైతిక, నైతిక విరుద్ధములు. మనది ఇప్పుడు నవసమాజం. అందులో సమగ్రమైన జాతీయ కృషి ద్వారా ఆర్థికాభ్యున్నతిని సాధిస్తున్నాము. ఇట్టి సాంఘిక వ్యవస్థలో అసమానతలు మరింత అనర్థదాయకములు. అవకాశాలలోవున్న అసమానతలు తొలగించుకోవాలి వ్యత్యాసాలను కూడా రూపుమాపుకోవాలి. దేశంలోని అన్ని ప్రాంతాలు, ప్రజలలోని అన్ని వర్గాలు సమగంగా, సంఘటితంగా, సమానంగా పురోభివృద్ధి చెందడానికి ఇది అత్యంతావశ్యకం.

మనం సాధించిన విజయాలు

"మనము రెండు పంచవర్ష ప్రణాళికలను విజయవంతంగా పరిపూర్తి కావించాము. పూర్వపు వాటి ద్వారా మనము ఇంతవరకు సాధించామో, అద్యతనభావిలో మనము నిర్వహించవలసిన కృషి ఏమిటో పరిశీలించడానికి ఇదే తగిన సమయం. ఇంతవరకు సాధించిన విజయాలతోనే మనము సంతృప్తి పొందడం కూడదు అయితే, మన ముందు లక్ష్యం కోసం కృషి జరిపామో, దాన్ని మన మెంత వరకు సాధించగలిగామో క్షుణ్ణంగా మరింపు చేసుకోవడం అవసరం కాదు. అంతే కాదు. గత దశాబ్దాలలో ప్రధానమైన జాతీయ కృషి ద్వారా మనము సాధించిన విజయాలకు గర్వపడడంలో కూడా ఔచిత్యం లేదు. గడచిన పదేళ్ళలోను మనఆర్థికవ్యవస్థఅతివేగంతో పునర్నిర్మితమైనదనడంలో సందేహంలేదు మన భావి సాంఘిక, ఆర్థిక వ్యవస్థకు దృఢమైన పునాదులు వేశాము. మన దేశ మహోత్కృష్టధ్యేయాలను, ప్రధానలక్ష్యాలను అందుకొనడానికి మనము మహత్తర కృషిని జరిపాము.

"దేశ సమగ్ర ఆర్థిక, సాంఘిక పురోభివృద్ధికై ప్రణాళికాబద్ధంగా మనము తలపెట్టిన బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడంలో మనము మన విజయాలను సాధించాము. కర్షక ప్రజాకోటి శ్రేయస్సు కోసం మధ్య యుగంనాటి భూస్వామ్య విధానంలో విప్లవాత్మకమైన సంస్కరణలను ప్రవేశపెట్టాము. దేశవ్యాప్తంగా వ్యవసాయ విస్తరణ సంస్థలను నెలకొల్పాము. సహకార పద్ధతి పునరుజ్జీవనం సాధించాము. పబ్లిక్ రంగానికి అధిక ప్రాధాన్య మివ్వడం ద్వారా కీలకమైన భారీ పరిశ్రమలను అభివృద్ధి పరచాము పోషకమైన వద్దతి సమాజ స్థాపనకు పునాదులు వేశాము ప్రజలకు ఉద్యోగ అవకాశాలను పెంపొందించాము అంతే కాక, అన్నిటికంటె ముఖ్యంగా ఆర్థిక శక్తి వికేంద్రీకరణకై అనేక చర్యలను తీసుకొన్నాము. ప్రకృతి కారణాలవల్ల, కొన్ని సందర్భాలలో అంతర్జాతీయపరిస్థితుల వల్ల మనం ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొనవలసి వచ్చినప్పటికీ విజయమే అనుకోండి. కాని, మనము మొత్తం మీద సాధించిన ప్రగతిని పరిశీలిస్తే అది ప్రోత్సాహకరంగా వుండనడంలో సందేహం లేదు.

"వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధి సాధనకు ముఖ్యవనరమైన నీటిపారుదల, విద్యుచ్ఛక్తి, రవాణావంటి ప్రధాన పౌకర్యాలను చాలవరకు పెంపొందించుకోగలిగాము వ్యవసాయోత్పత్తులను నూటికి 41 వంతుల వరకు పెంచాము. ఆహారధాన్యాల ఉత్పత్తిని నూటికి 46 వంతులు హెచ్చించాము. సంఘటితమైన పరిశ్రమలలో ఉత్పత్తిని రెట్టింపుగా అభివృద్ధిపరచాము. పారిశ్రామిక రంగంలో పబ్లికీకరణం వాటాను నూటికి 15 వంతుల నుంచి 8.4 వంతులదాకా పెంచగలిగాము. ముఖ్యంగా ఉక్కు, బొగ్గు, ఖనిజాలవంటి కీలక పరిశ్రమలలో పబ్లికీకరణం పెట్టుబడులను అభివృద్ధిపరచాము.

లఘు పరిశ్రమల పురోగతి

"గ్రామీణ, లఘు పరిశ్రమలలో కూడా గణనీయమైన అభివృద్ధి సాధించాము విద్య సాంకేతిక శిక్షణ పౌకర్యాలు అపూర్వంగా విస్తరించాయి. పాఠశాలలు, ఆస్పత్రులు, వైద్యశాలల సంఖ్య విశేషంగా పెరిగింది ఆరోగ్యరక్షణ కృషి నిర్వహణలో సాధించిన అభివృద్ధి చాల గణనీయం. జనసంఖ్యేతరం 32 నుంచి 47.5 వరకు పెరిగింది. ఇది ప్రధానమైన, ప్రశంసార్హమైన విషయం అయితే, దాని ప్రభావాన్ని పూర్తిగా అవగాహన చేసికొని వుండకపోవచ్చు. కాని, ప్రజల జీవన పరిస్థితులు బాగుపడడానికి హామీనిచ్చింది. ఇదంతా జాతి లో అంతర్భాగంగానే, జాతి శ్రేయస్సుకు అనుగుణంగానే జరగాలన్న విషయాన్ని ప్రధానంగా భావించడం అవసరం ప్రతివర్గం తన ప్రాంతంవల్ల, తన భాషవల్ల అభిమానాన్ని కలిగివుండడం సహజం. అందులో తప్పు ఏమీ లేదు. అయితే, అది హద్దులోనే వుండాలి. మన ప్రాంతీయ, భాషాభిమానాలు దేశాభిమానం తర్వాతనేవని మనము భావించడం వివేకం కాగలదు. జాతి శ్రేయస్సు సాధనకు ఉత్తమంగా తోడ్పడగలిగినప్పుడే భాషా ప్రయుక్త రాష్ట్రాలు సార్థక్యం పొందుతాయి. కాని ప్రజలలో విద్వేషాలను రేకెత్తించి, జాతి ప్రతికూల శక్తులు ఉద్భవించడానికి అవి కారణభూతమయితే వాటిని అరికట్టాలి.

జాతీయ సమైక్య సాధన

"ప్రస్తుత సమయంలో దేశంలో సమైక్య భావాన్ని పెంపొందించడానికి ప్రధాన స్థానమివ్వడం అవసరం. ఒక జాతిగా మనకు గొప్ప చరిత్రవుంది. మన ప్రాచీన వైభవాన్ని పునరుద్ధరించుకోవాలి. మన కీర్తి ప్రతిష్ఠలను మరింత గా వ్యాపింపజేయాలి అలాంటి ప్రాంతీయ అభిమానాన్ని చంపుకోవాలని అనడం కాదు. వ్యభాషవల్ల ఆదరాన్ని కోల్పోవాలనికూడా కాదు. కాని సంకుచిత దృష్టితో, దురభిమానాలతో వ్యవహరిస్తే మొత్తం దేశానికే కీడు. ఇవి అంతరంగిక సమస్యలు. వాటిని సమసం, హరవర్పర సుహృద్భావాలతో, సమరస వైఖరితో మనమే పరిష్కరించుకోవాలి ప్రజలలో విద్వేషాలు పెచ్చుపెరగడానికి ఎన్నడూ అస్కారమివ్వకూడదు. అది ఎల్లప్పుడు హానికరం. ప్రపంచం సంక్షిప్తమైవున్న ప్రస్తుత సమయంలో అది మరింత అరిష్టదాయకం.

"ఏ భాష అయినా స్థానిక ప్రజల అభిమానాలకు ప్రతిబింబం కావచ్చు. ఒక విశిష్టమైన జీవన విధానానికి, దృక్పథానికి అది ఆలంబన కావచ్చు. ఒక ప్రాంతం సంస్కృతిని ప్రతిబింబించే భాషా వికాసాన్ని ప్రోత్సహించడం, పెంపొందించడం అవసరం. అయితే జాతీయ సమైక్యానికి ఎన్నడూ భంగం కలుగకుండా చూడాలి.

"దేశ పురోభివృద్ధికి ప్రధాన అటంకాలుగా పరిణమించగల కుల, భాషా, ప్రాంతీయ దురభిమానాల విషయంలో మనం నిరంతరం జాగరూకతతో వ్యవహరించాలి. ఇవి చాల చెడుశక్తులు అని. వాటిని నిర్మూలించడం అవసరమని ఇదివరకే ఎంతగానో చెప్పివుండవచ్చు, వ్రాసివుండవచ్చు; కాని వాటిని గురించి సర్వదా జాగరూకులై వుండడం అవసరం. గతంలో ఈ శక్తులవల్లనే ప్రధానంగా మన జాతి అధోగతి పాలైనదని మనము మరువరాదు. చరిత్ర నిరూపిస్తున్న సత్యం ఇదే కాని మనము చరిత్రనుంచి నేర్చుకొనవిధిగూడా ఇదే. అంటే అది చరిత్రలోనం కాదు. అది మానవ నైచ్యానికి చిహ్నం. ఇదే హెచ్చరికగా మనం భావించాలి. దేశచరిత్ర సమగ్ర పరిశీలనద్వారా ఎంతో పరిజ్ఞానాన్ని మనము పొందవచ్చు గతంలో మన జాతి పతనానికి జాతీయ సమైక్యం లోపించడం ప్రధాన కారణం, ఇది మన ప్రాచీన చరిత్రలో నిరూపిస్తున్న సత్యం. దీన్ని మన సమకాలిక పరిస్థితికి అన్వయం చేసికోవాలి అప్పుడే మన కీడ్లకు ఉజ్జ్వల భవిష్యత్తు ఉంటుంది.

"జాతీయ సమైక్యసాధన సమస్యపై ఇటీవల సమావేశాలు జరిగాయి. ఈ సమస్యను ప్రధానంగా భావించి, దాని పరిష్కారానికై కృషి చేయవలసిన అవసరాన్ని మన ప్రధాని ఈ సభలో స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనకు విద్య అత్యుత్తమ సాధనం. మన ప్రాచీన చరిత్రలోని ప్రధానఘట్టాలనిగురించి పాఠశాలలలో, కళాశాలలలో మన బాలబాలికలకు సక్రమమైన శిక్షణ నివ్వాలి.

"ఇండియాలో ప్రాచీన ప్రభుత్వాలు, సంఘాలు పతనం కావడానికి దారితీసిన పరిస్థితుల గురించి శాస్త్రీయంగా, నిష్పాక్షికంగా, సక్రమంగా విద్యాసంస్థలలో బోధనజరగాలి. మన ప్రాచీన చరిత్రను నిష్పాక్షికంగా, శాస్త్రీయంగా, పరిశోధన జరపవలసిన అవసరం ఇప్పటివలె ఇదివర కెన్నడూ ఏర్పడలేదు. విచ్ఛిన్నకరశక్తులపై పోరాడి, మహోన్నత నాగరికత దెసకు శాంతియుతంగా, స్థిరంగాపురోగమించడానికి విశిష్టమైన దారి క్రక శక్తులలో ఏవైతే ప్రోది చేయగలవో వాటిని మనము ఎన్నుకోవాలి. అవే మనకు మార్గదర్శకాలు కావాలి. అనుకుతంగా ఏమహోత్కృష్ట లక్ష్యాలవల్ల మనప్రాచీనులు ఉత్తేజితులైనారో వాటివల్ల శక్తివిశ్వాసాలను - మనము పెంపొందించుకోవాలి. మానవుని కార్యసిద్ధి పరిమిత మనడం విజ్ఞం. అంటే అతడు శూన్యంలో పనిచేయ లేడన్నమాట సాంఘిక పరిస్థితులు, వాతావరణ ప్రభావాలు-అంటే చారిత్రిక శక్తులు మన ప్రవర్తనను ప్రభావితం చేస్తాయి. కాని మనము ఏ లక్ష్యంకోసం కృషిచేసినా, మనము సత్య మేదో గ్రహించడం అవసరం. మనం సత్యశోధలో, దృఢ విశ్వాసంతో పాటుపడాలి మన జాతి భవితవ్యంపై విశ్వాసంతో, ధైర్యసాహసాలతో పురోగమి చాలి

"గడచిన దశాబ్దిలో గ్రామాభ్యుదయ పాదనకై మనము పెక్కు వ్యవసాయ సంస్కరణలను ప్రవేశపెట్టాము. అనేక రాష్ట్రాలలో భూసంస్కరణలను కచ్చితంగా అమలుపరచారు. ఇతర రాష్ట్రాలు వాటిని అమలుపరుస్తున్నవి. పట్టణ సంపదను విడిచిపెట్టి భూమి సంబంధమైన ఆస్తికి మాత్రమే గరిష్ఠ పరిమితిని నిర్ణయించడం సమంజసమా అన్న సమస్య నేడు మనకు ఉత్పన్నమైంది. పట్టణాలలో ధనాన్ని అమితంగా గడించినవారు వున్నారు

"గుత్తాధిపత్యం పోకడలు లేకుండా ఆర్థిక పురోభివృద్ధిని సాధించడం మన ప్రధాన లక్ష్యం. కొద్దిమంది చేతులలో ఆర్థిక శక్తి కేంద్రీకృతం కాకుండా చేయడం మన ముఖ్యాశయం. అభివృద్ధి చెందిన దేశ సంపదను ప్రజలలోని అన్ని వర్గాలకు పంచిపెట్టడం మన లక్ష్యం. అంటే ఆర్థిక, సాంఘిక వ్యవస్థలో హెచ్చుతగ్గులు లేకుండా అసమానతలను, వ్యత్యాసాలను తొలగించడం మన కర్తవ్య మన్నమాట ఈ లక్ష్యం దృష్ట్యా పట్టణ ఆదాయాలపై భూమిపైవలెనే గరిష్ఠపరిమితిని ప్రవేశపెట్టే సమస్యను పరిశీలించడం అవసరం. ఈ సమస్యను పరిష్కరించడానికి మనము చర్యలను తీసికొని తీరాలి. ఈ లక్ష్యం దృష్ట్యానే మన 1962 ఎన్నికల ప్రణాళికలో పట్టణ ఆదాయాలపై పన్నులు విధించడంతోపాటు ఇతర పద్ధతులద్వారా వాటిపై పరిమితులు విధించడం అవసరమని మనం స్పష్టం చేశాము నేడున్న ఆధిక ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించడానికి ఈ చర్య అవసరమని మనము సూచించాము. ఈ లక్ష్యం దృష్ట్యానే పన్నుల ద్వారానేకాక ఇతర మార్గాలద్వారా కూడా పట్టణ ఆదాయాలపై పరిమితులు ప్రవేశపెట్టాలనడం గమనార్హం.

రైతు సంక్షేమం

"మనది ప్రధానంగా కర్షక జాతి. మన దేశానికి వ్యవసాయమే ప్రధాన జీవనాధారం. భారత జాతీయ కాంగ్రెసు రైతు సంక్షేమానికి అంకితమైందనడం దాని ఉజ్వల చరిత్రయే ప్రబల తార్కాణం. కర్షక ప్రజాసేవకు అభివృద్ధికై మన మెన్నో విశిష్టమైన కార్యాలను నిర్వహించాము. ఇకముందు కూడా కర్షకులకు సేవచేయడానికి మనము కంకణధారులమైనాము. పారిశ్రామిక కార్మికులకి, వ్యవసాయ కూలీకి మధ్య ప్రస్తుతం వున్న పెద్ద వ్యత్యాసం అందరు గుర్తించినదే. వ్యవసాయ కూలీకి జబ్బుపడితే వెలవు సౌకర్యం లేదు. బోనసులు వుండవు. పారిశ్రామిక కార్మికులకు సంఘటితమైన ట్రేడ్ యూనియన్ వుంటుంది. కాని, వ్యవసాయ కూలీకి అట్టి భాగ్యం కూడా లేదు. వరదలు వస్తే, అధిక వర్షాలు కురిస్తే రైతే నిజంగా నష్టపడేది. ప్రభుత్వం అతనికి సహాయం చేసికొంతవరకు ఆదుకొంటుం దనుకోండి కాని, ఆ సహాయం స్వల్పం. అతనికి జరిగే నష్టం అంతకు ఎన్నో రెట్లు ఎక్కువగా వుంటుంది. పంటల భీమా పథకాన్ని ప్రవేశపెడితే రైతు తన శ్రమకు ప్రతిఫలం పొందుతుందని భావిస్తాడు. కాపున ఈ పథకం అత్యవసరం. దాన్ని గురించి ఆలోచించాలి. పంజాబ్ ఈ పథకాన్ని ప్రథమంగా ప్రవేశపెట్టడం చాల ప్రోత్సాహకరం. ఈ ప్రయోగ ఫలితాన్ని పరిశీలించాలి. క్రమంగా మొత్తం దేశానికి వర్తింపజేయాలి.

"అంతర్జాతీయ పరిస్థితి విషయంలో మనకు మన ప్రియతమ ప్రధాన మంత్రి చేయూత వుండడం మన అదృష్టం.

"ప్రపంచ దేశాలన్నింటితోను శాంతి, స్నేహాలతో మెలగాలని, సైనిక కూటాలలోను, ఒప్పందాలలోను చేరకూడదన్నదే మన దేశం అనుసరిస్తున్న వైదేశిక విధానం.

గోవా విమోచన

"గోవానుంచి పోర్చుగల్‌ను వెళ్ళగొట్టడం ద్వారా మనగడ్డపై వున్న వలసావశేషాన్ని తుడిచివేయడం మనకు చాలా ఆనందకరంగా వుంది వర్షాలుగు సంవత్సరాలుగా ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని మనం ప్రయత్నించాం.

"ఇది మనం స్వాతంత్ర్యం సంపాదించుకొనడానికి అవలంబించిన విధానం కు పూర్తిగా అనుగుణ్యంగా వుంది. అంతర్జాతీయ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న మన విదేశాంగ విధానాన్ని అనుసరించికూడా వున్నది.

"ప్రస్తుత ప్రచ్ఛన్నయుద్ధ వాతావరణంలో అట్టి పద్ధతిని అనుసరించడం మరింత అవసరం.

"గోవా విషయంలో పుదుచ్చేరి నుంచి ఫ్రాన్సు నిష్క్రమించినట్టు పోర్చుగల్ కూడా అక్కడి నుంచి శాంతియుతంగా వైదొలగ గలదని మనం ఆశించాము.

"పోర్చుగల్ అందుకు అంగీకరించక పోయినా దాని మిత్ర దేశాలు దానికి నచ్చచెప్పి మన భూభాగంపై అది అనుసరిస్తున్న హింసా విధానానికి స్వస్తి చెప్పించగలవని కూడా మనం అనుకున్నాము.

"అయితే ఇండియా విజ్ఞప్తిని పోర్చుగల్ తిరస్కరించింది. గోవా వలస ప్రాంతం కాదు, అది పోర్చుగల్ అంతర్భాగమేనన్న వితండవాదాన్ని అవలంబించింది.

"దీనివల్ల ఆద్యతన భావిలో పోర్చుగల్ లేకుండాపోయింది. ఇది ఇలా వుండగా భారతీయుల ఓర్మి కాస్తా అడుగంటిపోయింది.

"పోర్చుగల్ వైఖరి కారణంగా ఆఫ్రికాలోని దాని వలసలలో సంక్షోభం మరింత ఎక్కువైంది.

"అసలే విషమించిన పరిస్థితిని గోవా పరిహద్దులో మనపై దురాక్రమణ జరపడం ద్వారా పోర్చుగల్ మరింత విషమం చేసింది.

"గోవా ప్రజలను మరింత అణచివేయడం జరిగింది. వీటన్నిటివల్ల ఇండియా ప్రభుత్వానికి వెంటనే చర్యతీసుకొని నాలుగు శతాబ్దాలుగా విడిపడివున్న గోవాను తిరిగి మాతృభూమిలో విలీనం చేయడం తప్ప మార్గాంతరం లేకపోయింది.

"గోవా విమోచన భారతీయులందరికి అమిత సంతృప్తిని కలిగించింది.

ఆఫ్రికా ప్రజల జాగృతి

"గత సంవత్సరంలో ఆఫ్రికా దేశాలు మరింత జాగృతమయ్యాయి. ఆఫ్రికా ప్రజలలో స్వేచ్ఛా వాంఛ నానాటికీ పెరుగుతున్నది అనతికాలంలోనే వలస తత్త్వాన్ని శాశ్వతంగా సమాధిచేసే విధంగా అంతర్జాతీయ పరిస్థితులు మారగలవని మనం దృఢంగా విశ్వసించవచ్చు.

"కాంగో-కటాంగాల సంఘటనలు, ఈ సమస్యల విషయంలో మనం, మన న్యాయాలు నిర్వర్తిస్తున్న పాత్రవల్ల మనకు అంతర్జాతీయ సౌభాతృత్వంలో నమ్మకమున్నదని. ప్రచ్ఛన్నయుద్ధం వీలైనంత త్వరలో అంతం కావాలని మనం వాంఛిస్తున్నామని స్పష్టమౌతున్నది.

"వాతావరణాన్ని కలుషితంచేస్తు రష్యా అమెరికాలు తిరిగి అణ్వస్త్ర పరీక్షలను ప్రారంభించడం శోచనీయం. ఈ దేశాలు వీటి ప్రమాదాన్ని గుర్తించగలవని ఆశిద్దాం

జాతీయ పురోభివృద్ధి

"ఇది ఎన్నికల సంవత్సరమని అంటున్నారు. ఎన్నికలు ప్రధానమైన విషయమే కాని ఎన్నికలు వస్తుంటాయి, పోతూ వుంటాయి. జాతి మాత్రం పురోగమిస్తునే వుంటుంది.

"మన జాతీయ జీవనంలో ఎన్నికలు అప్రధానమైన సంఘటన. వాస్తవంగా యోచించేవారికి అర్థికాభివృద్ధి, అధికార వికేంద్రీకరణ, సాంఘిక పరివర్తన కార్యక్రమాలలో పాల్గొనడం క్షణికమైన ఎన్నికల పోరాటంలో పాల్గొనడంకంటె ఎక్కువ ఉత్తేజకరంగా వుంటుంది.

"అతి ప్రాచీనమైన, సుస్థిరమైన భారత జాతీయ కాంగ్రెస్ స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత కల్లోల పరిస్థితులలో ప్రభుత్వాన్ని సక్రమంగా నడుపుకుంటూ వస్తున్నది. కాంగ్రెస్‌పార్టీపై చారిత్రాత్మక కర్తవ్య నిర్వహణ బాధ్యత వుంది.

"మనకు ఎవ్వరితోను వైరం లేదు పైగా మన ప్రజాస్వామ్యం పురోభివృద్ధిచెందే వాతావరణం సృష్టించడానికి ఇతర పార్టీలు కృషిచేయడాన్ని మనం హర్షిస్తాం.

"కాని కొన్ని పార్టీలు అనేక సంవత్సరాలక్రితమే బూజుపట్టిన విధానాలను, అభిప్రాయాలను ప్రకటించడం నాకు బాధకరంగా వుంది. ఆ పార్టీలు కనీసం ఒక శతాబ్దం వెనుకబడివున్నాయి.

"మనం అనుసరిస్తున్న ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని వ్యతిరేకిస్తున్న స్వతంత్రపార్టీ గురించి నేను ముఖ్యంగా ప్రస్తావిస్తున్నాను

"మనం ఇప్పుడు వున్న పరిస్థితులలో పారిశ్రామికులుకు, వ్యాపారులను తమ ఇష్టం వచ్చినట్టు వ్యవహరించనిస్తే మన ఆర్థిక వ్యవస్థ సంపూర్ణంగా నాశనం కాగలదు.

"అనేక రాష్ట్రాల, ప్రాంతాల అవసరాలను సక్రమంగా తీర్చడం కష్టమే. కాని ఈ విషయంలో వ్యక్తులకు స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశ మిస్తే మన ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుంది.

"దీని వలన పారిశ్రామిక రంగంలో అవాంఛనీయమైన పోటీ ఏర్పడుతుంది కొన్ని రంగాలను అలక్ష్యం చేయడం జరుగుతుంది. జాతీయాభివృద్ధిలో పెరుగుదల వుండదు.

"మన జాతీయాభివృద్ధికి పునాదులై ప్రాథమిక, అత్యవసర విషయాలను పూర్తిగా విస్మరించడం జరుగుతుంది.

"దేశంలోను వివిధ ప్రాంతాలు సమంగా అభివృద్ధి చెందాలని వెనుకబడిన ప్రాంతాలు ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి వల్ల కలిగే ఫలితాలను పొందేటట్లు చూడాలని కాంగ్రెస్ పార్టీ కోరుకున్నది. ఎన్నికల ప్రణాళికలో ఈ విషయాన్ని ఉద్ఘాటించడం జరిగింది.

"జాతీయ ప్రణాళికలద్వారానే ఇది సాధ్యం కాగలదు.

"వెనుకబడిన ప్రాంతాల సమానాభివృద్ధి లక్ష్యాన్ని దృష్టిలో వుంచుకొని ప్రయివేటు పబ్లిక్ రంగాలలో కొత్త పరిశ్రమలు నెలకొల్పేటప్పుడు ఈ సూత్రాన్ని అనుసరించాలంటే ఇండియా కంతకు కేంద్రీకృతమైన ప్రణాళికా కార్యక్రమం వుండాలి

"ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి జరగకపోతే ధనవంతులు మరింత ధనవంతులౌతారు, పేద ప్రజలు మరింతగా పేదలౌతారు. ఇటువంటి పద్ధతిని ఇండియాలో అమలు జరపాలని పదాలోచన పరుడైన ఏ వ్యక్తి భావించడు. కాని స్వతంత్రపార్టీ అటువంటి విధానాన్ని అమలుపరుస్తానంటున్నది. ఈ పార్టీని మాజీ మహారాజులు జమీందారులు తప్ప అన్యులెవ్వరూ బలపరచడంలేదు. అది వివిధ లక్ష్యాలుగల పార్టీలతో ఎన్నికల పొత్తు పెట్టుకుంటున్నది. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో ఇటువంటి అభివృద్ధి నిరోధకమైన పార్టీలను భాధ్యతతో ఎదుర్కొనగల కష్టమైనవని. ఆ పార్టీ ఒక శతాబ్దం వెనుకబడివున్నది, అది చిరకాలం క్రితం బూజుపట్టిన అభిప్రాయాలను పట్టుకొని వ్రేలాడుతున్నది. అది అప్పుడే పుట్టిన శిశువు వలెవున్నది. దానిలో జీవం కనిపించడంలేదు. వృద్ధి పొందే శక్తి కనిపించడంలేదు. అందుచేత దానిని కాంగ్రెసు పార్టీకి తీవ్ర ప్రత్యర్థిగా పేర్కొనడానికి వీలులేదు. వచ్చే ఎన్నికలలో చోటర్లు ఆ పార్టీకి ఈ విషయం అవగతమయేటట్టు చేస్తారని ఆశిస్తున్నాను.

కాంగ్రెసులో వివాదాలు

"ప్రజలు ఇంతముందుకంటె అధిక సంఖ్యలో కాంగ్రెసు అభ్యర్థులను ఎన్నుకొంటారని విశ్వసిస్తున్నాను. కాంగ్రెసు సర్వదా జాతీయ ప్రయోజనాన్నే కోరుకున్నది. ఇప్పుడుకూడా కాంగ్రెసు చేయూత దేశాభివృద్ధికి అత్యంతావశ్యకం. మతవర్గాలు, అభివృద్ధిరోధక వర్గాలవల్ల కాంగ్రెసుకు తీవ్ర ప్రతిఘటన అంటూ వుంటుంది. ఒకవేళ ప్రతిఘటన అంటూవస్తే అది కాంగ్రెసువాదులు పరస్పరం నిందించుకొనడంవల్ల వస్తుంది వాస్తవ పరిస్థితిని గుర్తించ నిరాకరించినందువల్ల ఏమీ సాధించలేమనే విషయం గమనించి నేను ఈ విధంగా నిష్కర్షగా చెబుతున్నాను. అప్రియకరమైన సమస్యలను బహిరంగంగా ఎదుర్కొని, పరిష్కరింపయత్నించడం అత్యంతావశ్యకం. అందుచేత కాంగ్రెసు వాదులంతా తగాదాలను విస్మరించి కాంగ్రెసు ఆశయాల సాధనకు కృషి చెయ్యాలని కాంగ్రెసు అధ్యక్షుణ్ణి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అసెంబ్లీ లేక లోకసభ పోటీ చెయ్యడానికి తమకు టికెట్ లభించలేదని కొందరు అసంతృప్తి చెందివుండవచ్చు. పరిమిత స్థానాలకు అనేక పరభాష్తులు వున్నప్పుడు అందరినీ సంతృప్తిపరచడం సాధ్యంకాదనే విషయం గుర్తించాలి.

"అభ్యర్థుల నిర్ణయం విషయంలో సాధ్యమైనంత నిష్పాక్షిక దృష్టిని ప్రదర్శిస్తున్నాము ఎంతోమంది అభ్యర్థులను స్వల్ప వ్యవధిలో నిర్ణయించ వలసివున్నందువల్ల అక్కడక్కడ చిన్న పొరపాట్లు జరిగి వుండవచ్చు. కనుక కాంగ్రెస్‌వాదులంతా ఈ విషయం పట్ల ఉదాత్తంగా వ్యవహరించి, తగాదాలను విస్మరించి సమైక్యంగా వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు విజయానికి తోడ్పడవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను. మనం కనుక ఈ విధంగా ప్రవర్తిస్తే మతవాదపక్షమైన జనసంఘం కాని, అభివృద్ధి నిరోధకమైన స్వతంత్రపార్టీ కాని, విదేశాదర్శాలను పాటించే కమ్యూనిస్టుపార్టీ కాని కాంగ్రెసుకు తీవ్ర ప్రత్యర్థి కాజాలదు. కాంగ్రెసు వాదులంతా తమ పార్టీకి అండగా నిలబడి అధిక సంఖ్యలో అభ్యర్థులు ఎన్నిక కావడానికి తోడ్పడవలసిందని విజ్ఞప్తిచేస్తున్నాను.

"మరి రెండు మాటలుచెప్పి నా ప్రసంగం ముగిస్తాను. నేను కాంగ్రెసు అధ్యక్షునిగా వుండడం నాకు అమూల్యానుభవం కలిగించింది. ఈ పదవిని (ఆ అర్హత నాకు లేదనుకొంటాను) నా కివ్వడం పెద్ద గౌరవంగా భావిస్తున్నాను ఈ పదవిని నిర్వహించిన కాలం నా జీవితంలో అమూల్యమైన కాలంగా భావిస్తున్నాను. ఈ విధంగా నాకు ఔన్నత్యం కల్పించిన కాంగ్రెసుకు నేను కృతజ్ఞత తెలుపుతున్నాను.

"గొప్ప ప్రజాసేవకుడైన నంజప్ప నేటి కల్లోల పరిస్థితి వుంటే మన సమస్యల పరిష్కారానికి అత్యంత సహాయకారిగా వుండేవారు. ప్రపంచ మహా రాజకీయ వేత్తలలో ఒకరైన ప్రధాని నెహ్రూ రాజ్యతంత్రాన్ని నడిపిస్తూ వుండడం మన మహాదృష్టం. గోవా విషయంలో ఆయన తీసుకొన్న చర్య, భారత పరిహద్దుల రక్షణ బాధ్యతను ఆయన ఎంత జాగ్రత్తగా నిర్వహిస్తున్నారో స్పష్టపడింది."

"గత పన్నెండు సంవత్సరాల నుంచి ఆయన భారత దేశాన్ని అత్యంత సామర్థ్యంతో నడిపిస్తూ వుండడం మన మహదాభ్యాగ్యం భావిస్తున్నాను. మనకు ఇదే విధంగా ఆయన సహాయ సలహాలు లభించడానికి ఆయనకు దీర్ఘాయుస్సు ఇవ్వమని మన మందరం భగవంతుని ప్రార్థించుదాము. ఆయన నుంచి ప్రేరణపొంది దేశ సౌభాగ్యానికి నిర్విరామంగా కృషి చేయవలసి వున్నది. దేశసేవ చేయడంకంటె జీవితంలో ఆనందదాయకమైనది. పవిత్రమైనది మరొకటి లేదు. మనమంతా భారత పుత్రులమని గ్రహించి విభేదాలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవాలి; అంతేగాని ఉద్రేకాలకు లోను కారాదు. మన మంతా సమైక్యంగా స్నేహ, సుహృద్భావాలతో మెలగాలి."

జైహింద్!

స్వాగతోపన్యాసం

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ జగజీవన్ రామ్ స్వాగతోపన్యాసం:

"దేశాన్ని కొత్త సమస్యలు ఎదుర్కొంటున్న, ఈ తరుణంలో కాంగ్రెసువాదులు సమైక్యంగా, ఆత్మ విశ్వాసంతో పుడవలసిన అవసరం ఎంతైనా వుంది. కుల, మత, వర్గ రహిత సామ్యవాద వ్యవస్థను నిర్మిస్తున్న సందర్భంలో రానున్న ఎన్నికలకు ప్రముఖ స్థానం వుంది,

"మానవత్వాన్ని సంకుచిత పరస్తున్న కుల, మత, వర్గ, ప్రాంతీయ ధోరణుల నుంచి మనం బయటపడాలి స్వార్థపరులు పన్నాళ్ళు మనం ధైర్యంతో ఎదుర్కొనాలి

"సామ్యవాద శక్తులకు వ్యతిరేకంగా ధైర్యసాహసాలతో పోరాడిన గోవా స్వాతంత్ర్యయోధులకు శుభాకాంక్షలు అందజేస్తున్నాను. నవభారతంలో నవగోవాను నిర్మించడానికి మాలో చేరవలసిందిగా గోవన్లను ఆహ్వానిస్తున్నాను.

"ఈ మహాసభ జరుగుతున్న రాష్ట్రంలో జనక, యాజ్ఞవల్క్య, విశ్వామిత్ర, సీత, సంగమిత్ర, బుద్ధ, మహావీర, అశోక, చంద్రగుప్త, షేర్షా, గురుగోవిందసింగ్, శువ్వారసింగ్, అమరసింగ్, మయూర్ హల్, బ్రజ్ కిశోర్ ప్రసాద్ వంటి మహా మహులు ఉద్భవించారు.

"ఈ మహాపథకు హాజరైన ప్రతినిధుల పైన ఇండియాలో ప్రజాస్వామ్యం భవిష్యత్తు ఆధారపడి వుంది. ఇక్కడ కూడుకున్న మనకు అలనాటి వైశాలినగర వైభవం మనస్సులో మెదులుతుంది. మగధరాజుల శౌర్యం మన చెవులలో మారుమ్రోగుతుంది."

"గంగానదికి అవల క్రీస్తు పూర్వం ఏడు శతాబ్దాల క్రితం ఉజ్జయినీ రాజుల సాంప్రదాయాలు నవీన యుగానికి చెందిన వారికి కూడా ఉత్తేజం కలిగిస్తున్నాయి.

"ప్రపంచంలో మొట్టమొదటిసారిగా అహింసను ప్రబోధించిన అశోకచక్రవర్తిని దర్శించే భాగ్యం అలనాటి పాట్నా ప్రజలకు కలిగింది.

"గయ, ఒకప్పుడు సర్వందా విశ్వవిద్యాల

"ప్రస్తుత ప్రపంచానికి సోషలిజమే శరణ్యం"

పాత ఫ్యూడల్ విధానాన్ని తిరిగి స్థాపించడం అసాధ్యమని విషయనిర్ణాయకసభలో ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

శ్రీకృష్ణపురి, జనవరి 4—

సోషలిజం లేనిదే ప్రస్తుత ప్రపంచం మనజాలదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ స్పష్టంగా ప్రకటించారు.

కాంగ్రెస్ విషయ నిర్ణాయకసంఘం సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ, ప్రస్తుత ప్రపంచానికి సోషలిజమే శరణ్యమని, దానికి తిరుగులేదని ఖచ్చితంగా చెప్పారు. "ఏవిధమైన సోషలిజం అంటే అది వేరేవంగతి, దేశ దేశానికి దాని స్వాభావ్యం మారవచ్చును. కాని పురాతన ఫ్యూడల్ పద్ధతి ఇక కొనసాగజాలదన్న విషయం నగ్నసత్యం. ఈ ప్రపంచంలో ఎక్కడా పనాతన పద్ధతి ఉండడాన్ని ప్రస్తుత యుగం సహించజాలదు" అని ఆయన అన్నారు.

దేశ కార్యాల నిర్వహణ విషయంలో అన్ని పార్టీలతో కాంగ్రెస్‌పార్టి రాజీకుదుర్చుకోవాలని కాంగ్రెస్ వత్తుడు శ్రీ కమల్ నయన్ బజాజ్ చేసిన సూచనను ప్రధాని నెహ్రూ తిరస్కరించారు. "ఇదొక చోద్యమైన సలహా. మతసంబంధమైనటువంటి విప్లవాత్మకమైనటువంటి పార్టీలతో, స్వతంత్రపార్టీతో రాజీజరగదు" అని ఆయన స్పష్టపరిచారు.

స్వతంత్రపార్టీ, తదితర మత సంబంధమైనపార్టీలతో రాజీ కుదుర్చుకోవాలనుకొన్న కాంగ్రెస్‌వాదులు తమతమ మూటాముల్లెన వర్దుకొని కాంగ్రెస్ పార్టీని విడనాడి, మరొక పార్టీలో చేరవచ్చునని ప్రధాని నెహ్రూ ఆదేశించారు.

ఫ్యూడల్ విధానమయిన జాగీర్దార్ పద్ధతిని పునః ప్రవేశపెట్టడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

ఈ కారణంచేతనే భారతదేశం సోషలిజం మార్గాన్ని చేబట్టినదని, కాని ఏ సోషలిజం సిద్ధాంతవేత్తనీ మనం అంగీకరించలేదని, కఠినమైన ఏ సూత్రాన్ని మనం చేబట్టలేదని ప్రధాని నెహ్రూ విస్పష్టం చేశారు. మనం సోషలిజాన్నే ఆమోదించామని, ప్రజల అభిరుచుల కనుగుణంగా అది అభివృద్ధి చెందుతుందని, అది సుమెత్తనిదని ఆయన అన్నారు.

మతవాదపార్టీలతో పొత్తు: నెహ్రూ హెచ్చరిక

స్వతంత్రపార్టీ నాయకులు పురాతన కాలంలో నివసిస్తున్నారని, పెట్టుబడిదారీ విధానానికి మూలపీఠమైన అమెరికాలో కూడా సోషలిజం వైపుకే మొగ్గు ఉన్నదన్న సంగతిని వారు గుర్తించలేకున్నారని ప్రధాని నెహ్రూ చెప్పారు. భారతప్రభుత్వంకన్న అమెరికా ప్రభుత్వం ప్రైవేటు పరిశ్రమలపై మరింత కఠిన నిబంధనలు అమలు పరుస్తున్నదన్న విషయాన్నికూడా స్వతంత్ర పార్టీనాయకులు గుర్తించలేక పోతున్నారని ఆయన అన్నారు. ఇకపోతే అమెరికాలో ప్రభుత్వరంగంలో పరిశ్రమలు మాత్రం ఎక్కువగా ఉన్నవన్నారు.

ప్రతి విప్లవాత్మక చర్య కొంతమంది ప్రజల ప్రయోజనాలకు హాని కలిగిస్తుందని, కాని అధిక మెజారిటీ ప్రజలకు ఉపయోగపడే విప్లవాత్మక చర్యను తీసుకోవచ్చునని అలా జరగనివక్షంలో విషమ సమస్యలు ఉత్పన్న మవవచ్చునని ప్రధాని నెహ్రూ అన్నారు.

బ్రిటన్‌లో జరిగిన రౌండుటేబుల్ సమావేశంలో మహాత్మాగాంధీ చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ "గాంధీజీ ఉపయోగించిన పరిభాషలు నాకు గుర్తులేవు. అయినా భారతప్రజల పురోగతికి అడ్డంవచ్చినదానినీ దేనినయినా పూచికపుల్లతో అవలకు నెట్టివేయాలని ఆయన చెప్పారు" అని ప్రధాని నెహ్రూ అన్నారు.

"మానసిక విప్లవం" తేవడానికి జరిగే చర్యయే భారతదేశంలో నిజమైన విప్లవమని. పురాతన ఛాందసాలనుంచి ప్రజల మనస్సులను పునరుద్ధరింపవలియాలని, ఆధునిక యంత్రయుగంలో ప్రజలను ప్రవేశపెట్టడానికి ఇదొక్కటే మార్గమని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌ను వ్యతిరేకించే ఏ పార్టీతోనూ రాజీకుదరదని ఆయన చెప్పారు. "మన విధానాలను, ప్రేమాభిమానాలతో ప్రజలకు విడమరచి చెప్పాలి. మనపై వ్యతిరేకతను దృఢ నిశ్చయంతో ఎదుర్కొనాలి" అని ఆయన అన్నారు.

భారతదేశం భావిని రూపొందించే మహత్తరమైన యాత్రకు 43 కోట్ల భారతీయులను కొనిపోవడమే కాంగ్రెస్ ఆశయమని ఆయన వివరీకరించారు. తన ప్రజలను ముందంజవేయించడానికి ఇండియా ఏనాడూ ఈయాత్రను చేపట్టలేదని అన్నారు. "భారతదేశం అదృష్టానికి మనమే ప్రతినిధులం, దాని భావి కర్తలం కూడా మనమే ఈ విషయాన్ని కొంతకాలంపోయినతర్వాత కవులు, చరిత్రకారులు వ్యర్థాక్షరాలతో లిఖిస్తారు" అని ప్రధాని నెహ్రూ అన్నారు.

"వింత తమాషా స్వతంత్ర పార్టి"

స్వతంత్రపార్టీ విధానాన్ని, కార్యక్రమాన్ని విమర్శిస్తూ సనాతనాన్ని పునరుద్ధరించాలని, ప్రతిమార్పును వ్యతిరేకించాలని ఈ పార్టీ కోరుతున్నదని, కాంగ్రెస్‌ను తెగనాడడమే దాని ప్రధాన కర్తవ్యమని ఆయన చెప్పారు

"భారత స్వాతంత్ర్య పోరాటంలోనే నా యావత్ జీవితాన్ని గడిపింది. ప్రజాజాగీర్దార్ల విధానాన్ని మన గుండెలమీద కూర్చోబెట్టాలన్న వాదనను అంగీకరించడానికికాదు. నేనూ, భారతప్రజలు స్వాతంత్ర్య సమరంలో పోరాటం జరిపింది తడిగుడ్డతో గొంతుకకోసే ఈ పనాతన పద్ధతిని పునరుద్ధరించడానికి కాదు" అని ప్రధాని నెహ్రూ ఉద్వేగంతో అన్నారు.

స్వతంత్రపార్టీ, 15 వ శతాబ్దిలో జీవించే వింత బోపీలు, కిరీటాలు కదంబమని, అదొక "వింత తమాషా" అని ఆయన అన్నారు.

గడియారం ముల్లును పూర్తిగా వెనుకకు తిప్పినట్టుగా గత 75 ఏండ్లనుంచి సాధించిన వాటిని పునర్వ్యవస్థీకరించాలని స్వతంత్రపార్టీ కోరుతున్నదని, తాము పేర్గొంచిన మల్లయోధులుమని ఆ పార్టీ వత్తులు తలుస్తున్నారని కాని వారంతా ఒక మూల కూర్చుని కాంగ్రెసును తెగనాడుతున్నారని శ్రీ నెహ్రూ చెప్పారు. "కాంగ్రెస్ ఏకాయతి లేనిది" అని స్వతంత్రపార్టీ నాయకులు చిలక పలుకులు పలుకుతున్నారని ఇది భలే వింత తమాషా అని ఆయన అన్నారు.

ఇండియాలో కాంగ్రెసు నశనమవ్వాలని పొలికేకలు వేయడం తప్ప స్వతంత్ర పార్టీ నాయకులకు ఇంకేమీ చేతకాదని, భారత ప్రపంచంలో స్వతంత్రపార్టీకి సంబంధమే లేదని, దాని నాయకులు ఏ శతాబ్దివారో (15 వ శతాబ్దివారో లేక 19 వ శతాబ్దివారో) అగమ్య గోచరమని, భారతదేశంలో ఎక్కడనుంచి ఇది మొలకెత్తినదో తనకు తెలియలేదని ప్రధాని నెహ్రూ అన్నారు.

స్వతంత్రపార్టీ నాయకులెవరైనా విమర్శాత్మకమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చితే తనకేమీ అభ్యంతరం లేదని, కాని వారి విధానమంతా కాంగ్రెస్‌ను విమర్శి చడమేనని ఆయన చెప్పారు.

ప్రపంచం వారి ఆశయాల కనుగుణంగా నడవడం లేదనే స్వతంత్రపార్టీ నాయకులు కాంగ్రెసును దూషిస్తున్నారని అటూ ఈ స్వతంత్రపార్టీ ఏ రకమైన జంతువని ప్రధాని నెహ్రూ ప్రశ్నించారు. "టోపీలు, కిరీటాలు, తలపాగాల వింత తమాషా" అని ఆయన చెప్పారు.

బీహార్‌లో స్వతంత్రపార్టికి చెందిన రాజాలు, మహారాజాల జీపుకార్లు దేశమంతా షికార్లుచేస్తున్నవని, జీప్‌కు ఓటు లేకపోవడం ఒకందుకు మంచిదే అయినదని ఆయన చెప్పారు. స్వతంత్రపార్టీ నాయకులు ఏదో చేయబోయి అది మరచి జీపుకార్లలో తిరుగుతున్నారని ఆయన అన్నారు.

మత విషయక పార్టీలతో, స్వతంత్ర పార్టీ వంటి వాటితో కాంగ్రెస్‌ను పొత్తు కలపుకోమనడం చంద్రుని ప్రకాశం వంటిదని చెబుతూ, "భారతదేశ పతనానికి దారితీసే వాటికి ప్రాతినిధ్యం వహిస్తున్న వీటితో నేను ఎలా రాజీకుదుర్చుకోను? అని ప్రధాని నెహ్రూ అడిగారు.

"భారత ప్రజల దుర్బలత్వంవల్లే బ్రిటన్ ఇండియాను పరిపాలించ గలిగింది. చరిత్ర దృష్ట్యా మీరీ విషయాలను పరిశీలించండి. కాని స్వతంత్రపార్టీ మార్గం అది కాదు. ఇతరులను దూషించి ద్వేషించడమే దాని పని" అని ఆయన అన్నారు.

ప్రస్తుత ప్రపంచాన్ని, ప్రస్తుతభారతదేశాన్ని తెలుసుకోవడమే ప్రథమ కర్తవ్యమని చెబుతూ, ప్రపంచంలో అనేక శక్తులున్నవని, మనం వీటిని పరిశీలించి వేటిని సమర్థించాలో వేటిని వ్యతిరేకించాలో నిర్ణయించుకోవాలని ఆయన చెప్పారు.

భారతదేశం బలహీనంగా ఉండడంవల్ల బ్రిటిష్ సౌర్వభౌమాధికారం ఇక్కడ రెండు వందల సంవత్సరాలు మన గలిగినదనని చెబుతూ, ప్రస్తుతం ఉన్న దుర్బలత్వాన్ని కాక రెండు శతాబ్దాల క్రితం ఉన్న బలహీనతను కూడా నేడు మనం పరిశీలించవలసిన అవసరం ఉన్నదని ప్రధాని అన్నారు.

కులతత్వంపై విమర్శ

భారత దేశంలో కులతత్వం ఒక మహమ్మారని. అది ఈ భూమిపై ఉన్నంతవరకు నిజమైన జాతీయత ఉండజాలదని, గతంలో భారతదేశ వినాశనానికి దారితీసిన దీ కులతత్వమేనని ప్రధాని నెహ్రూ చెప్పారు.

ప్రేక్షకులు అనందాతిరేకంతో హర్షధ్వానాలుచేయగా "మీ రా హర్షధ్వానాలుచేయడం చాలదు! ఈ కులతత్వాన్ని మీరు పూర్తిగా అర్థంచేసుకోవాలని" శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

హిందూ రాష్ట్రం కావాలని కొన్ని మత విషయక పార్టీలు వాంఛిస్తున్నాయని, ఇది నిజమైన జాతీయత కాదని, సంకుచితత్వమేనని, హిందూరాష్ట్రం, ముస్లింరాష్ట్రం, సిఖ్ రాష్ట్రం, క్రిష్టియన్ రాష్ట్రం మొదలైనవి జాతీయత కాదని ఆయన స్పష్టపరచారు.

"నే నిలాంటి మత విషయక పార్టీలతో ఎలా రాజీ కుదుర్చుకోను? నే నలాంటి పని చేయను చేయలేను (హర్షధ్వానాలు)" "భారత దేశాన్ని దుర్బలపరచి, వినాశనానికి దారితీసే విషయాలు ఈ పార్టీలలో ఉన్నందువల్లే వాటితో నేను రాజీ చేసుకోలేను" అని ఆయన విస్పష్టంగా చెప్పారు.

బీహార్‌లోని కొంతమంది సులభంగా అధైర్యానికి లోనవుతున్నారని చెబుతూ, కాంగ్రెస్‌కు అత్యధికమెజారిటీ రానివక్షంలో స్వతంత్రపార్టి వంటి వాటితో పొత్తు కుదుర్చుకోవాలని వారు సూచనలు చేస్తున్నారని ప్రధాని నెహ్రూ చెప్పారు.

తమ మూటా ముల్లెను వర్దుకొని కాంగ్రెస్‌నుంచి తొలగి స్వతంత్రపార్టీలో చేరవలసిందిగా వీరికి నేను తెలియచెప్పానని వీరికిక్కడ స్థానం నేడుగాని, రేపుగాని, మరేనాడూ ఉండబోదని (కరతాళ ధ్వనులు) ఆయన అన్నారు.

పాట్నా జనాభా మూడులక్షలేనని చెబుతూ, కాంగ్రెస్ మహాసభ జరుగుతుండడంవల్ల ప్రస్తుతం ఇక్కడ ఏబి లక్షలమంది ప్రజలు ఉన్నారని ఆయన చెప్పారు "వీరంతా ఇక్కడకు ఎందుకు వచ్చినట్టు? నాయకులిని, సమావేశాన్ని చూద్దామనే వారందరూ వచ్చారన్నది సత్యం.

నేను దానికి అంగీకరిస్తున్నాను. వారి రాకకు పైకారణం కాక వేరొకటి ఉంది. కాంగ్రెస్‌పార్టీకి, వీరికి మధ్య అవ్యాజానుబంధం ఉండడంవల్ల కాంగ్రెస్‌పార్టీయే ఈ ప్రజలందరిని ఇక్కడకు తీసుకువచ్చింది" అని ప్రధాని నెహ్రూ అన్నారు.

పెట్టుబడిదారి విధానాన్ని గురించి, సోషలిజం, కమ్యూనిజాల్ని గురించి ప్రజలు మాట్లాడుతుంటారని చెబుతూ వాటి వెనుక సంయుక్తమైన విషయాలు, కష్టించి చేయవలసిన కృషి ఉన్నదని ప్రధాని నెహ్రూ చెప్పారు. ఇవన్నీ యంత్రాన్ని ఆరాధించేవని, కమ్యూనిస్టు ఫిజిక్స్ అంటూ, కాపిటలిస్ట్ కెమిస్ట్రీ అంటూ ఏవీ కావని ఆయన అన్నారు.

ఒకప్పుడు సోషలిజాన్ని ద్వేషించిన స్కాండినేవియా, అమెరికావంటి దేశాలు కూడా ఇప్పుడు దానిని అనుసరిస్తున్నాయని సోషలిజం అన్నపదం నేడు గౌరవప్రదంగా రూపొందినదని, కాని ఈ వార్త ఇంతవరకూ మద్రాసు (రాజగోపాలాచారి) వరకూ చేరలేదని ఆయన అన్నారు.

కలవారు తమ శ్రేయస్సుకు విఘాతం కలిగించే విషయాలను దారుణమైనవిగా భావిస్తారని, మరికొంత ఉత్తమ పద్ధతిలో జీవించాలని అభిలషించే సామాన్య ప్రజలు తమసంపదను దోపిడీచేయగోరే ముష్టివారుగా వారు పరిగణిస్తారని శ్రీ నెహ్రూ అన్నారు

స్వతంత్రపార్టీ సోషలిజంను తీవ్రంగా వ్యతిరేకించినదని ఆయన చెబుతూ, మామూలు మనిషిపాలిటీ కూడా ప్రజలకు చెందిన ఆస్తినే కలిగి వున్నదన్న విషయాన్ని వారు గుర్తించ లేదన్నారు. రోడ్లు, వంతెనలు ప్రజల ఆస్తియేనని, ఇదే సోషలిజమని ఆయన వివరీకరించారు.

రాజాజీ రాజస్థాన్ వెళ్ళి అక్కడ మహారాజులపట్ల చాలా సానుభూతి చూపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వారిపై "జులుం" ప్రదర్శించినట్లు చెప్పారని ప్రధాని వివరిస్తూ ఆ జులుం ఏమిటో తనకు అర్థంకావడం లేదన్నారు. ప్రీవీపర్సులను ఇవ్వడంద్వారా ఇండియా ప్రభుత్వం రాజాలపట్ల చాలా ఉదార వైఖరిని చూపినదని, ఇటువంటి విధానం ప్రపంచంలో మరెక్కడా లేదని అన్నారు.

కమ్యూనిస్టుల వైఖరిపై విమర్శ

తర్వాత కమ్యూనిస్టుపార్టీని గురించి ప్రధాని నెహ్రూ ప్రస్తావిస్తూ, మనదేశంలోని కమ్యూనిస్టుల మనస్సు ఎప్పుడు ఇతరదేశాలపైనే లగ్నమై వుంటుందన్నారు. వారు కేవలం ఒక అధికారి ఇచ్చిన ఉత్తర్వులను గుడ్డిగ అనుసరించే సైనికులవలె వున్నారని ఆయన చెబుతూ అది మంచి పద్ధతి కాదన్నారు.

దీని ఫలితంగా ఆ పార్టీలోచేరి త్యాగం చేసిన పలువురు మంచివారు సయితం కఠిన ధృక్పథాన్ని అలవరచుకొన్నారని వారికి వాస్తవిక విషయాలతో సంబంధం లేదని శ్రీ నెహ్రూ చెప్పారు.

కమ్యూనిస్టులు ఇతర దేశాల విషయాలను అనుసరిస్తున్నారు కాని ఈ దేశాన్ని అనుసరించడంలేదని, ఇది పొరపాటని ప్రధాని తెలుపుతూ ఇతర దేశాలనుంచి మనం విషయాలు నేర్చుకొన వచ్చునని, మన మనస్సులను మాత్రం వాటికి అంకితం చేయరాదని అన్నారు.

ఇండియా యాంత్రిక యుగం ప్రాతిపదికపై అభివృద్ధి చెందాలని, శాస్త్ర సాంకేతిక యుగాన్ని అది అర్థం చేసుకోవాలని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

మన దేశం ఎద్దుబండి యుగంనుంచి సైకిలు యుగంలోకి రావడం ప్రధానమైన ఘట్టమని, ఇక జెట్ యుగంలో ప్రవేశించడం సులభమని ఆయన పేర్కొన్నారు.

తాను కుర్రవాడుగా వున్నప్పుడు సైకిలు తొక్కడం నేర్చుకొనడానికి పడిన శ్రమ గురించి ఆయన ప్రస్తావిస్తూ, సైకిలు ఆ రోజులలో గొప్ప కొత్త విషయంగా వుండేదని, కాని ఇప్పుడు సైకిళ్ళు మన దేశంలో మారుమూల గ్రామాలలో కూడా కనబడుతున్నాయని, ఇది గొప్ప మార్పని అన్నారు.

ప్రజలు బూజుపట్టిన భావాలను, ఆలోచనలను విడనాడాలని, తమ భవిష్యత్తును, నవభారత నిర్మాణాన్ని వారు తమ మనస్సులో పెట్టుకొనాలని ప్రధానమంత్రి ఉద్బోధించారు.

ధనికులకు, బీదవారికి మధ్యవున్న వ్యత్యాసాన్ని తగ్గించి, అభివృద్ధిచెందే అవకాశం అందరికీ కల్పించడమే ప్రస్తుత కర్తవ్యమని ఆయన ఉద్ఘాటించారు.

ఇట్టి పరిస్థితి ప్రస్తుతం మనదేశంలో లేదని, కర్షకుని, కార్మికుని పిల్లలకు సహాతం అభివృద్ధిచెందే అవకాశాన్ని కల్గించడానికి కృషి చేయాలని, ప్రజలు తుప్పుపట్టిన తమ మానసిక వంజరంనుంచి బయటకు వచ్చినప్పుడే ఇవన్నీ సాధ్యం కాగలవని ఆయన అన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక ఆశయాలను కాంగ్రెస్‌వాదులు దేశంనలుమూలలా ప్రచారం చెయ్యాలని, ప్రణాళికలో పేర్కొన్న ఆశయాలను, లక్ష్యాలను విడినాడే ప్రసక్తి లేదని ఆయన ప్రకటించారు.

"మీ లక్ష్యాలలో సమ్మతంతో మీరు ప్రపంచాన్నంతనీ ఎదుర్కొనగలరు. చిన్న చిన్న పార్టీలు మిమ్మల్ని ఏం చెయ్యగలవు?" అని ఆయన ప్రశ్నించారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ "జైహింద్" అంటూ తమ ప్రసంగాన్ని ముగించగానే సభికులు మిన్ను ముట్టేటు హర్షధ్వానాలు చేశారు.

"గమ్యాన్ని చేరేవరకు విశ్రమించరాదు"

సావనీర్‌కు సందేశమిస్తూ ప్రధాని నెహ్రూ ఉద్బోధ

శ్రీకృష్ణపురి, జనవరి 5—ప్రజలందరికీ అభివృద్ధి చెందడానికి సమానావకాశం లభించే ఆర్థిక ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణలక్ష్య సాధనకై కాంగ్రెస్‌పార్టీ తన జైత్రయాత్రను కొనసాగిస్తూనే వుండాలని ప్రధాని నెహ్రూ ఉద్ఘాటించారు.

భారత జాతీయ కాంగ్రెస్ 67 వ మహాసభ సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికకు ఆయన ఒక సందేశమిస్తూ పై విధంగా అన్నారు

సోషలిస్టు వ్యవస్థ నిర్మాణానికి కాంగ్రెస్ చిత్తశుద్ధితోను నిర్మల మానవంతోను అవిరళ కృషి చేయాలని ఆయన ఉద్ఘాటించారు.

మానవ పురోభివృద్ధిలో విరామంగాని, అంతంగాని వుండదని శ్రీ నెహ్రూ అభిభాషించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవ రెడ్డి సందేశమిస్తూ, దేశంలో జరుగుతున్న సాంఘిక విప్లవంకు ప్రతి కాంగ్రెసువాది తానొక కారకుడనని భావించాలని అన్నారు.

కాంగ్రెసువాదులు తమ మధ్యవున్న విభేదాలను విస్మరించి సంస్థ ఆశయాన్ని సాధించాలని శ్రీ రెడ్డి ఉద్బోధించారు

శాంతియుత విధానాలద్వారా సోషలిస్టు విప్లవాన్ని తీసుకొనిరాగల సంస్థ కాంగ్రెస్ ఒక్కటేనన్న నమ్మకం ప్రజలకు కలిగిందని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ తమ సందేశంలో పేర్కొన్నారు.

ఎన్నికల ప్రణాళికపై తీర్మానం

విషయ నిర్ణాయక సంఘం ఆమోదం

శ్రీకృష్ణపురి, జనవరి 5—కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను ఆమోదిస్తూ ప్రతిపాదించిన తీర్మానాన్ని విషయ నిర్ణాయక సంఘం నేటి ఉదయం ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని మహాసభకు సమర్పిస్తారు.

నిన్న తీర్మానానికి నోటిమాటగా ప్రతిపాదించిన సవరణలను ఉపసంహరించుకొనడం జరిగిన తరువాత అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ఈ తీర్మానంపై ఓటింగ్ తీసుకున్నారు.

బర్మా స్వాతంత్ర్య దినోత్సవం

ప్రజలు వ్యక్తిగత విభేదాలను విస్మరించాలని ప్రెసిడెంట్ విజ్ఞప్తి

రంగూన్, జనవరి 4—బర్మా నేడు తన 14 వ స్వాతంత్ర్య వార్షికోత్సవాన్ని జరుపుకున్నది.

నేటి ఉదయం చర్చిల ఘంటారావాలతో భాద్రాద్యుల మంత్ర పఠనాలతో దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవం ప్రారంభమయినది.

ప్రెసిడెంట్ ఉ-విన్‌మాంగ్ ఈ సందర్భంలో ఒక విజ్ఞప్తి చేస్తూ దేశ స్వాతంత్ర్యం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాల పరిరక్షణను కొనసాగించాలని చెప్పారు.

అంతర్జాతీయ పరిస్థితి విషమంగాఉన్న ఈ తరుణంలో వ్యక్తిగత విభేదాలను మరచిపోయి ఏకంకావాలని ఆయన ఉద్బోధించారు.

"ప్రజలను ప్రగతిపథంలో నడిపించగల సంస్థ కాంగ్రెస్ ఒక్కటే"

విషయనిర్ణాయకసభలో ఎన్నికలప్రణాళికపై తీర్మానం ప్రతిపాదిస్తూ శ్రీ దేబర్ ఉద్ఘాటన

శ్రీకృష్ణపురి, జనవరి 4—

ప్రజలను ప్రగతి పథంవైపు నడిపించడంలోను, వారి మహోత్కృష్ట స్వప్నాలను ఫలప్రదం కావించడంలోను తగిన బాధ్యత వహించగలిగిన సంస్థ దేశంలో కాంగ్రెస్ ఒక్కటేనని శ్రీయు. ఎన్. దేబర్ నేడు ఉద్ఘాటించారు.

కాంగ్రెస్ విషయ నిర్ణాయకసంఘం సమావేశంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను బలపరుస్తూ శ్రీ దేబర్ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఆ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ, కాంగ్రెస్ జాతీయ నిర్మాణకృషిని ఏవిధంగా వున్నదని, కాని కొందరు కాంగ్రెసు వారు అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా మారడానికి కారణం ఏ మాత్రం లేదని ఆయన అన్నారు.

కొన్నిచోట్ల కొందరు కాంగ్రెసు వాదులు అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా తమ వ్యక్తిగత పలుకుబడిని వినియోగించడానికి ప్రయత్నిస్తున్నట్టు తాను విన్నానని ఆయన అన్నారు.

కొందరు కాంగ్రెసు వాదులు ఈ విధంగా చేస్తూ, పార్టీ అభ్యర్థుల విజయాకాశలను విఘ్నం చేయడానికి నిర్ణయించు కొనడం విచారకరమని ఆయన వివరించారు.

అటువంటివారిపై తీవ్రచర్య తీసుకొనబడగలదని ఆయన హెచ్చరించారు.

తగిన ఆధారం లభ్యమైనప్పుడు అట్టి వారిని పార్టీనుంచి బహిష్కరించడంద్వారా తీవ్రచర్య గైకొనగలమని ఆయన వక్కాణించారు.

వంస్తను పటిష్టం చేయడానికి, దాని విజయము సాధించడానికి తమ శక్తిని చనలేకుండా కృషి చేయాలని శ్రీ రెడ్డి "అటువంటి మిత్రులకు" విజ్ఞప్తి చేశారు.

అభ్యర్థుల నిర్ణయం అతికష్టంతో కూడినట్టిదని, కేంద్ర ఎన్నికల సంఘానికి ఈ విషయంలో దాదాపు మూడుపక్షాలకాలం పట్టిందని ఆయన తెలియచేశారు.

ప్రస్తుతం, ప్రయోగాత్మక చర్యగా, మండల సంఘాలతో సంప్రదించే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టామని ఆయన అన్నారు.

కేంద్ర సంఘం అన్ని విషయాలలోను స్థానిక సంఘాల అభిప్రాయాలతో ఏకీభవించక పోవచ్చునని, అయితే వారి అభిప్రాయాలను తెలుసుకొనే అధికారం వారి పన్నిదని ఆయన తెలియచేశారు.

అభ్యర్థుల నిర్ణయం ప్రతివారికి పూర్తి సంతృప్తిని ఇవ్వకపోవచ్చునని, కాని కాంగ్రెసు వాదులు కలిసి కృషిచేస్తే ఫలితము సంతృప్తికరంగా వుండగలదనడంలో తనకు అనుమానం లేదని ఆయన అన్నారు

కేంద్ర, రాష్ట్రాలలో ప్రస్తుతం వున్న అధికార్యాన్ని నిలుపుకొనడమేగాక, మరింత బలపడగలదనడంలో ఏ మాత్రం ఆశ్చర్యం లేదని ఆయన అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిగారలకు శ్రీ రెడ్డి కృతజ్ఞతను వెల్లడించారు.

వివాదాలు వున్నవనే రాష్ట్రాల అభ్యర్థుల నిర్ణయం విషయంలో వారు ఎంతో కృషి చేసి చక్కటి పరిష్కారాన్ని సాధించారని ఆయన వివరించారు.

వారు అవిధమైన ప్రచారం చేస్తున్నట్టు తగిన ఆధారం లభ్యమైనంతనే, అధికార అభ్యర్థికి ఏవిధమైన నష్టం కలుగకుండా వుండడానికి వారు పార్టీనుంచి తొలగించబడగలరని ఆయన వివరించారు.

రానున్న ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయానికి సమైక్య కృషి జరపవలసిందిగా శ్రీ రెడ్డి కాంగ్రెసువాదులకు విజ్ఞప్తిచేశారు

విషయ నిర్ణాయక సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ రెడ్డి పైవిధంగా వివరించారు.

పై సంఘం నేడు సాయంత్రం ఇక్కడ సమావేశమైంది.

సేవాదళ్ వలంటీర్ల బృందంవారి "వందేమాతరం" గేయాలాపనతో మహాసభ ప్రారంభమైంది.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ ఎస్. కె. పాటిల్, డాక్టర్ కె. ఎల్. శ్రీమాలీ, శ్రీ కె. కామరాజ్, ముగ్గురు ప్రధాన కార్యదర్శులు అయిదు అడుగుల ఉన్నత వేదికపై ఆసీనులయ్యారు.

అత్యంత సుందరంగా అలంకరించబడిన పెండాల్‌కు వెనుక భాగాన మహాత్మాగాంధి, గౌతమబుద్ధ, మహావీరుల చిత్రాలను అలంకరించారు.

పార్టీ అభ్యర్థుల నిర్ణయం పూర్తి అయిందని, ఇక కాంగ్రెసువారు తమ తమ ప్రాంతాలకు వెళ్ళి పార్టీ విధానాలను, కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని శ్రీ రెడ్డి తన ప్రసంగంలో వివరించారు.

"ఎన్నికలలో విజయం సాధించడం అత్యవసరం. అయితే కాంగ్రెసు సందేశాన్ని ప్రజలవద్దకు కొనిపోవడం ఇంతకంటెకూడా అతి ముఖ్యం" అని ఆయన ఉద్ఘాటించారు.

ప్రజలే నిజమైన యజమానులని ఆయన అన్నారు.

"గతంలో మనంచేసిన త్యాగాలనుచూపి వోట్లను అర్థించవద్దు"ని ఆయన విజ్ఞప్తి చేశారు.

"గత 14 సంవత్సరాలలో కాంగ్రెసు ప్రభుత్వం సాధించిన విజయాలనుగురించి ప్రజలకు వివరించండి" అని ఆయన వక్కాణించారు.

ప్రజాస్వామ్య సోషలిస్టు విధానాలను సాధించడానికి కాంగ్రెసు కృషిచేసున్నదని అంటూ, దాని కార్యక్రమాలు విజయవంతంగా అమలు జరగడానికి ప్రజలు తమ హృదయపూర్వకమైన సహకారాన్ని అందించగలరని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

అభ్యర్థుల నిర్ణయంలో కొంత అసంతృప్తి వున్నదని, కాని కొందరు కాంగ్రెసు వారు అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా మారడానికి కారణం ఏ మాత్రం లేదని ఆయన అన్నారు.

కొన్నిచోట్ల కొందరు కాంగ్రెసు వాదులు అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా తమ వ్యక్తిగత పలుకుబడిని వినియోగించడానికి ప్రయత్నిస్తున్నట్టు తాను విన్నానని ఆయన అన్నారు.

కొందరు కాంగ్రెసు వాదులు ఈ విధంగా చేస్తూ, పార్టీ అభ్యర్థుల విజయాకాశలను విఘ్నం చేయడానికి నిర్ణయించు కొనడం విచారకరమని ఆయన వివరించారు.

అటువంటివారిపై తీవ్రచర్య తీసుకొనబడగలదని ఆయన హెచ్చరించారు.

తగిన ఆధారం లభ్యమైనప్పుడు అట్టి వారిని పార్టీనుంచి బహిష్కరించడంద్వారా తీవ్రచర్య గైకొనగలమని ఆయన వక్కాణించారు.

వంస్తను పటిష్టం చేయడానికి, దాని విజయము సాధించడానికి తమ శక్తిని చనలేకుండా కృషి చేయాలని శ్రీ రెడ్డి "అటువంటి మిత్రులకు" విజ్ఞప్తి చేశారు.

అభ్యర్థుల నిర్ణయం అతికష్టంతో కూడినట్టిదని, కేంద్ర ఎన్నికల సంఘానికి ఈ విషయంలో దాదాపు మూడుపక్షాలకాలం పట్టిందని ఆయన తెలియచేశారు.

ప్రస్తుతం, ప్రయోగాత్మక చర్యగా, మండల సంఘాలతో సంప్రదించే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టామని ఆయన అన్నారు.

కేంద్ర సంఘం అన్ని విషయాలలోను స్థానిక సంఘాల అభిప్రాయాలతో ఏకీభవించక పోవచ్చునని, అయితే వారి అభిప్రాయాలను తెలుసుకొనే అధికారం వారి పన్నిదని ఆయన తెలియచేశారు.

అభ్యర్థుల నిర్ణయం ప్రతివారికి పూర్తి సంతృప్తిని ఇవ్వకపోవచ్చునని, కాని కాంగ్రెసు వాదులు కలిసి కృషిచేస్తే ఫలితము సంతృప్తికరంగా వుండగలదనడంలో తనకు అనుమానం లేదని ఆయన అన్నారు

కేంద్ర, రాష్ట్రాలలో ప్రస్తుతం వున్న అధికార్యాన్ని నిలుపుకొనడమేగాక, మరింత బలపడగలదనడంలో ఏ మాత్రం ఆశ్చర్యం లేదని ఆయన అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిగారలకు శ్రీ రెడ్డి కృతజ్ఞతను వెల్లడించారు.

వివాదాలు వున్నవనే రాష్ట్రాల అభ్యర్థుల నిర్ణయం విషయంలో వారు ఎంతో కృషి చేసి చక్కటి పరిష్కారాన్ని సాధించారని ఆయన వివరించారు.

అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా ప్రచారం చేసే కాంగ్రెసువాదులు

—శ్రీ సం

"నిరక్షరాస్యతను నిర్మూలించాలి"

రాజమండ్రి సభలో శ్రీ బి.ఎన్. మూర్తి ఉద్బోధ

రాజమండ్రి, జనవరి 5—కేంద్ర సమాజాభివృద్ధి, సహకార శాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎన్. మూర్తి ఈ నెల 3 వ తేదీన మాట్లాడుతూ, నిరక్షరాస్యత, రోగాల నిర్మూలనకు స్వచ్ఛంద సంస్థ లన్నీ ఐక్యంగా కృషిచేయాలని ఉద్బోధించారు.

ఇక్కడ రోటరీ క్లబ్, గిల్డ్ ఆఫ్ సర్వీస్, భారత్ సేవక్ సమాజ్, గౌతమీ జీవకారుణ్య సంఘం సంయుక్తంగా ఏర్పాటుచేసిన సభలో శ్రీ మూర్తి ప్రసంగిస్తూ. యువకులలో ఉత్తేజాన్ని కల్పించడానికి, స్త్రీల సంక్షేమానికి, పిల్లలను క్రమ మార్గంలో పెంచడానికి ఈ స్వచ్ఛంద సంస్థలు కృషిచేయాలన్నారు.

జాతీయ, భావ సమైక్యత పై ఆయన మాట్లాడుతూ, కుల విభేదం త్వరలో మాసిపోగలదని తాను భావిస్తున్నానని, కులభేదం ఉన్నప్పటికి దేశ అనైక్యత కిది కారణం కాబోదని ఆయన చెప్పారు.

ముందుగా రోటరీ క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ పోతాప్రగడ సూర్యనారాయణ సభికుల నాహ్వానించారు. కర్నల్ డి. ఎస్. రాజు (ఎం. పి) మంత్రిని పరిచయం చేశారు. శ్రీ సిహెచ్. ధర్మరాజు వందన సమర్పణ చేశారు.

అమృతసర్ పోలీసులు ఈనెల 4 వ తేదీన లాహోర్ గేట్‌లోని చాల్మికి దేవాలయంలోని ఒక బావినుంచి ముగ్గురు బాలికల శవాలను బయటకుతీశారు.

"ప్రజలలో చిత్తశుద్ధి, లక్ష్యశుద్ధి అవసరం"

తిరుపతి యూనివర్సిటీ ఆడిటోరియంకు శంకుస్థాపన చేస్తూ శ్రీ రాధాకృష్ణన్ ఉద్బోధ

తిరుపతి, జనవరి 5—

ప్రజలలో లక్ష్యశుద్ధి, చిత్తశుద్ధి, విజ్ఞానాభివృద్ధి పెంపొందాలని, తద్వారా ప్రభుత్వవిధులు సద్వినియోగం కాగలవని ఇండియా వైస్ ప్రెసిడెంట్ నిన్న ఇక్కడ అభిభాషించారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఆడిటోరియంకు శంకుస్థాపన జరిపిన సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన ఈ విధంగా అన్నారు:

"దేశంలో భవనాలు, ఆనకట్టలు నిర్మించిన అనతికాలంలోనే కూలిపోవడం దురదృష్టకరం. ఆ విధంగా జరగడం మన ఇంజనీర్ల, నిర్మాతల అసమర్థతను, అవినీతిని తెలియచేస్తున్నది. కాబట్టి మనలో చిత్తశుద్ధి, విజ్ఞానాభివృద్ధి పెంపొందాలి.

ఉత్తర హిందూదేశంలో ఇటీవల వచ్చిన శీతల వాయువువల్ల వెయ్యిమంది ప్రజలు చనిపోయారు. దీనివల్ల ప్రజల దారిద్ర్యం బయటపడుతున్నది. దేశంలో లక్షలాది ప్రజలు దారిద్ర్యంలో అవహేళనగా జీవిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వారు పూర్తిగా నష్టపోతున్నారు. అటువంటి పరిస్థితులు దేశానికి పనికి వస్తాయి. ప్రజల భౌతిక స్థాయిని పెంపొందించడానికి ప్రణాళికలు రూపొందించడంలో వీటిని దృష్టిలోకి తీసుకోవాలి."

దేశంలో మరింతగా పరిశ్రమలను, ప్రయోగశాలలను స్థాపించి, శాస్త్రజ్ఞులను, ఇంజనీర్లను, సాంకేతిక నిపుణులను తయారు చేయవలసిన అవశ్యకతను గురించి డాక్టర్ రాధాకృష్ణన్ వక్కాణించారు.

యూనివర్సిటీలో దేశ శ్రేయస్సును విద్యార్థులు గుర్తించేటట్టు తీర్చిదాలని ఆయన ఉద్బోధించారు అప్పుడే దేశ నిర్మాణంలో విశ్వవిద్యాలయాలు ప్రముఖ పాత్రను నిర్వహించగలవని వైస్ ప్రెసిడెంట్ ఉద్ఘాటించారు.

డాక్టర్ రాధాకృష్ణన్‌కు డాక్టరేట్ డిగ్రీ ప్రదానం

డాక్టర్ రాధా కృష్ణన్‌కు తిరుపతి యూనివర్సిటీ ప్రత్యేక స్నాతకోత్సవంలో "డాక్టర్ ఆఫ్ లెటర్స్" డిగ్రీ ఇచ్చారు.

ఈ స్నాతకోత్సవానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ అధ్యక్షత వహించారు.

భౌతిక, ఆధ్యాత్మిక సంపదల ప్రాధాన్యం

తిరుపతిలో కేంద్ర సంస్కృత విద్యా పీఠానికి శంకుస్థాపన చేస్తూ శ్రీ రాధాకృష్ణన్ ఉద్బోధ

తిరుపతి, జనవరి 5—

"మన మతం సంకుచిత సిద్ధాంతపూరితమైనదికాదు ఆత్మబలాన్ని, ఆత్మ సాక్షాత్కారాన్ని ప్రబోధించేదే నిజమైన మతం. భౌతిక, ఆధ్యాత్మికశక్తి సంపదలు రెండూ నేడు అవసరం" అని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నిన్న ఇక్కడ కేంద్ర సంస్కృత విద్యా పీఠానికి శంకుస్థాపన చేస్తూ ఉద్బోధించారు.

"మన మతం శాస్త్రీయమైనది హేతువాదానికి నిలబడేది అని చెబుతూ, ఆధ్యాత్మిక విద్య, ఆత్మజ్ఞానం, సహనం, ఆత్మశిక్షణ లోపించినందున రేపు ఏమి జరగనున్నదో మనం చెప్పజాలమని కూడా శ్రీ రాధాకృష్ణన్ వివరించారు.

"అనాదికాలంనుంచి భారత సంస్కృతికి ప్రధాన కేంద్రంగా విలసిల్లుతున్న తిరుపతిలో కేంద్ర సంస్కృత విద్యాపీఠాన్ని నెలకొల్పడం ఉచితంగా వుందన్నారు.

డాక్టర్ రాధాకృష్ణన్ తిరుపతికి రాగానే డాక్టర్ శ్రీమతి, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి, కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య, దేవస్థానం ధర్మకర్తల బోర్డు అధ్యక్షుడు శ్రీ నరసింహ అప్పారావు, దేవస్థానం ఎక్జిక్యూటివ్ అధికారి శ్రీ అన్నారావు, తిరుపతి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ గోవిందరాజులు నాయుడు, సంస్కృత కమిషన్ అధ్యక్షుడు శ్రీ పతంజలి శాస్త్రి ప్రభృతులు స్వాగతం పలికారు.

కేంద్ర ప్రభుత్వ పక్షాన శ్రీమతి. దేవస్థానం తరపున శ్రీ అన్నారావుగార్లతో పాటు యింకా అనేక సంస్థల పక్షాన ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్‌కు పూలమాలలు సమర్పించబడినవి.

విశాలంగా అలంకార శోభితంగా నిర్మించిన వేదికపై లోకసభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్, రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్‌గార్లు ఆశీనులైనారు వేదపఠనంతో కార్యక్రమం ప్రారంభమైంది.

స్వాగతోపన్యాసం

శ్రీమతి తన స్వాగతోపన్యాసంలో యిలా అన్నారు:

"ఉప రాష్ట్రపతి ఎన్నో పనులున్నప్పటికీ శంకుస్థాపన చేయడానికి అంగీకరించినందుకు అనందంగా ఉంది.

"సంస్కృత భాష మన సంస్కృతికి మూలాధారం. చాలా కాలంగా సంస్కృతాభివృద్ధికి ఏం చేయాలని పరితపించాము. దేశం, రాష్ట్రాలు అభివృద్ధి చెందాయి సాంకేతికాభివృద్ధి చాలా జరిగింది. ప్రజల జీవన ప్రమాణం పెరిగింది. సైన్సు, సాంకేతిక శాస్త్రంవలన సాంఘికావసరాలు తీర్చడానికి తగిన సాధనాలు లభిస్తాయి కాని ఆధ్యాత్మికమైన విలువలకు మాత్రం అవి తోడ్పడవవు. చిరకాలం నిలవగల గ్రంథాలు రచించడం ద్వారానే ఈ లోటు పూర్తి చేయడం సాధ్యం.

"ఈ సంస్కృత విద్యాపీఠాన్ని సంస్కృత కమిషన్‌వారు నిపార్సు చేసిందే. ఈ సంస్థ సంస్కృతంలో పరిశోధనలు జరపడం, ఉపాధ్యాయులకు నవీన పద్ధతులలో శిక్షణ ఇవ్వడమే కాకుండా ప్రచార విధానాన్ని కూడా అమలు పరుస్తుంది. అటువంటి పదాశయాలతో కూడిన ఈ సంస్థను ఇంతటి పవిత్ర పుణ్యస్థలంలో నెలకొల్పడం చాలా సంతోషకరంగా వుంది. ఏడుకొండలవాని దయ. ఆంధ్ర ప్రభుత్వం చలువవల్ల ఈ సంస్థ చాలా అభివృద్ధిలోకి రాగలదని ఆశిస్తున్నా" నన్నారు.

శ్రీ రాధాకృష్ణన్ ప్రసంగం

ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సంస్కృత విద్యాపీఠానికి శంకుస్థాపనచేస్తూ ఇలా వివరించారు.

"ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఇక్కడకు వచ్చినందుకు చాలా సంతోషంగా వుంది. ఈ సంస్కృత విద్యాకేంద్రాన్ని తిరుపతిలో నెలకొల్పడం చాలా బాగుంది. ఏనాటినుంచో ఇది వేదాంతబోధనలకు, సంస్కృత విద్యకు నిలయంగా వుంది తిరుప్పావై గ్రంథంలో శ్రీనివాసుని గురించి ప్రస్తావన వున్నట్లు విన్నాను. నే నిక్కడి చదువుకొనే రోజులలో వేదాంత సిద్ధాంతాలను నేర్చుతూ వుండేవారు. సంప్రదాయసిద్ధంగా ఇక్కడ సంస్కృత విద్యార్థయనం జరుగుతున్నది. తిరుపతి అనేక విధాలుగా కేంద్రంగా వుంటూంది. ఇక్కడికి భారతావని అన్ని చోట్లనుంచి జనం వస్తుంటారు. అందుమూలంగా ఇక్కడ ఒక జాతీయసంస్థ నెలకొనడం అవసరం.

"ప్రకృతిని జయించి అంతరిక్షాన్నందుకోబోతున్న ఈ సమయంలో నేడు క్షణక్షణం ఏం ముంచుకొస్తుందోనన్న భీతితో ప్రజలు బ్రతుకుతున్నారు. ఈ భీతి తొలగి మానవుడు సుఖంగా జీవనం కొనసాగించడానికి ఆత్మజ్ఞానం అవసరం. ఏ మతానికి చెందినా, అందరూ మానవకుటుంబానికి చెందినవారేనని భావి-చారి వర్తమానానికే కాకుండా భవిష్యత్‌కు కూడా ప్రయోజనకరమైన పరిశోధనలు సాగించాలని సంస్కృత విద్యార్థులకు విజ్ఞప్తిచేస్తున్నా" నన్నారు.

తన ప్రసంగాన్ని ముగిస్తూ శ్రీ రాధాకృష్ణన్ "ఒక గొప్ప సంస్కృతికి వారసులమవడం మన అదృష్టం. భారతీయులు మత రహస్యాలు తెలుసుకొన్నవారని ఇతర దేశాల వారి భావం. సంస్కృత విద్యాపీఠంలోని విద్యార్థులు మన ప్రాచీనుల మార్గంలో పరిశోధనలు. అధ్యయనం కొనసాగిస్తారని ఆశిస్తున్నా" నన్నారు.

సభాంతంలో సంస్కృత కమిషన్ అధ్యక్షుడు శ్రీ పతంజలి శాస్త్రి అభినందన సమర్పణ చేస్తూ, వెంకటరి విద్యాపీఠ ప్రధానాచార్యులు సంస్కృతానికి స్థాన మివ్వకపోవడం అన్యాయమని వివరిస్తూ క్రింది తరగతులలో సంస్కృత భాషకు స్థానం కల్పించకపోతే పై తరగతులలో దాని విలువ, స్థానం నన్నగిలిపోతుందని-అందువలన వెంకటరి విద్యలోనే సంస్కృతానికి స్థానం కల్పించా"లని వివరించారు.

జాతీయ పొదుపు ఉద్యమం

మచిలీపట్నంలో వసూళ్ళకు కలెక్టర్‌చే ప్రారంభోత్సవం

విజయవాడ, జనవరి 5—కృష్ణాజిల్లాలో జాతీయ పొదుపు ఉద్యమం. బహుమతి పత్రాల ప్రత్యేక వసూళ్ల ఉద్యమానికి నిన్న ప్రారంభోత్సవం జరిగింది.

పదిహేను రోజులపాటు నిర్వహించే ఈ ఉద్యమానికి కృష్ణాజిల్లా కలెక్టర్ డాక్టర్ రామ్ కె. వేపా నిన్న బందరులో ప్రారంభోత్సవం చేశారు.

1960-61 సంవత్సరంలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం పెట్టుబడి పేకరణలో కృష్ణాజిల్లా రాష్ట్రంలో రెండవ స్థానాన్ని పొందింది.

మదనమోహన మాలవీయ సాహిత్యమండలి

నెల్లూరు, జనవరి 5— శ్రీ మదన మోహన మాలవీయ సాహిత్యమండలివారు డిసెంబరు 30 వ తేదీన సెంట్రల్ బ్యాంకి భవనంలో మాలవీయ శతజయంతి జరిపారు.

ఆంధ్ర ఆస్థానకవి శ్రీ కాళీ కృష్ణాచార్యుల గారి అధ్యక్షతన సభ జరిగింది. మండలి ప్రచురించిన పంచమవార్షిక సంచికను ఆస్థానకవి ఆవిష్కరించారు.

వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి పలికులకు స్వాగతం చెబుతూ గడచిన ఆరు సంవత్సరాలలో మండలి నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. ఒక ప్రఖ్యాత దేశభక్తుడు, విశ్వవిద్యాలయ నిర్మాత అయిన మాలవీయ శతవార్షిక జయంతిని జయప్రద మొనరించాలన్నారు.

మండలివారు నిర్వహించిన అఖిలభారత హిందీ వ్యాస రచన, సంస్కృత వ్యాసరచన చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన వారికి బహుమానాలను ప్రకటించారు. పండిత మాలవీయ చిత్రపటాన్ని ఆస్థానకవి ఆవిష్కరించారు.

శ్రీ ఆకెళ్ళ అచ్చనశాస్త్రి కార్యక్రమ నివేదికను సమర్పించారు.

భీమవరం జనరల్ మర్చెంట్సు అసోసియేషన్

భీమవరం, జనవరి 5— భీమవరం జనరల్ మర్చెంట్సు అసోసియేషన్ కార్యనిర్వాహకవర్గానికి ఈ క్రింది వారిని ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: తటవర్తి విశ్వేశ్వరరావు అధ్యక్షులుగాను, తటవర్తి వెంకట సుబ్బారావు వుపాధ్యక్షులుగాను, నంబూరి జగన్మోహనరావు, శ్రీ బి. అప్పారావులను కార్యదర్శులుగాను, మానేపల్లి నాగేశ్వరరావు కోశాధికారిగాను, బంగారు వెంకటచలం, బి. బాపిరాజు, తటవర్తి వెంకటరత్నం (చంటి), గాదిరాజు కృష్ణంరాజు, వి. జి. సుబ్బారావు, గుండు శేషావతారము సభ్యులు.

వేటపాలెంలో సోషలిస్టు పార్టీ ఎన్నికల ప్రచారం

వేటపాలెం, జనవరి 5—చీరాల నియోజకవర్గ సోషలిస్టుపార్టీ కార్యకర్తలు, అభిమానుల సమావేశం ఈ నెల 3 వ తేదీన ఇక్కడ జరిగింది

ఈ సమావేశానికి శ్రీ ఉద్దంటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

రాష్ట్రపార్టీ కార్యవర్గసభ్యులు శ్రీ తుమ్మల చౌదరి ప్రసంగిస్తూ వివిధ రాష్ట్రాలలో తమ పార్టీ పరిస్థితిని గురించి వివరించారు.

ఈ నియోజక వర్గం నుంచి సోషలిస్టు పార్టీ అభ్యర్థిగా శ్రీ వల్లభోలు సాంబయ్య పోటీ చేస్తున్నారు.

"కమ్యూనిస్టులకు ఓటు లివ్వడం వ్యర్థం"

వారు ప్రభుత్వాన్ని స్థాపించలేరని తెల్లదేవరపల్లిలో శ్రీ అప్పారావు ప్రసంగం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తెల్లదేవరపల్లి, జనవరి 5—

"ఇరవై సంవత్సరాలలో ప్రభుత్వం స్థాపిస్తామనే కమ్యూనిస్టు పార్టీకి ఓటు లివ్వడం వ్యర్థం. అనేక ప్రణాళికలతో మహత్తర విజయాన్ని సాధిస్తూ పూర్తిబలంతో ప్రభుత్వాన్ని అధిష్ఠించనున్న కాంగ్రెస్‌నే గెలిపించా"లని తెల్లదేవరపల్లి కాంగ్రెసు సభలో ప్రసంగిస్తూ కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు వివరించారు.

ఆయన ప్రసంగిస్తూ యింకా యిలా అన్నారు:

"కమ్యూనిస్టులు ఇరవై సంవత్సరాల అనంతరం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటున్నారు. అంతవరకూ ఈ కమ్యూనిస్టులు పోటీచేయడం ఎందుకు? ఇరవై సంవత్సరాల తర్వాతనే పోటీ చేయవచ్చును కదా?

"ఇటువంటి పరిస్థితిలో కమ్యూనిస్టులకు ఓటు వేసి లాభంలేదు, ప్రయోజనంలేదు. అనేక ప్రజా ప్రణాళికలద్వారా మహత్తర విజయాలను సాధిస్తూ పూర్తి బలంతో ఘన విజయాన్ని సాధించి ప్రభుత్వాన్ని స్థాపించగలిగిన మహాసంస్థ కాంగ్రెస్ అభ్యర్థులకే మీ విలువైన ఓట్లు యిచ్చి గెలిపించాలని కోరుతున్నాను."

శ్రీ కాకాని వెంకటరత్నం మాట్లాడుతూ, "ప్రభుత్వం చేసిన పనులన్నీ మేమే చేశామని కమ్యూనిస్టులు ప్రచారం చేస్తుంటారు అదిఅంతా వట్టి బూటకం. ప్రభుత్వం చేసే ప్రతి పనీ ప్రజలకోసమేగాని పీఠికోసం కాదు

"ప్రాజెక్టులు కట్టినా, రోడ్లువేసినా, ఆసుపత్రులు నిర్మించినా ప్రజలకే. వాటిని చేయించేవారు కాంగ్రెసు మంత్రులు. తగు విధంగా పనులు జరగాలని సూచించేవారు కాంగ్రెసు శాసన సభ్యులు. అమలు జరిపేది కాంగ్రెసు ప్రభుత్వం. అంతేగాని కమ్యూనిస్టులు యేమీ చేయిందలేరు. వారి వల్ల ఏమీ సాధ్యంకా" దన్నారు.

అనంతరం శ్రీమతి కె. అచ్చమాంబ, డాక్టరు కె. ఎల్. రావు, శ్రీ పేట బాపయ్య, శ్రీ గుత్తా రాజారావు, శ్రీ దగ్గుమిల్లి మధుసూదనరావు ప్రభృతులు కాంగ్రెసు అభ్యర్థులకే ఓటిచ్చి గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

రాత్రి పది గంటలకు విపరీతంగా చలి వేస్తున్నప్పటికీ సుమారు నాలుగు వేల మంది సభలో పాల్గొన్నారు.

ఈ సభకు స్థానిక పంచాయతీ తర్యక్షులు శ్రీ బుచ్చిబాబు అధ్యక్షత వహించారు.

సభానంతరం నూజివీడు దళం వారిచే బుర్రకథ చెప్పబడింది.

ఏలూరు లేడీస్ క్లబ్ వార్షికోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, జనవరి 5—ఏలూరు లేడీస్ క్లబ్ వార్షికోత్సవం డిసెంబరు 28 వ తేదీన వైభవంగా జరిగింది. ఉత్సవానికి అధికారులు అనధికారులు హాజరయ్యారు.

కుమారి గీతా శేషావతం నాట్యప్రదర్శన చేసింది. ప్రదర్శనకు శ్రీమతి వర్దార్ ఖాన్ అధ్యక్షత వహించారు. క్లబ్ కార్యదర్శి శ్రీమతి వీరమాదనేని విమలాదేవి కుమారి గీత నాట్యమును ప్రశంసిస్తూ పుష్పవర్షం చారు.

శ్రీమతులు బి. హేమలతాదేవి, వల్లూరి అన్నపూర్ణమ్మ కుమారి గీతకు రజితపాత్రలను బహూకరించారు.

పశ్చిమ గోదావరిలో గ్రామోద్యోగుల ఉద్యమం

ఏలూరు జనవరి 5—పశ్చిమ గోదావరి జిల్లాలో అన్ని తాలూకాలలోను గ్రామోద్యోగుల సహాయ నిరాకరణ ఉద్యమం జయప్రదంగా కొనసాగుతున్నదని ప్రచారకార్యదర్శి ఏలూరునుంచి తెలియజేశారు.

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం

కరీంనగర్ జిల్లాలో 14 లక్షల వసూలు

కరీంగర్, జనవరి 5 – కరీ నగరు జిల్లా అధికారులు, ప్రజల సహకారం వలన చిన్న మొత్తాల పొదుపు ఉద్యమంద్వారా 14 లక్షల రూపాయలు, బహుమతిబాండ్ల అమ్మకంద్వారా 92 వేల రూపాయలు సేకరించగలిగినామని జిల్లా కలెక్టరు శ్రీ సయ్యద్ నూరుల్ హసన్‌జాఫ్రీ ఇక్కడొక పత్రికా ప్రకటన చేశారు.

ఈ డబ్బును గత ఏడాది డిసెంబరు మాసాంతం వరకు సేకరించారు.

జిల్లాలో మొత్తం 37 వేల 467 ఎకరాల భూమిని 1690 జూలై మాసంనుంచి 1961 డిసెంబరు 15 వ తేదీవరకు హరిజనులకు, భూమిలేని పేదలకు పంపకం చేశామని కలెక్టరు ప్రకటనలో తెలియజేశారు.

విజయవాడ నియ్యం వర్తకుల సంఘం అష్టమ వార్షికోత్సవం ఈ నెల 7 వ తేదీన యస్. కె. పి. వి వి. హిందూ హైస్కూలు (కొత్తపేట)లో జరుగుతుంది.

దక్షిణాదికి హిందీ యూనివర్సిటీ స్థాపన

రాష్ట్ర హిందీ విద్యార్థి సమ్మేళనం అభ్యర్థన

నిజామాబాద్, జనవరి 5—గత డిసెంబర్ 31 వ తేదీన ఇక్కడ ఏర్పాటుచేయబడిన ఆంధ్రప్రదేశ్ హిందీ విద్యార్థుల సమ్మేళనానికి స్వామి రామానందతీర్థ ప్రారంభోత్సవం చేశారు. డాక్టర్ జి. ఎస్. మేల్కోటే అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో దక్షిణ భారతదేశంలో ఒక హిందీ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని గురించి ఉద్ఘాటించారు.

మరుసటిరోజు జరిగిన సమావేశంలో మన దేశ భాషలన్నింటిలోను దేవనాగరి లిపి ప్రవేశపెట్టాలనే తీర్మానం ఆమోదించారు.

మన యూనివర్సిటీలలో బోధనభాషగా హిందీ, ఆయా రాష్ట్ర భాషలను ప్రవేశపెట్టాలని, ఉత్తరదేశ యూనివర్సిటీలలో ఏదో ఒక దక్షిణదేశ భాషను తప్పక ప్రవేశపెట్టాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

గురజాడ శతజయంతి ఉత్సవాలు

కాకినాడ, జనవరి 5—కాకినాడ ఫ్రెండ్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. యస్. ఆర్. ఆంజనేయులు ఇలా ప్రకటిస్తున్నారు:

"ఫ్రెండ్స్‌ఫోరం ఆధ్వర్యాన కాకినాడలో జనవరి 26, 27, 28 తేదీలలో గురజాడ శతజయంతి ఉత్సవాలు జరుప నిశ్చయించాము. ఈ సందర్భంలో తెలుగులో వ్యాసరచన, లలిత సంగీతం, ప్రత్యేకంగా కళాశాల హైస్కూలు విద్యార్థుల వక్తృత్వ పోటీలు జరుప నిశ్చయించాము. పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు వున్నవి.

"వ్యాస రచన "ఆధునికాంధ్ర సాహిత్యంపై గురజాడ ప్రభావం" అను విషయంపై జరుగుతుంది. వ్యాసములు జనవరి 15 లోపుగాను, మిగత పోటీలలో పాల్గొనువారి పేర్లు జనవరి 24 తేదీ లోపుగాను "పొన్నాడ సుబ్బారావు-అడ్వకేటు-రామారావుపేట, కాకినాడ"కు గాని, "ఆర్. ఎన్. ఆర్. ఆంజనేయులు, అడ్వకేటు-రామారావుపేట, కాకినాడ"కు గాని పంపవలెను.

కాంగ్రెసుకు హరిజనుల పూర్తి సహకారం

చీరాలలో శ్రీ పరీక్షి

చీరాల, జనవరి 5— దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి అంటరానివారుగా వున్న హరిజనులను ఉద్ధరించిన కాంగ్రెసునే బలపరచగలమని ఈ నెల ఒకటవ తేదీ సాయంత్రం చీరాలలోను హరిజన వల్లెలకు కేంద్రస్థానమైన శృంగారపుపేటలో కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవ సందర్భంలో ఏకగ్రీవ తీర్మానంచేసి ప్రకటింపబడినది.

శృంగారపుపేట, హరిజన్‌పేట, గాంధీ నగరములకు కలిపి యేర్పాటు చేయబడిన ఆఫీసు ప్రారంభోత్సవం సందర్భంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ అన్నదాత నాగేంద్రుడుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. మున్సిపల్ చైర్మన్ శ్రీ వద్దె నాగేశ్వరరావుగారు జండా ఎగురవేశారు.

గత పది సంవత్సరాలుగా కమ్యూనిస్టులకు కంచుకోటగాఉన్న ఈ హరిజనవల్లెలలో కాంగ్రెస్ పతాకం మొదటిసారిగా తిరిగి ఆవిష్కరింపబడినది. ముఖ్యమంత్రిగా శ్రీ డి. సంజీవయ్యగారు ప్రభుత్వాన్ని అధిష్ఠించి పేదవర్గాలకు కాంగ్రెస్ చేస్తున్న సేవే ఈ మార్పుకు ప్రధాన కారణమని అధ్యక్షులు శ్రీ నాగేంద్రుడుగారు మాట్లాడుతూ అన్నారు

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ప్రగడ కోటయ్యగారు మాట్లాడుతూ శ్రీ సంజీవయ్యగారు పేదల ప్రతివిధిగా సామాన్య ప్రజలకు చేస్తున్న కార్యకలాపాలు వివరించారు.

'సాంఘికసేవ స్వార్థ ప్రయోజనాలకుకాదు'

బందరు రోటరీక్లబ్‌లో శ్రీ లంక సత్యం ఉపన్యాసం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, జనవరి 5—"సాంఘిక సేవ పేరుతో నేడు దేశంలో విరివిగా సాంఘిక సేవా సంఘాలు నెలకొల్పబడ్డాయి. కాని అవి ప్రభుత్వం వద్ద ప్రజల వద్ద విరివిగా నిధులు సేకరించి సాంఘిక సేవ పేరుతో తమ స్వార్థచింతనలో స్వప్రయోజనాలకు వినియోగించుకుంటున్నారు. స్వచ్ఛంద సేవకు డబ్బుతో పనిలేదు వున్నా ఆ పని పూర్తి అయిన తరువాత ఆ ప్రవృత్తికి తావులేదు. నిర్దిష్టమైన సాంఘిక సేవ ప్రభుత్వ సేవకన్నా గొప్పది. మానవసేవయే మాధవసేవగా యెంచి ప్రతివారు సాంఘిక సేవకు పనిచేయుట కావాలి"ని ఇటీవలఢిల్లీనుంచి యిక్కడకు వచ్చిన ప్రముఖ జర్నలిస్టు శ్రీ లంక సత్యం శ్రీ జలు రామారావు గారి అధ్యక్షతన జరిగిన రోటరీ క్లబ్ సమావేశంలో ప్రసంగించారు.

ఆహ్వానితులను శ్రీ కాడేపల్లి వెంకట్రామయ్య పరిచయం చేశారు. శ్రీ లింగెట్టి శ్రీధరం వందన సమర్పణ గావించారు.

బీమవరం మునిసిపల్ కౌన్సిల్ రద్దుకు విజ్ఞప్తి

భీమవరం, జనవరి 5— ఇప్పటికి సుమారు 7 మాసములనుంచి పురపాలక సత్యాల మధ్యవున్న భేదాభిప్రాయాల వలన ఈ పురపాలన స్థగించిపోయి పారిశుద్ధ్యం మొదలగునవి చాల దుస్థితిలో వున్నందున పురపాలక సంఘాన్ని వెంటనే రద్దుపరచ వలసినదిగాను, అంతవరకు ప్రస్తుత కమిషనర్‌గారే స్వయంగా యీపత్తు పనులు జరుపుటకు అధికార మివ్వవలసినదిగా కలెక్టరును, ప్రభుత్వాన్ని అధికారులను కోరుతూ స్థానిక ప్రెస్సుక్లబ్బువారు డిసెంబరు 30 వ తేదీన జరిగిన అత్యవసర సమావేశంలో తీర్మానించారు సమావేశానికి శ్రీ గున్నేశ్వరరావు అధ్యక్షత వహించారు.

బందరు ఆర్. టి. సి. వర్కర్ల యూనియన్

బందరు, జనవరి 5 — బందరునుంచి గుడివాడపోయే ఆర్. టి. సి. డిపోలో క్యాజువల్ కండక్టర్లుగా పనిచేసే సిబ్బంది ఇటీవల శ్రీ ముమ్మినేని కుటుంబరావు అధ్యక్షతన సమావేశమైనారు.

నూతన యెన్నికలలో శ్రీ పనుమత్తి సత్యనారాయణ అధ్యక్షులుగా. శ్రీ వేమూరి కోటేశ్వరరావు కార్యదర్శిగా, శ్రీ కోట వెంకటేశ్వరరావు కోశాధికారిగా మరి 5 గురు కార్యనిర్వాహక సభ్యులుగా యెన్నికైనారు

వర్గీకృత ప్రకటన

కోర్టు నోటీసు

మ॥ రా॥ శ్రీ చోడవరం డి॥ ము॥ కోర్టులో

O. S. 399/57 EP 563/61

D. Hs: పుగిన అప్పలస్వామి వగైరాలు.
J. D : చిటిమిరెడ్డి అప్పమ్మ.

ఎల్లరకు: యీ నెంబరు J. D. తా॥ వీ॥ తా॥ శంబునిపాలెం గ్రా॥ తా॥ యం॥ 1-60 లు వర్మితిగల పల్లం భూమిపై కోర్టువారి యెదుట తే 8-1-62 దిని యాలం కాబడును. గాన వలయువారు సవాలు చేయుటకు యిందు మూలంగా ప్రకటించబడినది.

కోర్టువారి మధి-వు యా. 1500-00 లు.

చోడవరం, బి సాంబమూర్తి,
4-1-1962. అడ్వకేట్.

ఆకాశవాణి

ఆదివారం, జనవరి 7

(శక 1883 పుష్య 17)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని: తరంగాలు-ఎ. వి. ఎస్. కృష్ణారావు; ఎస్. వి. గోవిందాచార్యులు; ఎస్. పి. వి. జగన్నాథాచార్యులు, 7-00 తెలుగులోవార్తలు, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి (హైదరాబాద్ నుంచి రిలే), 7-45 త్యాగరాజకృతి సమామ్నాయం: ఎమ్ ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ. 8-00 ఆంగ్లమునవార్తలు, 8-30 పాలవెల్లి. మ॥ 12-30 సత్యవతి లక్ష్మీనారాయణ: వయొలిన్, 1-00 అహ్మద్ జాన్ తిరక్వా: తబ్లా. 1-30 లలిత సంగీతం: జోస్యుల శ్రీరామమూర్తి, 1-50 తెలుగులో వార్తలు. 3-00 వరదయ్య: సంగీత రూపకం (హైదరాబాద్ నుంచి రిలే). సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 8-00 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి-అన్నవరపు రామస్వామి: వయొలిన్; ఎల్లా సోమన్న: మృదంగం. 8-00 ఆంగ్లమున వార్తలు, 9-15 లలిత సంగీతం: జోస్యుల శ్రీరామమూర్తి, 9-45 సత్యవతి లక్ష్మీనారాయణ: వయొలిన్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ 740 (కిలోసై)

ఉ॥ 6 30 సుప్రభాత: అండాళ్ తిరుప్పావై, 6-35 భక్తిరంజని (విజయవాడ నుంచి రిలే), 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుంచి రిలే), 7 30 అమరవాణి: కె. లక్ష్మణశాస్త్రి సంస్కృత ప్రసంగం. 7-45 వి. యు రాజూర్కర్: హార్మోనియమ్ పురి, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-30 ఇండియన్ మార్స్ ట్యూన్స్. 8-35 సుబ్బ సంగీత్, 8-45 పిల్లలకు పాటలు. మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి: గృహావరిక్రమణ అగర్‌బత్తి చేయడం - కె సుగుణమణి పవనంగం.

చైనా - పాకిస్తాన్ ల దురాక్రమణకు స్వస్తి

ఇండియా నిర్ణయాన్ని పునరుద్ఘాటించే తీర్మానానికి కాంగ్రెస్ కార్యవర్గం ఆమోదం

శ్రీకృష్ణపురి, జనవరి 4—

అఖిలభారత కాంగ్రెస్ కార్యవర్గం నేటిరాత్రి రెండుగంటలసేపు సమావేశమై అంతర్జాతీయ వ్యవహారాలపైన, గోవాపైన రెండు ముసాయిదా తీర్మానాలను ఆమోదించింది.

ఈ తీర్మానాలను రేపు ఉదయం విషయ నిర్ణాయకసంఘం ముందుంచుతారు.

ఈ తీర్మానాలకు ప్రధాని నెహ్రూ నేటిరాత్రి తుదిమెరుగులు దిద్దుతారు.

గోవా తీర్మానంలో గోవా విముక్తి, గోవన్ సమస్య చరిత్ర, దాని శాంతియుత పరిష్కారానికి 14 ఏండ్లనుంచి భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు, గోవాను తనలో విలీనం చేసుకోడానికి భారతదేశం కనిష్ట బలాన్ని ఉపయోగించవలసిన పరిస్థితి మొదలయిన విషయాలు సవివరంగా ఉంటాయని తెలుస్తున్నది.

అంతర్జాతీయ తీర్మానంలో నిరాయుధీకరణ, అణ్వస్త్ర పరీక్షలు, పరప్రాంతాలు, వాటి విముక్తికి సంబంధించిన విషయాలు ఉంటాయి.

తన భూభాగంపై పాకిస్తాన్, చైనాలు చేసిన దురాక్రమణలను తొలగించాలన్న ఇండియా నిశ్చితాన్ని ఈ తీర్మానం పునరుద్ఘాటిస్తున్నది. శాంతియుత పద్ధతులలో సమస్యలను పరిష్కరించాలన్న ఇండియా నిర్ణయాన్ని కూడా కార్యవర్గం తన ముసాయిదా తీర్మానంలో పునః ప్రస్తావిస్తుంది. ఈసందర్భంలో గోవాలో ఇండియా కనిష్ట బలాన్ని ఉపయోగించవలసి వచ్చిన పరిస్థితిని కూడా వివరిస్తారు. ఇండియా తీసుకున్న ఈ చర్యవల్ల శాంతియుతంగా సమస్యా పరిష్కారం జరగాలన్న విధానానికి స్వస్తి చెప్పినట్టు కాదనికూడా విశదీకరిస్తారు.

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దర్బారాసింగ్ తీర్మానాన్ని సమర్థిస్తూ, గోవా విమోచన సాధించినందుకు ప్రభుత్వాన్ని, సాయుధ బలాలను ప్రజలు అభినందించాలని అన్నారు.

గోవా ప్రజలు తిరిగి తమ సోదరులైన భారతీయులతో జేరినందుకు దేశమంతా ఆనందిస్తున్నదని పేర్కొన్నారు.

గోవాపై చర్యతీసుకొనడంవల్ల ఇండియా తన వైదేశిక విధానాన్నిగాని, సమితి ప్రణాళికనుగాని అతిక్రమించరం జరగలేదని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

తీర్మానాన్ని శ్రీ కమలనయన్ బజాజ్ సమర్థించారు. భారతీయులకు పోర్చుగీసు ప్రజలపట్ల శత్రుభావం లేదని, మనం పోర్చుగీస్ వలస విధానాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు.

భద్రతాసంఘంలో గోవా తీర్మానంపై వీటో ప్రయోగించినందుకు శ్రీ రఘునాథ్ సింగ్ సోవియెట్ యూనియన్‌కు కృతజ్ఞత తెలియజేశారు.

గోవా చర్యను శ్రీ రాజభోజ్ కూడా సమర్థించారు.

చర్చకు శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ, తీర్మానంలోని ప్రాథమిక విషయాలను యావత్ప్రపంచమేకాక, పోర్చుగల్ కూడా అంగీకరించగలదన్న అభావాన్ని వ్యక్తపరిచారు.

గోవా సమస్యను తిరిగి లేవనెత్తడం సాధ్యంకాదన్న విషయాన్ని పోర్చుగల్ గుర్తించాలని ఆయన హెచ్చరించారు.

ఆ తరువాత తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

కలకత్తా హైకోర్టు జడ్జి పిటిషన్ త్రోసివేత

కలకత్తా, జనవరి 4—కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ బెనర్జీ నేడు ప్రధాన న్యాయమూర్తిపై శ్రీ జె. పి. మిత్తర్ నిన్న ప్రతిపాదించిన రిట్ పిటిషన్‌ను త్రోసివేస్తూ తీర్పు చెప్పారు.

ఈ కేసులో పిటిషనర్ పదవీ విరమణ తేదీ విషయమై హోంమంత్రిత్వశాఖ నిర్ణయాన్ని ప్రధాన న్యాయమూర్తి అమలు పరచడం మాత్రమే జరిగిందని న్యాయమూర్తి శ్రీ బెనర్జీ నిర్ణయించారు.

ఇండియా చక్కెర

1962 లో 225 వేల టన్నులు అమెరికాకు ఎగుమతి

ఐక్యరాజ్యసమితి, జనవరి 4—ఇండియా నుంచి ఈఏడు కూడా 225 వేల టన్నుల చక్కెర అమెరికాకు ఎగుమతి కాగలదని అభిజ్ఞవర్గాల ద్వారా ఇక్కడ తెలియవచ్చింది.

1962 మొదటి భాగంలో 50 వేల టన్నుల చక్కెరను ఇండియా ఎగుమతి చేయగలదు

భారతీయ చక్కెర మిల్లుల సంఘం ప్రతినిధి శ్రీ పి. ఆర్. విశ్వనాథన్ పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ అమెరికన్ పరిశుద్ధి కర్మాగారాలవారు ఇండియా చక్కెరపై అధిక మోజును కలిగి యున్నారని చెప్పారు.

ప్రకటన

ఈ దిగువ నుదహరించిన వానికి 23-1-62 తేదీ 4 గంటల వరకు సీలు వేసిన పెండ్లు తీసుకొనబడును ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును. పెండరు ఫారము ఖరీదు రూ 1/-. ప్రతి అయిటమునకు ఒక పెండరు ఫారము వాడవలెను.

నెం.	వివరములు	ధరావతు సొమ్ము
1.	బెన్నీ కాకి నిక్కర్లు, బెన్నీ తెల్ల నిక్కర్లు, బెన్నీ కాకి మ్యూటీ అర చొక్కాలు మరియు బుష్‌కోట్లు, బెన్నీ తెల్ల మ్యూటీ బుష్ కోట్లు. (సుమారు 92 నిక్కర్లు, 92 చొక్కాలు మరియు బుష్‌కోట్లు)	రూ. 100/-
2.	చీరెలు, జాకెటు గుడ్డ. (సుమారు 96 చీరెలు, 100 గజముల గుడ్డ)	రూ. 50/-
3.	క్రూడాయిల్, డీజిల్ ఆయిల్, తెల్లకిరసనాయిలు	రూ. 150/-
4.	ఉలవలు, తవుడు, తెలగపిండి వగైరా	రూ. 100/-
5.	ఎడుగడ్డి	రూ. 70/-
6.	కన్నరవెన్నీ సామానులు	రూ. 50/-
7.	స్టేషనరీ సామానులు	రూ. 100/-
8.	ప్రింటింగు, బైండింగు	రూ. 50/-
9.	రోడ్డు లెవెలింగు పరికరములు	రూ. 25/-
10.	లైటింగు సామానులు	రూ. 50/-

(సం.) ఎస్. సీతారామయ్య,
కమీషనర్,
మునిసిపల్ ఆఫీసు,
నర్సాపురం, 29.12.61.

ఏజంట్లు కావలెను

ఈ దిగువపట్ల మా "ఆంధ్రజ్యోతి" దినపత్రికను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజంట్లు కావలెను.

1. విశాఖపట్నం (విశాఖపట్నం జిల్లా)
2. అరవల్లి (పశ్చిమగోదావరిజిల్లా)

సర్క్యులేషన్ మేనేజరు
"ఆంధ్రజ్యోతి"

ఏజెంట్లు కావలెను

"ఆంధ్రరత్న"

మేనేజింగ్ ఎడిటర్ : ఎడిటర్ :
చింతలపాటి ప్రసాదమూర్తిరాజు. మోచర్ల కృష్ణమూర్తి

అను మా నూతన తెలుగు దినపత్రికను తమ స్వంత బాధ్యతమీద అమ్ముటకు ఆంధ్రప్రదేశ మందంతటను ఏజెంట్లు కావలెను. వివరములకు వెంటనే ఈ క్రింది చిరునామాకు వ్రాయండి.

మేనేజర్, "ఆంధ్రరత్న"
తిలక్ రోడ్డు, హైదరాబాదు.

గోవాకు సరకుల రవాణా

నిర్బంధాలను తీసివేసినట్టు మిలిటరీ గవర్నర్ ప్రకటన

పంజిమ్, జనవరి 4—భారతదేశంలోని వివిధ ప్రాంతాలనుంచి గోవా, డయ్యూ, డామన్‌లకు అన్నిరకాల సరకుల రవాణాపై గల నిర్బంధాలను తొలగించి వేసినట్టు గోవా మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ కె. పి. కాండెత్ నిన్న యిక్కడ చేసిన ప్రకటనవల్ల తెలుస్తున్నది.

గోవానుంచి కొబ్బరి, చేపలు, చేపఎరువులు మున్నగువానిని ఇండియాలో ఇతర ప్రాంతాలకు పంపడంపై కూడా నిర్బంధాలను తీసివేశారు.

ఆహార ధాన్యాలు, పప్పు, కిరసనాయిలు, రొట్టె హైస్పీడ్ డీజెల్ ఆయిల్ మున్నగు కంటోలు వస్తువులు మాత్రం గోవానుంచి ఎగుమతి చేయడం నిషేధింపబడినట్టు ఈ ప్రకటన తెలుపుతున్నది.

మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ కాండెత్ మరొక ప్రకటనచేస్తూ, అక్రమ అస్తులను జనవరి 7 వ తేదీలోగా సమీపంలోని పోలీసుస్టేషన్‌కు అప్పచెప్పాలని ఆ విధంగా చేయనివారిని తీవ్రంగా శిక్షించడం జరుగుతుందని హెచ్చరించారు.

గోవా మిలిటరీ గవర్నర్ శ్రీ కె. పి. కాండెత్ డయ్యూరాక

ఉనా, జనవరి 5—గోవా మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ కె. పి. కాండెత్ నిన్న విమానంలో డయ్యూ వచ్చారు. విమానాశ్రయంలో డయ్యూ మిలిటరీ కమాండర్ లెఫ్టినెంట్‌కర్నల్ భుపేంద్రసింగ్, పౌర పరిపాలనాధికారి శ్రీ హీరోజీరావు పటాన్కర్ ఆయనకు స్వాగతం ఇచ్చారు. ఆనంతరం డయ్యూవిమోచనానికి బాధ్యులైన రాజపుత్ర సైన్యంలోని అధికార్లను గవర్నరుకు పరిచయం చేశారు. విమానాశ్రయంనుంచి మిలిటరీగవర్నర్ శ్రీ కాండెత్ 400 మంది పోర్చుగీసు సైనికులను నిర్బంధించిన ప్రాంతానికి వెళ్లారు. అక్కడ కైదీలకు భారతీయులు చేసిన సౌకర్యాలనుచూసి సంతసించారు. అనంతరం ఆయన రాజపుత్ర సైనికుల నుద్దేశించి ప్రసంగిస్తూ వారి సైన్య సాహసాలకు ధన్యవాదాలర్పించారు.

తరువాత జరిగిన పౌర సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ, వారి ఆర్థిక సమస్యల

(మిగతా 6 వ కాలంలో)



కాంగోకు ఇండియానుంచి మందుగుండు సామగ్రి తీసుకుపోతున్న మూడవ గ్లోబ్ మాస్టర్ విమానానికి పాలం విమానాశ్రయంలో వీడ్కోలు చెబుతున్న అమెరికా రాయబారి సతి శ్రీమతి గాల్‌బ్రేత్, అమెరికన్ చార్జ్‌డి అఫేర్స్ బి. ఇ ఎల్. టిమ్మన్స్

ఇండియాపై కయ్యానికి పాక్ ప్రయత్నం

"అజాద్‌కాశ్మీర్" గోవా వలె రక్షణ లేకుండా లేదని రావల్పిండి ప్రతినిధి ప్రగల్భం

కరాచి, జనవరి 5—

"అజాద్ కాశ్మీర్" గోవావంటి రక్షణలేని ప్రాంతంకాదని ఇండియా తెలుసుకొనగలదని పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధి ఒకరు నిన్న రావల్పిండిలో చెప్పారు.

"ఇతరుల ఆక్రమణలోవున్న కాశ్మీర్‌ను విముక్తం చేస్తాము" అని కాంగ్రెసు ప్రెసిడెంట్ శ్రీకృష్ణపురిలోచేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఎటువంటి సంఘటననైనా ఎదుర్కొనడానికి పాకిస్తాన్ సంసిద్ధంగావుందని ఇండియా తెలుసుకొనగలదని ఆయన బెదిరించాడు.

తగు రక్షణలు లేవని భావిస్తే, ఆ ప్రాంతాన్ని బాహ్యప్రయోగంద్వారా ఆక్రమించుకొనడానికి ఇండియా వెనుదీయదనే విషయాన్ని పాకిస్తాన్ గుర్తించిందని ఆ ప్రతినిధి చెప్పారు.

గోవా వలె "అజాద్ కాశ్మీర్" కూడా రక్షణలేని దేశమని ఇండియా భావిస్తే అది పొరపాటే కాగలదని ఆయన అన్నారు.

భద్రతాసంఘంలో కాశ్మీర్ సమస్యనుప్రవేశపెట్టడానికి పాకిస్తాన్ సన్నాహాలు

అద్యతన భావిలో భద్రతా సంఘానికి కాశ్మీర్ సమస్యను సమర్పించడానికి సమితిలోని పాకిస్తాన్ ప్రతినిధివర్గం ఇతర దేశాలతో సంప్రదింపులు జరుపుతున్నట్టు సమితి కార్యాలయంనుంచి వార్తలు వస్తున్నాయి.

ఈ విషయమై చర్చించడానికి భద్రతా సంఘం సమావేశం కావాలని కోరవచ్చునని కొన్ని వర్గాలద్వారా తెలుస్తున్నది.

భద్రతా సంఘం ఈ సమస్యను గురించి 1957వ సంవత్సరంలోచర్చించింది. ఇండియా రక్షణమంత్రి శ్రీ కృష్ణమేనన్ త్వరలో న్యూయార్క్ రావచ్చునని సమితి వర్గాలవారు అనుకొంటున్నారు.

పూంచ్ ప్రాంతంలో పాక్ ఉద్యోగి అరెస్టు

కాశ్మీర్‌లోని పూంచ్ ప్రాంతంలో పాకిస్తాన్ రక్షణశాఖకుచెందిన ఉద్యోగిఖాన్ గీర్ ఖాన్‌ను ఇండియా పోలీసులు అరెస్టుచేసినట్లు వచ్చిన వార్తలను పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న ఖండించింది అటువంటి పేరుగలవ్యక్తి తమ రక్షణ శాఖలో లేరనికూడా పాకిస్తాన్ ప్రభుత్వం తెలియచేసింది.

"మన విదేశనీతిలో మార్పు రాలేదు"

(1 వ పేజీ తరువాయి)

టిబెట్‌ను చైనా స్వాధీన పరచుకొనడం గురించి ఆయన ప్రస్తావిస్తూ, ప్రపంచానికి క్రమేపీ నశిస్తున్న పశ్చిమరాజ్యాల వలస విధానంకంటే ఈ (చైనా) సామ్రాజ్యతత్వం మరింత ప్రమాదకరమని హెచ్చరించారు.

తీర్మానంలో పేర్కొన్నట్లు అన్ని సమస్యలలోను ఇండియా విదేశాంగ విధానం పక్షమైనదని చెప్పడం సత్యమైన విషయం కాదని శ్రీ కాళీ ముఖర్జీ అన్నారు. అందుచేత ఆవదాన్ని "మొత్తం మీద" సరైనదిగా మార్చాలని ఆయన సూచించారు.

టిబెట్‌పై చైనా దురాక్రమణ విషయంలో ఇండియా అవలంబిస్తున్న విధానాన్ని ఆయన విమర్శించారు.

చైనా చరిత్రంతా దురాక్రమణలతో, యుద్ధాలతోను వున్నదని ఆయన పేర్కొన్నారు.

ఆ తరువాత శ్రీ దేబర్ నోటిమాటగా కొన్ని సవరణలను ప్రతిపాదించగా, వాటి సభ్యులు ఆమోదించారు.

పాకిస్తాన్, చైనావంటి దురాక్రమణదారులను ప్రతిఘటించడానికి భారతీయులు దృఢసంకల్పంతో వున్నట్టు విస్పష్టపరిచే విధంగా తీర్మానాన్ని సవరించాలని శ్రీ జగన్నారాయణ్‌లాల్ కోరారు.

ఇండియా ఏ ఇతర దేశంపైన ఎన్నడూ దురాక్రమణ జరపలేదని, ఇతరుల దురాక్రమణను అది సహించదని ఆయన ఉద్ఘాటించారు.

చైనా, పాకిస్తాన్‌ల దురాక్రమణ విషయంపై ప్రస్తుత తీర్మానం దృఢంగాలేదని ఆయన విమర్శించారు.

సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న సూత్రానికి కట్టుబడి వున్నా. దురాక్రమణను ఇండియా బలప్రయోగంతో ఎదుర్కొనగలదని పార్లమెంటులో ప్రపంచానికి చాటిచెప్పాలని శ్రీ లాల్ విజ్ఞప్తి చేశారు.

అణ్వస్త్ర పరీక్షలపట్ల ఇండియా విముఖత్వాన్ని తీర్మానంలో పునరుద్ఘాటించాలని శ్రీ బి. ఏ నిన్హా కోరారు.

శ్రీ సత్యచరణ్‌శాస్త్రి తీర్మానాన్ని బలపరుస్తూ, ఇండియా ఎప్పుడూ శాంతినే కాంక్షిస్తున్నదని, అణ్వస్త్ర విధ్వంస ప్రమాదంతో భయకంపితమైవున్న ప్రపంచంలో శాంతిని సుస్థిరం చేయడానికి కృషి చేస్తున్నదని ఉద్ఘాటించారు

ప్రాదేశిక సమగ్రతతో అల్జీరియా త్వరలోనే స్వతంత్రదేశంగా అవతరించగలదన్న ఆశాభావాన్ని శ్రీ శాస్త్రి వ్యక్తపరిచారు.

గోవా విమోచన, అంగోలా, కాంగో వంటి విషయాలపై పశ్చిమరాజ్యాలు చేస్తున్న విమర్శనల వలన, అదేశాలు చెప్పేమాటలకు చేతలకు చాలా తేడావున్నట్టు స్పష్టమౌతున్నదని ఆయన విమర్శించారు.

గోవా చర్య సందర్భంలో శ్రీ నెహ్రూను నమ్మకద్రోహిగా పశ్చిమ రాజ్యాలలో పత్రికలు పేర్కొనడాన్ని ఆయన నిరసించారు.

శ్రీ రుసా సమాధానం

చర్చకు శ్రీ వినోదానంద ఝా సమాధానమిస్తూ, తీర్మానానికి ప్రతిపాదించిన సవరణలు వైదేశిక విధానంలో మార్పును కోరడం లేదు కాబట్టి అవసరం లేదని అన్నారు.

సవరణలపై సభ్యులు ఎక్కువ పట్టుబట్టకుండున తీర్మానాన్ని శ్రీ దేబర్ నోటిమాటగా ప్రతిపాదించిన సవరణలతో ఆమోదించారు

గోవాపై తీర్మానం

గోవాపై తీర్మానాన్ని మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రతిపాదించారు.

గోవా విమోచనను దేశమంతా ముక్తకంఠంతో హర్షించిందని ఆయన పేర్కొన్నారు.

ఈ లక్ష్య సాధనకు అనుసరించిన మార్గంపై మన దేశంలోను, ఇతర దేశాలలోను కొంతమంది కొన్ని సందేహాలను వ్యక్తపరచారని ఆయన చెబుతూ, మనం అనుసరించిన మార్గాలు సమితి ప్రణాళికకు మన వివాదాలకు వ్యతిరేకంగా వున్నాయని వారు విమర్శిస్తున్నారని అన్నారు.

పోర్చుగల్‌కు విదేశాలలో వున్న పాంతాలు వలసలేనని, బృహత్తర పోర్చుగల్ అంతర్భాగాలు కావని ఐక్యరాజ్యసమితి తీర్మానం విస్పష్టంగా ప్రకటించిందని ఆయన తెలియజేశారు.

గోవా పరిస్థితిని అందరూ క్షుణంగా అర్థం చేసుకోవాలని ఆయన అంటూ, దురదృష్టవశాత్తునవలను విమర్శిస్తున్నవారు ప్రాథమిక విషయాలను విస్మరిస్తున్నారని విమర్శించారు.

గోవా ఇండియా అంతర్భాగమే కాబట్టి, దానిని వలసపాలన నుంచి విముక్తిపరచడం వలన ఇండియా పరాయి ప్రాంతాన్ని ఆక్రమించుకున్నట్టు కాజాలదని శ్రీసుబ్రహ్మణ్యం ఉద్ఘాటించారు.

విషయ నిర్ణాయక సంఘం సమావేశం వాయిదా

ఎన్నికల ప్రణాళిక, అంతర్జాతీయ వ్యవహారాలు, గోవా సమస్యలపై తీర్మానాలను ఆమోదించిన తరువాత విషయ నిర్ణాయక సంఘం సమావేశం నేటి మధ్యాహ్నం 12.45 గంటలకు వాయిదా పడింది.

ఈ సంఘం రాత్రి 9.30 గంటలకు తిరిగి సమావేశం అవుతుంది.

తాజా వార్త

శ్రీకృష్ణపురి, జనవరి 5—భారత జాతీయ కాంగ్రెసు బహిరంగ సమావేశాన్ని నేటి సాయంకాలం 4-50 గంటలకు అకస్మాత్తుగా వాయిదా వేశారు.

ఒరాన్ సంఘర్షణలలో నలుగురి మరణం

ఒరాన్, జనవరి 5—మధ్య ఒరాన్‌లో నిన్న ముస్లిం జాతీయవాదులకు, ఫ్రెంచి రక్షక బలాలకుజరిగినపోరాటంలో నలుగురు మరణించారు. ఎనిమిది మంది గాయపడ్డారు

ఆ ప్రాంతాన్ని సైనికులు, పోలీసులు మూసివేశారు. ప్రతి యిల్లు సోదాజరిపి 12 మందిని నిర్బంధించారు తిరుగుబాటుదారులకు సహాయపడుతున్నారన్న కారణంగా అరెస్టు అయిన వీరిలో ఒక స్త్రీ కూడా వుంది.

ఒరాన్‌లో గత రెండు రోజులుగా ముస్లింలకు, యూరోపియన్‌లకు మధ్య సంఘర్షణలు జరుగుతున్నవి.

మొన్న కొట్లాటలు కారణంగా అల్జీరియా అంతటా మొత్తం కనీసం 38 మంది చనిపోయివుంటారని తెలుస్తున్నది.

అల్జీరియాలో మొన్నజరిగిన సంఘర్షణలలో 127 మంది అల్జీరియన్లను యూరోపియన్‌ల చంపివేసినట్టు మొదట అందిన వార్తలవల్ల తెలుస్తున్నదని అల్జీరియా విప్లవ ప్రభుత్వం సమాచార మంత్రి యాజిద్ నిన్న టునిస్‌లో ప్రకటించారు.

(3 వ కాలం తరువాయి)

సాధనకు అన్ని విధాల కృషి జరుగుతుందని డయ్యూ ప్రజలకు హామీ నిచ్చారు, పోర్చుగీసు వారి స్వాధీనంలో వున్న వారి ఆస్తుల సమస్యను గురించి భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన తెలియచేశారు. అంతకుముందు పురప్రజలు మిలిటరీ గవర్నర్‌కు పూలమాలలు వేసి సత్కరించారు. డయ్యూలో ప్రశాంత స్థితిని స్థాపించడానికి కృషిచేసిన కర్నల్ భుపేంద్ర సింగ్, శ్రీ పటాన్కర్‌లనుకూడా పుర ప్రజలు అభినందించారు.

నిన్న సాయంకాలం శ్రీ కాండెత్ డామన్ బయలుదేరి వెళ్ళారు.

వైద్య శాస్త్రంలో విరివిగా పరిశోధనలు

అవసరమని శ్రీ బూర్గుల సూచన

37వ అఖిలభారత వైద్య మహాసభకు ప్రారంభోత్సవం

కాన్పూర్, జనవరి 4—

వైద్య వృత్తిలో ఉన్నవారు పరిశోధనపట్ల అమితాసక్తి చూపించాలని ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావు నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

37 వ అఖిలభారత వైద్య విద్యా మహాసభకు డాక్టర్ రామకృష్ణరావు నేడిక్కడ ప్రారంభోత్సవం చేస్తూ, ఆధునిక వైద్యశాస్త్రంలోపరిశోధనకు అధికప్రాముఖ్యమున్నదనిచెప్పారు. వైద్యశాస్త్రం భారతదేశంలో పురాతన కాలంనుంచి ఉన్నదని చెబుతూ, ఈ రంగంలో దేశం గర్వకారణమైన స్థానాన్ని అలంకరించడానికి వైద్యులు పరిశోధనవల్ల అధికంగా శ్రద్ధను చూపాలని ఆయన ఉద్బోధించారు.

సుమహాసభ అధ్యక్షులు డాక్టర్ ఆర్. విసాతే ప్రసంగిస్తూ డాక్టర్ల కొరతవల్ల బైసెన్షియేట్ కోర్సును ప్రవేశపెట్టే ప్రతిపాదనపట్ల తన విముఖతను తెలియచేశారు. వైద్య కళాశాలలలో అధ్యాపకుల సంఖ్యను పెంచి వైద్య విద్యాభ్యసనకు ఏర్పాటయిన పద్ధతిని సవరించి కరణం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆయుర్వేదంలో ప్రస్తుతం ఉన్నట్టుకాక ఒక సంవత్సరం పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సును పెట్టాలని ఆయన సూచించారు.

గవర్నర్ ప్రసంగిస్తూ, కటుంబ నియంత్రణ కార్యక్రమం విజయవంతంగా జరగడంలో, వైద్యం తక్కువ వ్యయంలో చేయడంలో వైద్యులు సహాయపడాలని విజ్ఞప్తి చేశారు

ఔషధాలను తక్కువ ఖరీదులో తయారుచేసి సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉంచాలని ఆయన చెప్పారు.

ఇంటింటికి పంగనామాలు!

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 4—

ఇక్కడి కృష్ణలంకలో ఒక మూఢనమ్మకం కారణంగా చాలా ఇళ్లపై పంగనామాలు వెలుస్తున్నవి.

ఒకభూతం అర్ధరాత్రివేళ వచ్చి తలుపు తట్టుతుందని, తలుపు తీయగానే తీసినవారు చనిపోతారని ఒక నిర్హేతుకమైన ఆందోళన ఈ పేటలో వ్యాపించిందట. ఆ భూతం తట్టినప్పుడు తలుపు తియ్యకుండా, అంతకు పూర్వమే తలుపుపై పంగనామాలు పెట్టివుంచితే, అది వాటినినాకి వెళ్లిపోతుందని వీరి నమ్మకం.

అందువల్ల, నేడు తెల్లవారేసరికి కృష్ణలంకలోని చాల ఇళ్ల తలుపులపై పంగనామాలు వెలిసినవి.

అర్థంలేని మూఢనమ్మకం కారణంగా బందరులో కూడా చాలా ఇళ్లపై ఇలాంటి పంగనామాలు వెలుస్తున్నవని, అర్ధరాత్రివేళ సినిమాకు వెళ్లిన ఆస్తబంధువులువచ్చినా ఎవ్వరూ తలుపులు తీయడం లేదని బందరునుంచి "ఆంధ్రజ్యోతి" విలేకరి వ్రాస్తున్నారు.

క్యూబా-చైనాలమధ్య సంబంధాలు

విషమించినట్టు వార్త

రోమ్, జనవరి 5—క్యూబాకు, పీపుల్స్ చైనాకు మధ్య సంబంధాలు విషమించాయని కాంటినెంటల్ వార్తాసంస్థ నేడు తెలియజేసింది.

ఇనుపతెర దేశాలనుంచి వార్తలు సంపడంలో ప్రత్యేకత వహించిన ఈ వార్తాసంస్థ ప్రాగ్‌నుంచి పైవార్తను పంపించింది. డిసెంబర్ 1 వ తేదీన డాక్టర్ కాస్ట్రో చేసిన ప్రసంగం చైనా నాయకులకు చికాకు కలిగించిందని ప్రాగ్‌లో కమ్యూనిస్టువర్గాలు భావిస్తున్నాయి.

1953 నుంచి తాను కమ్యూనిస్టునేనని డాక్టర్ కాస్ట్రో ప్రకటించాడు. ఈ ప్రకటన తమ ప్రతిష్ఠకు భంగకరమని చైనా నాయకులు భావిస్తున్నారట.

అమెరికన్ రోదసీయాత్ర వాయిదా

కేప్‌కానెవరాల్, జనవరి 4— భూప్రదక్షిణంచేసే తమ ప్రథమ రోదసీ యాత్రికుని పంపే ప్రయత్నాన్ని జనవరి 23 వ తేదీ వరకు అమెరికా వాయిదా వేసినట్టు నిన్న ఇక్కడ తెలియ వచ్చింది.

అట్లాస్ బూస్టర్ రాకెట్ యంత్రాలలోవంపల్ల ఈ కార్యక్రమాన్ని వాయిదావేసినట్టు విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది.

కేరళ మంత్రులతో కర్షకసంఘం ప్రతినిధుల చర్చలు

త్రివేంద్రం, జనవరి 5—కేరళ కర్షక సంఘం ఆందోళన జరపడానికి దారితీసిన సమస్యలను గురించి కర్షకసంఘం ప్రతినిధులు నేడు రాష్ట్ర మంత్రులతో మూడున్నర గంటలు చర్చలు జరిపారు వీరు ఏ విషయాలను గురించి చర్చించినదీ తెలియదు.

ఈ సంభాషణలో కొన్ని సమస్యలపై ఒక అవగాహన ఏర్పడిందని కర్షకసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. గోపాలకృష్ణ మీనన్ పత్రికా ప్రతినిధులకు చెప్పాడు.

ఈ సంభాషణల ఫలితంగా కర్షకసంఘం ఆందోళనను విరమిస్తుందాని ప్రశ్నించగా, దానిని గురించి కర్షక సంఘం పరిశీలించవలసివుందని ఆయన సమాధానమిచ్చారు. ఈ సంభాషణలలో ప్రభుత్వం తరపున శ్రీయుతులు శంకర్, పాల్స్ విశెవేలప్పన్‌లు, కర్షకసంఘం తరపున శ్రీమతి గౌరి ప్రభృతులు పాల్గొన్నారు.

బొంబాయివద్ద లాంచి ప్రమాదంలో మృతుల సంఖ్య

98 కి పెరుగుదల

బొంబాయి, జనవరి 4— బొంబాయి సమీపంలో గత సోమవారం జరిగిన బోటు ప్రమాదంలో మరణించిన వారి 23 మంది దేహాలను నేడు బయటకు తీయడంతో ప్రమాదంలో మరణించినవారి మొత్తం సంఖ్య 98 కి పెరిగింది.

వీరిలో ఒకటికప్ప మిగత అన్ని శవాలను గుర్తుపట్టినట్టు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్,	జనవరి 4—
ఓపెనింగ్	34.06
క్లోజింగ్	34 24

వెంటనే కావలెను

విజయవాడలోని ఒక ప్రముఖ దినపత్రికలో ప్రోసెస్ డిపార్ట్‌మెంట్‌కు ప్రోసెస్ డిపార్ట్‌మెంట్‌లోని అన్ని శాఖలలోని పనులు బాగుగా తెలిసి, అనుభవముగల ఒక అసిస్టెంట్ కావలెను అనుభవమును బట్టి జీతము వుండును బాక్సు నెం. 121 కేరాఫ్ "ఆంధ్రజ్యోతి" విజయవాడ-2 కు దరఖాస్తు చేయండి.

ప్రకటన

హైదరాబాద్ యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ షేర్‌హోల్డర్లు మరియు హిందుస్తాన్ ఐడియల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ షేర్‌హోల్డర్ల మధ్య జరిగిన ఒప్పందం షరతుల ప్రకారం, మరియు 1961 నవంబర్ 10 వ తేదీన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, హైదరాబాద్ ఉత్తర్వు ననుసరించి హైదరాబాద్ హిందుస్తాన్ కంపెనీ లిమిటెడ్ 1961 డిసెంబర్ 31 వ తేదీనుంచి హిందుస్తాన్ ఐడియల్ ఇన్సూరెన్స్ కంపెనీతో విలీనమయింది

హైదరాబాద్ యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌కు చెందిన అందరు షేర్‌హోల్డర్లు, పాలసీదార్లు, ప్రతినిధులు మరియు ప్రతి కాన్‌స్టిట్యూయంట్ హైదరాబాద్ యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌తో తమకు సంబంధించిన వ్యవహారము లన్నిటికి ఇకముందు హిందుస్తాన్ ఐడియల్ కంపెనీ హైదరాబాద్‌లోని రిజిస్టర్డు ఆఫీసు (హెడ్ ఆఫీసు) తో సంప్రదించవలసి దిగా ఇందుమూలముగా కోరడమైనది.

ది హిందూస్తాన్ ఐడియల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్,
(ఇండియాలో 1935లో స్థాపించబడినది)
రిజిస్టర్డ్ ఆఫీసు (హెడ్ ఆఫీసు) :
ఆంధ్రబ్యాంకి బిల్డింగ్, సుల్తాన్ బజార్, పోస్టు బాక్సు నెం. 144,
హైదరాబాదు
జనరల్ మేనేజర్ : శ్రీ ఎస్. రామాచార్.

ఎల్లరకు ఆహ్వానము
క్రైస్తవ మహాసభలు

అంతర్వేదిపాలెం, తూర్పుగోదావరి జిల్లా,
1962 సం॥ జనవరి 10 — 15 తేదీలు



ఈ మహాసభలలో దేవుని వరములుగల భక్తులు వాక్యమును అందింతురు రోగులకు ప్రార్థనలు చేయబడును.

పి. ఎల్. పరంజ్యోతిగారు

గత రెండు మాసములలో ప్రపంచమంతటు విమాన ప్రయాణముచేసి 7 దేశములలో దేవుని వాక్యమును ప్రవచించి, సంస్థత కూటములను జరిగించి, పాలస్తీనాలోని బైబిలు ప్రదేశములను సందర్శించి, డి